**ఉరవకొండ, డిసెంబర్ 14 ప్రభాతవార్త** కసి, పట్టుదలే ఎవరినైనా విజయంవైపు నడిపిస్తుందని తొలి ప్రయత్నంలోనే ఏదీ సొంతం కాదని అనుకున్న లక్ష్యానికి చేరుకోవడానికి అవిశ్రాంత కృషి చేస్తూనే ఉండాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని 5వేల మందికిపైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో పయ్యావుల సోదరుల ఆధ్వర్యంలో ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాకు ఆయన తన తనయులు పయ్యావుల విక్రమ్ సింహా, పయ్యావుల విజయ్ సింహాలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్ నిరుద్యోగులనుద్దేశించి తెలివి అనేది ఎక్కడో లేదని మనలోనే ఉంటుందని దాన్ని ఉపయోగించుకోవాలన్నారు. జీవితంలో ఎదగాలంటే ఎక్కడో ఒక దగ్గర మొదలు పెట్టాలన్నారు. జీతాలు తక్కువగా ఉండాలని అలోచించవద్దని ఎప్పుడూ కంఫర్ట్ జోన్‌లో ఉండాలని ఆలోచిస్తే అక్కడే నిలిచిపోతారని 2, 3 సంవత్సరాలు అన్నింటికీ ఓర్చుకొని పనిచేసి అనుభవం తెచ్చుకుంటే కంపెనీలే మీవెంట పడతాయన్నారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగులు రావాలన్నదే తన ఉద్దేశమన్న మంత్రి పయ్యావుల కేశవ్ మరోమారు నిర్వహించే జాబ్ మేళాలో మరిన్ని పెద్ద కంపెనీలను తీసుకొస్తామన్నారు. ఇప్పుడు ఉద్యోగాలు రానివారు ఎవరూ బాధపడవద్దని అవసరమైతే ప్రభుత్వ ఖర్చుతో మీకు అవసరమైన నైపుణ్య ఇప్పించి ఉద్యోగస్తులను చేసే బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఉరవకొండలో జాబ్ మేళా పెట్టాలని అనుకున్నప్పటి నుండి తనయులు విక్రమ్‌సింహా, విజయ్‌సింహా పగలు రాత్రనక కష్టపడ్డారన్నారు. జాబ్ మేళాలో 60కుపైగా కంపెనీలు పాల్గొనగా 1,260 మంది ఉద్యోగాలు పొందగా వారికి మంత్రి స్వయంగా నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగాల కోసం వచ్చిన వేలాది మందికి భోజన వసతి కల్పించారు. జాబ్ మేళాలో ఎలాంటి అలాంఛనీయ ఘటనలు జరుగకుండా గుంతకల్లు డీఎస్పీ ఎ.శ్రీనివాస్ పర్యవేక్షణలో రూరల్, యుపీఎస్ సీఐలు సయ్యద్ చిన్నగౌస్, బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఎబివిఎసిబి శ్రీనివాసులు, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ళ పాపాల కారణంగా పడిపోయిన, చెడిపోయిన రాష్ట్రాన్ని నిలబెట్టాలని ప్రయత్నిస్తున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాష్ట్రానికి కొత్త కంపెనీలను తీసుకురావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మంత్రులం కంపెనీల చుట్టూ తిరుగుతున్నామన్నారు. కొత్త కంపెనీలు రాష్ట్రానికి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడమే కాకుండా ట్యాక్సుల ద్వారా ఆదాయం పెరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు డబ్బులు సమకూరుతాయన్నారు. గత ప్రభుత్వ విధానాలు, వేధింపులతో అనేక కంపెనీలు రాష్ట్రాన్ని వీడి పారిపోయాయన్న మంత్రి నేడు వారిలోవున్న భయాన్ని తొలగించి మేమున్నాం అన్న అభయమిస్తూ రాష్ట్రానికి తెస్తున్నామన్నారు. గత ప్రభుత్వ వేధింపులు, బెదిరింపులతో కంపెనీలు భయపడిపోయాయని ఉరవకొండ ప్రాంతంలో వెయ్యి ఉద్యోగాలు రావాల్సిన చోట సగం ఉద్యోగాలు కూడా రావడంలేదన్నారు. ఇటుక ఇటుక పేర్చుకుంటూ పోయి నిర్మించిన వ్యవస్థను గత ప్రభుత్వంలో కొందరు నాయకులు బుల్డోజర్ తెచ్చి కూల్చివేశారని పయ్యావుల కేశవ్ విమర్శించారు. ఉరవకొండలో రాబోయే రోజుల్లో మహిళల కోసం ప్రత్యేక జాబ్‌మేళా నిర్వహిస్తామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి అన్నారు. జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాకు పురుషులకంటే మహిళలే అధికంగా వచ్చారని ఉద్యోగం వస్తుందన్న నమ్మకం వారిలో వచ్చిందన్నారు.

# సివిల్ డిఫెన్స్ సామాజిక బాధ్యత :డిఆర్ఎం విజయకుమార్




సివిల్ డిఫెన్స్ వార్షికోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఆర్ఎం విజయకుమార్

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 14,ప్రభాతవార్త** సమాజంలో ప్రకృతి వైపరీత్యాలు,పౌర విపత్తులు సంభవించిన సమయంలో పౌరుల ప్రాణాలను రక్షించడం సామాజిక బాధ్యత అని డిఆర్ఎం ఎం విజయకుమార్ అన్నారు. స్థానిక రైల్వేస్టేషన్ ప్రాంగణంలో దక్షిణ మధ్య రైల్వే,సదరన్ రైల్వే జోన్‌లకు చెందిన 130మంది వాలింటర్లు స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో సివిల్ డిఫెన్స్ సంస్థకు చెందిన వాలింటర్లు వారం రోజుల నుండి నిర్వహిస్తున్న వార్షికోత్సవ వేడుకలు ముగిసాయి. ఈ సందర్భంగా వ్యవస్థలో నిత్యం సంభవించే వివిధ రకాల దుర్ఘటనలు,రైలు ప్రమాదాలు,అగ్ని ప్రమాదాలు,బాంబు విస్ఫోటాలు, అపార్ట్‌మెంట్లలో సంభవించే ప్రమాదాలు, వరదలు, గ్యాస్ లీకేజీ వలన జరిగే ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సివిల్ డిఫెన్స్ వాలింటర్లు ప్రదర్శించిన ప్రదర్శనలు,కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సివిల్ డిఫెన్స్ జోనల్ కంట్రోలర్ ఉదయనాథ్ కోట్ల,అదనపు డిఆర్ఎం సుధాకర్,స్థానిక ఎమర్జెన్సీ అధికారి సుదర్శన్‌రెడ్డి, సీనియర్ సివిల్ డిఫెన్స్ ఇన్‌స్పెక్టర్ సుధీర్‌బాబు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం విజయకుమార్ రూ.20వేల నగదు అవార్డును,ఉత్తమ ప్రతిభ కనబరిచిన అభినయానికి ప్రత్యేక షీల్డులను ప్రధానం చేశారు. ఈ సమావేశంలో రైల్వే ఉన్నతాధికారులు డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,క్యాప్టిల్ అరోరా, పివి రామిరెడ్డి,మనోజ్, మంగాచార్యులు, ముఖేష్‌కుమార్ నగార్,వీరయ్య,డాక్టర్ మధు కుమార్, స్టేషన్ మేనేజర్లు,ఎంఎల్ మీనా, రవిశంకర్ అధిక సంఖ్యలో వివిధ విభాగాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీడ్ యాక్సెస్ రహదారిని నేషనల్ హైవేలతో అనుసంధానం : మంత్రి నారాయణ



పశ్చిమ బైపాస్ నిర్మాణ పనుల్ని పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి ట్రంక్ రోడ్లను 16వ నంబర్ జాతీయ రహదారితో మూడు చోట్ల అనుసంధానించేలా నిర్మాణాలు చేస్తున్నట్టు పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. రాజధాని నిర్మాణంతో పాటు రోడ్ల అనుసంధానంపై మంత్రి నారాయణ మాట్లాడారు. రాజధాని ప్రాంతంలో ఈ 11, ఈ 13 రోడ్లు నిర్మించే ప్రాంతాలు, పశ్చిమ బైపాస్ నిర్మాణ పనుల్ని మంత్రి నారాయణ పరిశీలించారు. వెంకట పాలెం వద్ద కృష్ణా నదిపై నిర్మాణంలో ఉన్న విజయవాడ వెస్ట్ బైపాస్ పనులను మంత్రి పరిశీలించారు. రాజధాని పరిధిలోని రహదారులను అనుసంధానించేందుకు ఇప్పటికే లీ కన్సల్టెన్సీకి అధ్యయనం చేయాల్సిందిగా సూచించామని మంత్రి వివరించారు. 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో తూర్పు నుంచి పశ్చిమానికి 16 రోడ్లు, ఉత్తరం నుంచి దక్షిణానికి 18 ప్రధాన రహదారులు వస్తున్నాయని మంత్రి వివరించారు. సీడ్ కేపిటల్ నుంచి ఎన్11, ఎన్13, ఎన్15 ట్రంక్ రోడ్లను జాతీయ రహదారికి కలిపేలా డిజైన్లు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ రహదారుల నిర్మాణానికి ఎక్కువగా ఉన్న అటవీ భూములనే తీసుకుంటున్నామని ఈ రోడ్ల నిర్మాణంలో ఇళ్లు కోల్పోతున్న వారు సహకరించాల్సిందిగా మంత్రి అభ్యర్థించారు. స్థానికులకు ఎక్కువ నష్టం లేకుండా చూస్తున్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ... రాజధానిలో నిర్మాణాల కోసం ఇప్పటికే రూ. 21 వేల కోట్ల మేర పనులు చేపట్టేందుకు అనుమతి మంజూరైందని చెప్పారు. ఈ నెల 16 తేదీన మరో రూ.20 వేల కోట్ల మేర పనులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలియజేసే అవకాశం ఉందన్నారు. రాజధాని పరిధిలో రహదారుల నిర్మాణం వేగంగా పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. దీనికి సంబంధించి లీ కన్సల్టెన్సీకి డీపీఆర్ రూపకల్పనకు ఇచ్చామని చెప్పారు. ఎయిమ్స్‌కి అనుకుని ఉన్న కొండ పక్కనే ఈ 13 రహదారి, డీజీపీ కార్యాలయం పక్క నుంచి ఈ 11 రహదారి వెళ్లేలా డిజైన్ చేస్తున్నామని వివరించారు. అతి తక్కువ భూ సేకరణ తో ఈ రహదారుల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. మొత్తంగా అమరావతి నుంచి 3 ట్రాంక్ రోడ్‌లు జాతీయ రహదారితో అనుసంధానం అవుతాయని మంత్రి నారాయణ తెలిపారు. రాబోయే 30 ఏళ్లను దృష్టిలో ఉంచుకుని రాజధాని నిర్మాణం చేస్తున్నామని పురపాలక శాఖ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతి నిర్మాణానికి ఉన్న ఇబ్బందులను ఒక్కొక్కటిగా తొలగించుకుంటూ వస్తున్నామన్నారు.

# ధనుర్మాసం శ్రీకాళహస్తీశ్వరుని దర్శన వేళల్లో మార్పు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా దర్శన వేళలను మార్పు చేసినట్లు ఇఓ డి.బాపిరెడ్డి శనివారం తెలిపారు. సోమవారం మధ్యాహ్నం నుంచి ధనుర్మాసం ప్రారంభం అవుతుందన్నారు.ఈ నేపథ్యంలో ఈ నెల 16 నుంచి వచ్చే నెల 15 వరకు దర్శన వేళలను ఉత్సవాల వివరాల్ని ఆయన ప్రకటించారు. ఈ ఏడాది జనవరి 13న భోగి పండగ రోజు స్వామి వారి జన్మనక్షత్రం ఆరుద్ర వస్తుందన్నారు. ఆ రోజు ప్రత్యేక అభిషేకాలు, పూజలు, నటరాజస్వామికి ప్రత్యేకాభిషేకాలు, గ్రామోత్సవం ఉంటుదని వివరించారు. నెల రోజుల పాటు దర్శన వేళలకు సంబంధించి వివరిస్తూ వేకువ జాము 3గంటలకు పురవీధుల్లో జేగంట పంపుట. 4గంటలకు మంగళవాయిద్యాలు,, 4.15 గంటలకు తిరుమంజనం 4.30గంటలకు గోపూజ, పళ్ళియార, తేవారం ఉంది. 5గంటలకు ప్రధమ కాలభికేం,(సేవలుండవు) 6గంటలకు ద్వితీయకాలాభికేం,(సేవల్లేదు), 7గంటలకు పరివార దేవతలకు నైవేద్యం, 7.30గంటలకు గొబ్బి ఉత్సవం (ఏకాంతం), 10.30గంటలకు ఉచ్చికాల కార్యక్రమాలు ఉంటాయన్నారు.

# వణికిస్తున్న చలి .. భయపెడుతున్న వానలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 14 ప్రభాతవార్త** తూర్పు మండలాలను గత నెల రోజులుగా చలి వణికిస్తుంది. వానలు భయపెడుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా లేనివిధంగా ఈ ఏడాది డిసెంబర్ మాసంలో తుఫాన్లు చోటు చేసుకున్నాయి. డిసెంబర్‌మాసంలో మరో తుఫాను భయభ్రాంతుల్ని చేస్తున్నాయి. భారీ వర్షాలతో చెరువులు నిండాయి. దాంతో గ్రామాల్లో చలి తీవ్రత అధికంగా ఉంది. ఉదయం మంచుదుప్పట్లో శ్రీకాళహస్తి అన్నట్లు మారింది. వాహన చోదకులు ఉదయం 9గంటల వరకు కూడా లైట్ల సహాయంతోనే వాహనాలు నడుస్తున్నాయి. ఇక వర్షాలు భయభ్రాంతుల్ని చేస్తున్నాయి.

ఈ ఏడాది సాధారణ సగటు వర్షపాతం కన్నా అత్యధికంగా నమోదైంది.రెండు రోజులుగా కురిసిన వర్షాలతో శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గంలోని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. రైతులు భయం గుప్పిట్లో నలుగుతున్నారు. వేసిన పంటలకు వర్షాలు దెబ్బతీస్తున్నాయి. డిసెంబర్ మాసంలో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. పొగమంచులో శ్రీకాళహస్తి కప్ప బడింది. ఎదురుగా వచ్చే వాహనాలు కూడా కనబడలేదు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన పిడిఎఫ్ నేత బొర్రా గోపీమూర్తి



**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పీడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన శనివారం తన పదవికి బొర్రా గోపీమూర్తి ప్రమాణ స్వీకారం చేశారు. వెలగపూడిలోని రాష్ట్ర అసెంబ్లీ భవన ప్రాంగణంలో శనివారం జరిగిన కార్యక్రమంలో శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు ఆయనతో ప్రమాణం చేయించారు. అనంతరం బొర్రా గోపీమూర్తికి మండలి ఛైర్మన్ శుభాకాంక్షలు తెలిపి, శాసన మండలికి సంబంధించిన నియమ, నిబంధనలు, కార్యకలాపాల పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ బొర్రా గోపీమూర్తికి మండలి తరఫున ఛైర్మన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆపై శాసన మండలికి సంబంధించిన నియమ, నిబంధనలు, కార్యకలాపాల పత్రాలను ఎమ్మెల్సీకి ఛైర్మన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్) ఎమ్మెల్సీలు కె.ఎస్. లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్, ఉపాధ్యాయులు, నూతన ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులు, అసెంబ్లీ సిబ్బంది హాజరయ్యారు. పీడీఎఫ్ పక్షాన శాసన మండలిలో ఉపాధ్యాయ.ప్రజల సమస్యలతో పాటు ప్రశ్నిస్తామన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలో ప్రభుత్వంపై వత్తిడి చేస్తామన్నారు, ఈనెల 5న జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా గోపీ మూర్తి బరిలో నిలిచి విజయం సాధించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించి గతంలో షేక్ షాబ్జి ఎమ్మెల్సీ ఉపాధ్యాయ కోటాలో ఉన్నారు. ఎమ్మెల్సీగా 2021 మార్చి 17న గెలిచిన షేక్ సాబ్జీ.. గతేడాది డిసెంబర్ 15న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఈ ఉపఎన్నిక అనివార్య మైంది. డిసెంబర్ 5న ఎన్నికల జరుగగా..డిసెంబర్ 9న కౌంటింగ్ జరిగింది. కాకినాడ, తూర్పుగోదావరి, బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు, ఏలూ రు, పశ్చిమ గోదావరి జిల్లాలతో కూడిన ఈ నియోజకవర్గంలో మొత్తం 16,737 మంది ఓటర్లు ఉండగా.. 15,494 ఓట్లు పోలయ్యాయి. గోపీ మూర్తి 9,165 ఓట్లు సాధించగా.. ఎస్‌టీయూకు చెందిన స్వతంత్ర అభ్యర్థి గంధం నారాయణరావుకు 5,259 ఓట్లు దక్కాయి. దీంతో గోపీ మూర్తి 3906 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. అలాగే స్వతంత్రులుగా బరిలోకి దిగిన మరో ముగ్గురు అభ్యర్థుల్లో పులుగు దీపికకు 102 ఓట్లు, నామన వెంకటలక్ష్మికి 81, డాక్టర్ కవల నాగేశ్వరరావుకు 73 ఓట్లు దక్కాయి. 814 ఓట్లు చెల్లుబాటు కాలేదు. అయితే కాకినాడ జేఎన్‌టీయూలో కౌంటింగ్ ప్రారంభవగా.. తొలి ప్రాధాన్యత ఓటులోనే ఫలితం తేలిపోయింది. పోలైన 15490 ఓట్లలో మూర్తికి 8,929 తొలి ప్రాధాన్యతా ఓట్లు లభించాయి.

# తిరుమల సమాచారం

## సుబుధేంద్రతీర్థస్వామికి పెద్దమర్యాద



**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్త ప్రతినిధి:** మంత్రాలయం రాఘవేంద్ర మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థ స్వామి శనివారం ఉదయం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి, శిష్యులకు టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పారుపత్తేదార్‌హిమత్‌గిరి ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు.వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 28న డయల్ యువర్ 'టిటిడి ఇఒ'



**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు,సలహాలు తెలిపేందుకు ఈనెల 28వతేదీ శనివారం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ" కార్యక్రమం జరగనుంది.

దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను 28న ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా టిటిడి ఇఒ శ్యామలరావుతో నేరుగా మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## మార్చినెల ఆర్జితసేవా టిక్కెట్లు 21న ఆన్‌లైన్‌లో విడుదల

**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు...కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా,వారాంతపుసేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. రానున్న మార్చి నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన వర్చువల్ విధానంలో భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. సామాన్యభక్తులు దేవదేవుని దర్శనార్థం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు వీలుగా ఈనెల 21వతేదీ శనివారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవాటిక్కెట్లు విడుదల చేస్తున్నారు. ఈ సేవా టిక్కెట్లలో ఆన్‌లైన్ లక్కీడిప్ నమోదుకు అదేరోజు మధ్యాహ్నం 2గంటలకు మొదలవుతుంది. ఇక వర్చువల్ ఆర్జితసేవాటిక్కెట్లు కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం,

ఊంజల్‌సేవ, సహస్ర దీపాలంకారసేవా టిక్కెట్ల కోటా 23న సాయంత్రం 4గంటలకు విడుదల చేస్తారు. భక్తులు టిటిడి వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసు కోవాలి. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్ర దీపాలంకరణసేవ టిక్కెట్లను ముందు వచ్చిన వారికి ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకోవచ్చు. ప్రత్యేక పర్వదినాల్లో ఆర్జితసేవలు రద్దుచేయబడు తుంది. శ్రీవాణి, శ్రీవారిసేవ, అంగప్రదక్షణ, వృద్దులు, దివ్యాంగులు ప్రత్యేక ప్రవేశదర్శ నాలు టిక్కెట్లు కూడా విడుదల చేస్తారు.

# ఉద్యోగులకు 2025 సంవత్సరానికి సంబంధించి సాధారణ, ఐచ్ఛిక సెలవులను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2025 సంవత్సరానికి సంబంధించి సాధారణ, ఐచ్ఛిక సెలవులను ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసింది. వచ్చే ఏడాది 2025కు సాధారణ, ఆప్షనల్ సెలవులను ప్రకటించింది. ఇందులో మొత్తం 23 సాధారణ సెలవులు ఉంటాయని పేర్కొంది. ఇక 21 ఐచ్ఛిక సెలవులు ఉన్నట్లు తెలిపింది.ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక వచ్చిన సాధారణ సెలవుల్లోనూ రిపబ్లిక్ డే, ఉగాది, శ్రీరామనవమి, మొహర్రం, ఇతర పండగలు ఆదివారాలు కలిపి ఉన్నాయి. అయితే జనవరి, ఏప్రిల్, ఆగస్టు మాసాల్లో మాత్రం నాలుగేసి రోజులు హాలీ డేస్ వచ్చాయి. ఏపీలో సాధారణ సెలవులు ఈ విధంగా ఉన్నాయి.**

2025న- జనవరి 13 (సోమవారం) - భోగి
జనవరి 14 (మంగళవారం) - సంక్రాంతి
జనవరి 15 (బుధవారం) - కనుమ
జనవరి 26 (ఆదివారం) - రిపబ్లిక్ డే
ఫిబ్రవరి 26 (బుధవారం) - మహా శివరాత్రి
మార్చి 14 (శుక్రవారం) - హోలీ
మార్చి 3 (ఆదివారం) - ఉగాది
మార్చి 31 (సోమవారం) - రంజాన్
ఏప్రిల్ 5 (శనివారం) - బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఏప్రిల్ 6 (ఆదివారం) - శ్రీరామ నవమి
ఏప్రిల్ 14 (సోమవారం) - బి.ఆర్. అంబేద్కర్ జయంతి
ఏప్రిల్ 18 (శుక్రవారం) గుడ్ ఫ్రైడే
జూన్ 7 (శనివారం) - ఈదుల్ అజా (బక్రీద్)
జూలై 6 (ఆదివారం) - మొహరం
ఆగస్ట్ 8 (శుక్రవారం) - వరలక్ష్మీవ్రతం
ఆగస్ట్ 15 (శుక్రవారం) - స్వాతంత్ర్య దినోత్సవం
ఆగస్ట్ 16 (శనివారం) - శ్రీ కృష్ణాష్టమి
ఆగస్ట్ 27 (బుధవారం) - వినాయక చవితి
సెప్టెంబర్ 5 (శుక్రవారం) - ఈద్ మిలాదున్ నబీ
సెప్టెంబర్ 30 (మంగళవారం) - దుర్గాష్టమి
అక్టోబర్ 2 (గురువారం) - మహాత్మా గాంధీ జయంతి/విజయ దశమి
అక్టోబర్ 20 (సోమవారం) - దీపావళి
డిసెంబర్ 25 (గురువారం) - క్రిస్మస్

**ఇక 2025లో ఐచ్ఛిక సెలవులు**

జనవరి 1 (బుధవారం) - న్యూ ఇయర్
జనవరి 123 (సోమవారం) - హజ్రత్ అలీ పుట్టినరోజు
జనవరి 27 (సోమవారం) షాబ్‌ఇమెరాజ్
ఫిబ్రవరి 14 (శుక్రవారం) - షబే ఎ బరాత్
మార్చి 22 (గురువారం) షాహదత్ బీగ్ట్రి అలీ
మార్చి 28 (శుక్రవారం) - జుమాతుల్ వాడ / షాబ్‌ఇఖాదర్
ఏప్రిల్ 10 (గురువారం) మహావీర్ జయంతి
ఏప్రిల్ 30 (బుధవారం) - బసవ జయంతి
మే 12 (సోమవారం) - బుద్ధ పూర్ణిమ
జూన్ 15 (ఆదివారం) - ఈద్‌ఎగదీర్
జూన్ 27 (శుక్రవారం) - రథ యాత్ర
జూలై 5 (శనివారం) మొహర్రం
ఆగస్ట్ 15 (శుక్రవారం) - శ్రావణ పూర్ణిమ
సెప్టెంబర్ 21 (ఆదివారం) - మహాలయ అమవాస్య
సెప్టెంబర్ 9 (గురువారం) - యాజ్ దహుమ్ షరీఫ్ నవంబర్ 11 - కార్తీక పూర్ణమ
నవంబర్ 11 - గురునానక్ జయంతి
డిసెంబర్ 24 (బుధవారం) - కిస్మస్ ఈవ్
డిసెంబర్ 26 (శుక్రవారం) - బాక్సింగ్ డే
అక్టోబర్ 19 (ఆదివారం) నరక చతుర్ధి ఐచ్ఛిక సెలవులుగా ప్రభుత్వం ప్రకటించింది.

# వైకుంఠ ఏకాదశిన 'మాజీ'లకు ద్వారదర్శనం 'నో'!

## - టిక్కెట్, టోకెన్లు ఉంటేనే ఆ పదిరోజులు దర్శనాలు

**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిపించుకునే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి(జనవరి 10)రోజు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ టిటిడి ఛైర్మన్లు, మాజీ బ్యూరోక్రాట్లుకు దర్శనాలు ఉండవని టిటిడి సంచలన ప్రకటన చేసింది. అయితే వైకుంఠ ద్వాదశి జనవరి 11వతేదీ నుండి తొమ్మిదిరోజులు(జనవరి 19వరకు)వీరికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తామని తెలిపింది. గోవిందమాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శనాలు ఉండవని, ఆ పదిరోజులకు సంబంధించి వైకుంఠ ద్వార దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతించబడుతుందని వెల్లడించారు. జనవరి 10వతేదీ నుండి 19వరకు పదిరోజులు ప్రోటోకాల్ విఐపిలకు మినహాయించి మరెవ్వరికీ విఐపి దర్శనాలు ఉండవు. అన్ని ప్రత్యేక దర్శనాలు టిటిడి రద్దుచేసింది. ఆ పదిరోజులు దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేని భక్తులను తిరుమలకు అనుమతిస్తారు. అయితే వైకుంఠ దర్శనం చేసుకునే అవకాశం ఉండదు. కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సమయం సమీపిస్తోంది. ఇందుకు సంబంధించి టిటిడి అదికారులు పూర్తి కసరత్తు మొదలుపెట్టారు. పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశిని వైకుంఠ ఏకాదశిగా జనవరి 10వతేదీ, ద్వాదశిని వైకుంఠద్వాదశిగా 11వతేదీ నిర్ణయించారు. శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వారం రానున్న జనవరి 10వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచుకోనుంది. రానున్న ఏడాదిలో కూడా పదిరోజులుపాటు వైకుంఠద్వారం తెరచి భక్తులకు మోక్షమార్గం దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కార్యాచరణ రూపొందించుకుని ప్రస్తుతం ఏర్పాట్లు చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. సామాన్యభక్తులకు అదిక ప్రాధాన్యతనిస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంది.

15-12Pg6exHMNWJQE.qxd:15-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:57 AM Page 1



# అదానీతో కుదుర్చుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయండి : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**విజయవాడ, డిసెంబర్ 14,ప్రభావార్తప్రతినిధి:**అదానీ అవినీతి ఆరోపణల దృష్ట్యా సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేసారు. ఈ వ్యవహారంపై శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సీపీఐ నేత లేఖ రాశారు. అదానీ ఇచ్చిన ముడుపుల్లో 86 దాదాపు రూ.1750 కోట్లు నాటి వైకాంగ్రెస్ పార్టీప్రభుత్వ హయాంలో చేతులు మారాయని అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమిషన్ బయటపెట్టిందని కె.రామకృష్ణ అన్నారు. అదానీతో కుదుర్చుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాల వల్ల 25 ఏళ్ల పాటు లక్ష కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుందన్నారు. మన రాష్ట్రంలో కాకుండా సోలార్ విద్యుత్ ఉత్పత్తి రాజస్థాన్‌లో చేపట్టడం వల్ల దాదాపు రూ.8 వేల కోట్లు పన్నుల రూపంలో రాజస్థాన్ ప్రభుత్వానికి దక్కుతుండగా, రాజస్థాన్‌లో 14 వేల మందికి ఉద్యోగ అవకాశాలతో పాటు, సౌర విద్యుత్ కోసం భూములు ఇచ్చిన రైతులకు 30 ఏళ్ల పాటు లీజు లభిస్తుందని తెలిపారు. సౌర విద్యుత్ ఒప్పందాలలో లోపాలపై సీపీఐ తరపున హైకోర్టులో తాను ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయగా, నేటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా మరో పిటిషన్ వేశారన్నారు. కోర్టులో వేసిన పిటిషన్లు పెండింగ్‌లో ఉండటం, 2024 అక్టోబర్ నాటికి అందాల్సిన 3000 మెగావాట్ల సౌర విద్యుత్ అందకపోవటం, అదానీ అవినీతి ఆరోపణల దృష్ట్యా సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని కోరుతున్నానని సీపీఐ నేత రామకృష్ణ లేఖలో పేర్కొన్నారు.ఇక అదానీతో ఒప్పందాలపై హైకోర్టులో విచారణ జరిగింది. సెకి నుంచి అదానీ ద్వారా అధిక ధరకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ గతంలోనే టీడీపీ నేత పయ్యావుల కేశవ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పిటిషన్లు వేయగా.. డిసెంబర్ 11న దీనిపై హైకోర్టు ముందుకు విచారణకు వచ్చింది. పిటిషనర్ల తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఆదినారాయణ రావు వాదనలు వినిపించగా.. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ ధమ్మాలపాటి శ్రీనివాస్ హాజరయ్యారు. అయితే కౌంటర్ వేసేందుకు సమయం కావాలని అడ్వకేట్ జనర్ శ్రీనివాస్ కోరడంతో విచారణకు కోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.పిటిషనర్ల తరపున న్యాయవాది ఆదినారాయణ రావు వాదనలు వినిపించారు. గుజరాత్‌లో తయారైన విద్యుత్‌ను ఏపీకి తీసుకురావడానికి అదనంగా చార్జీలు పడుతున్నాయని.. కేవలం మానుఫ్యాక్చర్ అనే ఒక పదాన్ని చేర్చి అదానీకి సెకి నుంచి విద్యుత్‌ను కొనుగోలు ఒప్పందం చేసుకున్నారని, దీని వలన తక్కువ ధరకు విద్యుత్ దొరుకుతున్న సమయంలో అధిక ధరకు యూనిట్ 2.49 రూపాయలకు కొనుగోలు చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. గుజరాత్‌కు యూనిట్‌కు 1.89 పైసలకు దొరుకుతుందన్నారు. పార్ల మెంటులోనూ ఈ అంశంపై పార్లమెంటరీ కమిటీ వేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నా యన్నారు. కౌంటర్ వేసేందుకు సమయం కావాలని అడ్వకేట్ జనరల్ కోరడంతో తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.



# దోకిపర్రు భూసమేత వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సిఎం చంద్రబాబు

**గుడివాడ, ప్రభాతవార్త:** కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం దోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూసమేత వేంకటేశ్వర స్వామి వారి బ్రహోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పివి. కృష్ణారెడ్డి దంపతులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ముఖ్యమంత్రి చంద్రబాబును ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ అనంతరం ముఖ్యమంత్రి విలేకరులతో మాట్లాడుతూ దోకిపర్రు గ్రామంలో నిర్మించిన శ్రీ భూసమేత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పివి.కృష్ణారెడ్డి దంపతులు అద్భుతంగా అభివృద్ధి చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు అనా న్నరు. స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌లో పేదరిక నిర్మూలన విషయం ప్రస్తావించారు. 2047 నాటికి ప్రపంచంలో భారతదేశం, దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ అగ్రభాగాన ఉంటుం దన్నారు. జమిలి విధానంలో భాగంగా దేశంలో అని ఎని న్కలు ఒక్కసారి జరిగితే అభివృద్ధి చేసుకోవడానికి ఎక్కువ సమయం ఉంటుందన్నారు. మూడు నెలలకు ఒక్కసారి దేశంలో ఎన్నికలు జరుగుతూ ఉంటే నాయకులు ఎన్నికల కోసమే పని చేయాల్సి ఉంటుందని చంద్రబాబు అనా న్నరు. పి4 విధానంలో భాగంగా గుడ్లవల్లేరు మండలంలోని బిపిఎల్ కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పివి.కృష్ణారెడ్డికి సూచించగా వెంటనే అంగీకరించారు. ప్రతి జిల్లాలోని పారిశ్రామిక వేత్తలు ఆయా గ్రామంలోని పేదలను ఆర్థికంగా తోడా ్పటు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, వేర్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పిన న్నమనేని వెంకటేశ్వరరావు, పిన్నమనేని పూర్ణవీరయ్య, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు బూరగడ్డ శ్రీకాంత్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మొగలిచెర్ల మందిరంలో దత్తజయంతి

**తిరుపతి,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** మార్గశిరమాసం పౌర్ణమిఘడియల్లో నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లగ్రామంలోని దత్తాత్రేయమందిరంలో ఆదివారం (నేడు) దత్తజయంతి మహోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమాలు ఉదయం 5గంటల నుండి రాత్రి పల్లకీసేవ వరకు జరగనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్‌తెలిపారు. ఆదివారం ఉదయం 5గంటల నుండి మందిరంలో బృందావన అభిషేకం, 11రకాల భోగ హారతులతో విశేష ప్రభాతసేవ జరుగుతుంది. ఉదయం 9.30గంటల నుండి దత్తహోమం, రాత్రి 7గంటలకు పల్లకీసేవ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులకు ఆరోజు మధ్యాహ్నం, రాత్రి అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు. భక్తులు విశేష పూజలకు 9908973699,9948742865నంబర్లకు సంప్రదించవచ్చన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల పోస్టుకు దరఖాస్తుల గడువు పెంపు

**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల పోస్టుల దరఖాస్తుల స్వీకరణ గడువును వైద్య ఆరోగ్య శాఖ పెంచింది. దరఖాస్తు గడువును ఈ నెల 16వ తేదీ వరకు పెంచుతూ ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు మెంబర్ సెక్రటరీ సూర్యకళ శుక్రవారం వెల్లడించారు. దరఖాస్తు గడువు 13వ తేదీ నుంచి 16వ తేదీ వరకూ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు 97, సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు 280 భర్తీకి ఈ నెల 2న వైద్య ఆరోగ్య శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. పారా మెడికల్ పోస్టులను ఆయా జిల్లాల్లోని ఆస్పత్రుల పరిధిలో ఔట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేసేందుకు ప్రభుత్వ ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చింది.వాటి దరఖాస్తు తుది తేదిని పెంచాలని అభ్యర్థులు కోరుతున్నారు.ఏపీలోని వివిధ ప్రాథమిక, సామాజిక,ఏరియా ఆస్పత్రిలో దంత,ఆప్మాలిక్ వైద్యుల పోస్టుల భర్తీకి ప్రభుత్వం సన్నద్ధ మవుతున్నట్లు సమాచారం.

# మహిళపై చిరుత దాడి



**ఆదిలాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త :** ఆదిలాబాద్ జిల్లాలో జనావాసాల్లో పులుల సంచారం కొనసాగుతూనే ఉంది. పులుల నుంచి ముప్పు ఉండటంతో స్థానికులు ఆందోళనకు గురౌతున్నారు. తాజాగా బజార్ హత్నూరా మండలంలో చిరుతపులి దాడి జరిగింది. ఓ మహిళపై చిరుత దాడి చేయడంతో ఆమె ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆమెను ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమెకు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. చిరుతపులి దాడి సమయంలో మహిళ గట్టిగా కేకలు వేయ డంతో గ్రామ స్తులు అక్కడకు చేరుకున్నారు.గ్రా మస్తులను చూ సి చిరుత భయ పడి పారిపో యింది. ఈ ఘటన తర్వాత గ్రామస్థులందరూ భయాందోళనకు గురౌతున్నారు. అటవీ ప్రాంతం సమీపంలో ఇలాంటి సంఘటనలు వరుసగా జరుగుతుండటంతో వారికీ నిద్రపట్టడం లేదు. గ్రామస్తులు ఈ సమస్యను ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే చర్యలు తీసుకుని చిరుతను పట్టుకోవాలని కోరుతున్నారు. అటవీ శాఖ అధికారులు గ్రామస్తులకు కొన్ని సూచనలు చేశారు.

# శ్రీమహావిష్ణువును ఆరాధించే ధనుర్మాసం రేపటి నుంచి

**తొట్టంబేడు, డిసెంబర్ 14 ప్రభాతవార్త** కాలాన్ని కొలిచేందుకు మనం అనేక కొలమానాల్ని వాడుతాము. వాటిలోచాంద్రమాన, సౌరమానాలు ముఖ్యమైనవి. చంద్రుడు ఏనక్షత్రంలో ఉంటే దానిని బట్టి చంద్రమానం లెక్కిస్తారు. సూర్యుడు ఒక్కొరాశిని దాటడాన్ని బట్టి సౌరమానాన్ని లెక్కిస్తారు. సూర్యుడు ప్రవేశించిన సమయాన్ని సంక్రమణం అంటారు. ఈనెల 16 నుంచి వచ్చేనెల 15వ తేదీ వరకు ధనుర్మాసం ఉంటుంది. సూర్యుడు ధనస్సు రాశిలో ప్రవేశించిన సమయం ధనస్సంక్రమణం. కాగా ధనస్సులో సూర్యుడు ఉండే కాలం ధనుర్మాసం అంటారు. మానవులకు ఒక ఏడాది, దేవతలకు ఒకరోజు అంటారు. ఈలెక్కను ఉత్తరాయణం రాత్రి, దక్షిణాయనం పగలుగా భావించబడుతోంది. సూర్యుడు కర్కాటక రాశిలో ప్రవేశించుట కర్కాటక సంక్రమణం అంటారు. అక్కడ నుంచి దక్షిణాయనం ప్రారంభం. అనగా..ఇది రాత్రి కాలం. మకరరాశిలో ప్రవేశించు సమయం మకర సంక్రమణం. ఇక్కడి నుంచి ఉత్తరాయణం. అనగా..పగలుగా భావన. ఇలా భావించినపుడు..దక్షిణాయణమునకు చివరిది.. ఉత్తరాయణమునకు ముందుది అయిన ధనురా ్మసం ప్రాతఃకాలం వలె పవిత్రమైంది. సాత్వికమైన ఆరాధనలకు ప్రధానమైనది. కనుక సత్వగుణ ప్రధానమైన విష్ణువును ఈనెలలో ఆరాధిస్తారు. ఈనెల విష్ణుమూర్తికి ప్రీతికరమైనది. గోదాదేవి కథ ఈమాసానికి సంబందించిందే. సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించడాన్ని పండుగ నెలపెట్టడం అని కూడా అంటారు. ఈనెల రోజులు ఇంటి ముందు పండుగ హడావుడిని గుర్తు చేస్తూ ప్రతిరోజు ఇంటిముందు రంగవల్లులు వేసి మధ్యలో గౌరమ్మను ఏర్పాటు త్రిమూర్తులుగా కొలువబడే ముగ్గురు ప్రధాన దేవుళ్ళలో విష్ణువు ఒకడు. బ్రహ్మను సృష్టికర్తగాను, విష్ణువును సృష్టిపాలకునిగాను, శివుని సృష్టి నాశకునిగాను భావిస్తారు. శ్రీవైష్ణవం సంప్రదాయంలో విష్ణువు లేదా శ్రీమన్నారాయణుడు సర్వలోకైకనాధుడు, పరబ్రహ్మం,సర్వేశ్వరుడు. శంకరాచార్యుని పంచాయతన విధానాన్ని అనుసరించే స్మార్తుల ప్రకారం మహావిష్ణువు ముఖ్యమైన దేవుడు. యజుర్వేదం, ఋగ్వేదం, భాగవం, భగవద్గీత వంటి సనాతన ధార్మిక గ్రంధాలు నారాయణుడే పరమదైవమని కీర్తిస్తున్నాయి. ఆండాళ్ లేదా గోదాదేవి, శ్రీవిష్ణుచిత్తులకు పూలతోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్తవయస్సు వచ్చిన తర్వాత గోదాదేవి, శ్రీవారు అయిన రంగనాధుడినే తన పతిగా పొందాలని తలచింది.

విష్ణుచిత్తుడు ప్రతిరోజు స్వామివారికి పూలమాలలు అలంకరణగా తీసుకుని వెళ్ళేవారు. అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపసాగింది. ఓరోజు ఈ రహస్యం తండ్రి అయిన విష్ణుచిత్తుడు తెలుసుకుని ఎంతో భాదపడి స్వామివారికి మాలదారణ కావించరు. దానితో స్వామి మొహం చిన్నబోతుంది. దీనికంతటికి తన కుమార్తె తప్పిదమే కారణమని భాదపడుతుంటే స్వామివారు విష్ణుచిత్తుడితో అదేం లేదని, అంతేకాకుండా ఇకపై ప్రతిరోజు తనకు గోదాదేవి ధరించిన మాలధారణే కావాలని ఆదేశిస్తారు. దానితో విస్నుచిత్తుడు అలాగే చేస్తాడు. తర్వాత గోదా అమ్మవారు, తన తోటి బాలికలతో కలసి తిరుప్పావు వ్రతాచరణ చేస్తారు. తర్వాత స్వామివారి ఆదేశానుసారం గోదాదేవికి, రంగనాథస్వామికి వివాహం జరుగుతుంది. వివాహానంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది.

# సామ్రాజ్యవాద యుద్ధ సంస్కృతిపై ఐక్యఉద్యమం అవసరం

## అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య పిలుపు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 14 ప్రభాతవార్త:** అరుణోదయ సంస్కృతిక సమాఖ్య 50 వసంతాల సభలు శనివారం ప్రారం భమ య్యాయి. ఇందులో భాగంగా బాగ లింగంపల్లి సుం దరయ్య పార్కు నుండి ప్రజాకలల ప్రదర్శ నలతో ఎర్రజెండాల రెప రెపలతో ఘనంగా ప్రారం భమై డప్పు, డోలు, గుసాడి మర్పా, కోలాటం, జెముడికా, ఒగ్గుడోలు, శారద గాండ్లు తదితర సాంప్రదాయ నృత్యాలతో ఉదయించే సూర్యుని గుర్తు గల అరుణోదయ జండాలతో అత్యంత ఆకర్ష ణీయంగా సాగింది. అరుణోదయ ఉభయ రాష్ట్రాల గౌరవాధ్యక్షురాలు విమలక్క, తెలంగాణ కార్యదర్శి మల్సూర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బోయ సుంకులు, సుధాకర్ తదితరులతో పాటు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు జయదీర్ తిరుమలరావు ప్రొ. నాగేశ్వరరావు, ఆచార్య కట్టా భగవంత రెడ్డి ప్రొ.కొల్లాపురం విమల, ప్రొఫెసర్ మనోజ, తెలంగాణ,ఏపీ రైతు కూలీ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కర్నాకుల వీరాంజ నేయు లు పటోళ్ల నాగిరెడ్డి, శివీజూ (స్త్రీ విముక్తి) సుజ్ఞానమ్మ అరుణ, శిదీళీగే (విజ్ఞం భన) నాయకులు అల్లూరి విజయ్, ఎ.పి. సతీష్ తదితరులు ర్యాలీ వెంట నడిచారు. అరుణోదయ పూర్వ నాయకులు అంబిక, ప్రొఫెసర్ వినయ్‌బాబు తదితరులు హాజర య్యారు. ర్యాలీ అనంతరం సీనియర్ అరుణోదయ నాయకులు కానూరి సహచరులు బోయ సుంకులు జెండా ఆవిష్కరణ చేశారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులతోపాటు విమలక్క ముఖ్యఅతిథి జ్ఞాన అలోసియస్, ప్రారంభో ఉప న్యాసకులు కే.శ్రీనివాస్ తదితరులను పోతుల రమేష్ వేదిక మీదికి ఆహ్వానించారు. అలాగే ముంబై,కర్ణాటక రాష్ట్రాల నుండి ప్రజాసాంస్కృతిక సంఘాలకు చెందిన అనేకమంది సౌహార్ద ప్రతినిధులు హాజరయ్యారు.



కార్యక్రమంలో పాల్గొన్న గాయనీ విమలక్క, జ్ఞాన అలోసియస్, కె.శ్రీనివాస్ తదితరులు

# బిఆర్ఎస్ గురుకులబాటతో ప్రభుత్వంలో చలనం: మాజీమంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 14:** బీఆర్ఎస్ గురుకుల బాటతో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎట్టకేలకు చలనం వచ్చిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు గురుకులా పర్యటన నేపథ్యంలో ప్రభుత్వం తీరును విమర్శిస్తూ శనివారంనాడు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు ఎవరెస్టు వంటి శిఖరాలు అధిరోహిస్తే.. ఏడాది కాంగ్రెస్ పాలనలో విద్యార్థులను ఆసుపత్రి మెట్లు ఎక్కించారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో సామాన్య విద్యార్థులు, తల్లిదండ్రుల్లో భయాందోళనలు కలిగాయని, సంక్షేమ పాఠశాలలను సంక్షోభంగా మార్చి భయాందోళనకు గురి చేశారని ఆరోపించారు. పాఠాలు చెప్పే చోట పాము కాట్లతో పసిబిడ్డల ప్రాణాలు పోయాయని పేర్కొన్నారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు అన్నట్టు ఇప్పుడు గురుకులాల బాటపట్టారని వ్యాఖ్యానించారు. గురుకులాల మొక్కుబడి సందర్శన కాదు.. ఆ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు.

# సినీ హీరోలకు ఇచ్చే ప్రాధాన్యత రైతులకు ఇవ్వరా? : సిపిఐ రామకృష్ణ

**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** సీపీఐ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా నందిగామలో స్వాతంత్ర సమరయోధుడు అయ్యదేవర కాళేశ్వరరావు తోట ట్రస్టుమైదానంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి జనసేవాదళ్ రెడ్ షర్ట్ వాలంటీర్స్ శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా కవాతు నిర్వహించిన ఎర్రదండు,శత వసంతాల సూచికగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 100 మీటర్ల సిపిఐ జండా... విశాలాంధ్ర నందిగామ:తెలుగు రాష్ట్రాల్లో సినిమా హీరోలకి ఇచ్చే ప్రాధాన్యత రైతులకు లేకుండా పోయిందని సిపిఐ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు సిపిఐ శతజయంతి ప్రారంభ ఉత్సవాలలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా నందిగామ అయ్యదేవర కాలేశ్వరరావు ప్రాంగణంలో నిర్వహించిన రెడ్ షర్ట్ వాలంటీర్ జన సేవాదళ్ శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా నందిగామ గాంధీ సెంటర్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పాల్గొన్నారు అంతకుముందు నందిగామ సిపిఐ కార్యాలయం నుండి 100 అడుగుల ఎర్రజెండా తో రెడ్ షర్ట్ వాలంటీర్స్ నందిగామ గాంధీ సెంటర్ వరకు కవాతు నిర్వహించారు ఎర్ర టీ షర్టులతో నందిగామ ప్రధాన రహదారులు ఎర్ర జండాలతో కళకళలాడాయి ఎర్రజెండాలు ఎర్ర టీషర్టు 100 అడుగుల సిపిఐ జండా తో నందిగామ రహదారుల్లో సిపిఐ నాయకులు తో కలిసి రెడ్ షర్ట్ వాలంటీర్స్ నిర్వహిస్తుంటే నందిగామ లో కామ్రేడ్ సూర్యదేవర నాగేశ్వరరావు నందిగామ ప్రజలకు మరోసారి గుర్తుకు వచ్చేలా నిర్వహించిన ఈ కార్యక్రమం పలువురిని అబ్బుర పరిచింది ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో సినీ హీరోలకు ఇచ్చిన ప్రాధాన్యత రైతులకు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు వందల కోట్ల రూపాయల ఖర్చు పెట్టి సినిమాలు తీసి వారి లాబా పేక్ష కొరకు చేసే పనులకు ప్రభుత్వాలు అడ్డగోలుగా సపోర్ట్ చేయటం ఏంటని ప్రశ్నించారు ఓ ధియేటర్లో తొక్కిసలాటలో ఆడపడుచు మృతి చెందగా ఆమె కుమారుడు ప్రస్తుతం కోమా లో ఉన్నారని ఆ కుమారుడు లేచి నా తల్లి ఎక్కడ అంటే ఏ రాజకీయ పార్టీ అయినా తీసుకురాగలదు అని ప్రశ్నించారు ఓ బిజెపి మంత్రి ఒక్కసారైనా బాధిత కుటుంబాన్ని పరామర్శించ కుండా ప్రభుత్వం దే తప్పు అని ప్రగల్బాలు పలుకుతున్నారు అటువంటి మంత్రులకు ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు రైతులు పంటలు పండక అరా కొరగా పండిన పంటలకు కనీస సౌకర్యాలు కల్పించని ప్రభుత్వాలు ఒకవేళ వ్యయ ప్రయాసలు పడి పండించిన పంటలకు గిట్టుబాటు లేక నాన ఇబ్బందులు పడుతుంటే వారిని పట్టించుకోలేని ప్రభుత్వాలు అడ్డగోలుగా సినిమా హీరోలకు ఊడిగం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు సిపిఐ శతజయంతి ఉత్సవాలు ప్రారంభ కార్యక్రమం కామ్రేడ్ సూర్యదేవర నాగేశ్వరరావు పుట్టిన గడ్డపై నిర్వహించటం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు అదే స్ఫూర్తితో ఎన్టీఆర్ జిల్లాలో జిల్లా నాయకుల సారథ్యంలో నందిగామలో రెడ్ షర్ట్ వాలంటీర్స్ జనసేవాదళ్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించటం సంతోషకర మన్నారు రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలలో అడ్డగోలుగా జగన్ ప్రభుత్వం పరిపాలన సాగించిందని ప్రజలతోనే కాకుండా మంత్రులతో కూడా ఎమ్మెల్యేలతో కూడా పనిలేదన్నట్లు పరిపాలించిన జగన్ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం తెలిపారని ప్రభుత్వాలు ప్రజలకు అండగా నిలవాలని పోరాటాలు చేస్తున్న వారిని కట్టడి చేయకూడదన్నారు.



బహిరంగసభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ

# కల్లు గీత వృత్తిని మరింత ప్రోత్సహిస్తాం

## - గౌడ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి

**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** గీత కుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన అందరికీ అందిస్తామని ఏపీ గౌడ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తెలిపారు.విజయవాడబెంజిసర్కిల్ లో ఉన్న కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోషియేషన్ హాల్ లో ఏపీ గౌడ సంక్షేమ , అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా వీరంకి వెంకట గురుమూర్తి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బీసీ కులాల చేతి వృత్తులకు పునర్ వైభవం తీసుకువస్తామని గతంలో ఎన్నడూ లేనివిధంగా గీత వృత్తిని మరింత ప్రోత్సహిస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన గౌడ్ కుల కార్పొరేషన్ చైర్మన్ పదవి ద్వారా రాష్ట్రంలోని బీసీలకు సేవ చేసే అదృష్టంగా భావిస్తానన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు ఒక్క ఏడాదిలోనే రూ. 39,000 కోట్ల బడ్జెట్ కేటాయించారన్నారు. గౌడ కులాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా కేరళలో ఉన్న నీరా ఉప ఉత్పత్తులను అక్కడ ఏవిధంగా ప్రోత్సహిస్తున్నారో ఏపీలో కూడా ఉప ఉత్పత్తులను ప్రోత్సహిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమైన ప్రతి ఇంట్లో పారిశ్రామికవేత్తలను తయారు చేసినట్లే గౌడ కులాల్లో కూడా పరిశ్రమలు పెట్టుకునేలా ప్రోత్సాహం అందిస్తామన్నారు.గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ తాను నమ్ముకున్న వారికి పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటూ వారి పక్షాన నిలబడుతుందన్నారు. ఈ పదవి రావడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు. నాకు 25 సంవత్సరాలుగా గురుమూర్తి వ్యక్తి గతంగా తెలుసునన్నారు. బీసీలకు అండగా ముఖ్యమంత్రి అనేక పథకాలను అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం గౌడ కార్పొరేషన్ కు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసారన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ గత 5 ఏళ్లలో ఎన్నోపోరాటాలు చేశారని దాని ఫలితమే ఈ పదవి అని కొనియాడారు. బీసీ కులాలందరికీ అందుబాటులో ఉంటూ వారి ఐక్యత కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు బడుగు వర్గాల కోసం పాటుపడితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారిని ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధికి విజన్ డాక్యుమెంట్ తెచ్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ నేడు ఎంతో మంది బీసీలు ప్రముఖ స్థానంలో ఉండటానికి కారకులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అని తెలిపారు. చైర్మన్ గా గురుమూర్తికి సముచిత స్థానం లభించిందన్నారు. గతంలో బీసీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారన్నారు. బీసీ ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రాల్లో బీసీ కులగణన చేసుకునే విధంగా రాష్ట్రాలకు స్వేచ్ఛ నిచ్చారన్నారు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు, అంగర రామ్మోహన్, శాసనసభ్యులు వర్ల కుమార రాజా, గద్దె రామ్మోహన్, వెనిగండ్ల రాము, నక్కా ఆనంద బాబు, బోడే ప్రసాద్, గౌతు శిరీష, కాగిత కృష్ణ ప్రసాద్, తంగిరాల సౌమ్య, నిమ్మకాయల చినరాజప్ప, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు కొనకళ్ల నారాయణ, కొమ్మారెడ్డి పట్టాభిరామ్, రావి వెంకటేశ్వరరావు, లంక దినకర్.. మాజీ పార్లమెంట్ సభ్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, మాజీ శాసనమండలి సభ్యులు టి.డి. జనార్ధన్, స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ, నాయకులు నాగుల్ మీరా, గొట్టిపాటి రామకృష్ణ పాల్గొన్నారు.

# అంబరాన్ని దాటి దుర్గమ్మను చేరిన కలశజ్యోతుల కాంతులు

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 14, ప్రభాత'వార్త' :** శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైన దుర్గమ్మ వారిని నియమబద్ధ దీక్షతో పూజించి అనుగ్రహం పొందటానికి కంచి కామకోటి పీఠాధిపతుల ఆదేశానుసారం 1981 నుండి ప్రారంభమైన భవానీ దీక్షలు, కలశజ్యోతి ఊరేగింపులు సత్యనారాయణపురంలోని శ్రీ శివరామకృష్ణక్షేత్రం (రామకోటి) నుండి ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం ప్రారంభమయిన కలశజ్యోతుల సంబరాలు సాయంత్రం నాగేశ్వరరావు పంతులు రోడ్డు, గాంధీనగర్, ఏలూరురోడ్డు నుండి కంట్రోల్‌రూం , కళాక్షేత్రం , కెనాల్‌రోడ్డు, కనకదుర్గానగర్ గుండా దుర్గమ్మ ఆలయానికి చేరుకుని, ఆలయంలో శ్రీదుర్గామల్లేశ్వరులకు నిరాజనాలుగా జ్యోతులు సమర్పణ గావించారు. రాత్రి 10.45 గంటలకు కూడా రోడ్డు జ్యోతి కలశముల సంబరాలకు భక్తులు తండోపతండాలుగా వస్తూనే ఉన్నారు. ఈ ఉత్సవంలో ఆలయ వేళల్లో సడలించి, భక్తులకు ప్రాధాన్యతనిచ్చారు. ఈ కలశ జ్యోతుల కాంతిలో శ్రీ స్వామి అమ్మవార్లు నగర వీక్షణ విహారములో ఆలయ ఈవో కెఎస్ రామారావు, స్థానాచార్యులు శివ ప్రసాద్ శర్మ ఆలయ వేద పండితులు, సిబ్బంది తదితరులు ఉత్సవంలో పాల్గొన్నారు.

- రక్తికట్టించిన పలు కళా నీరాజనాలు : ఇంద్రకీలాద్రికి కలశ జ్యోతుల ఉత్సవం సందర్భంగా పలు చోట్ల నుండి రాత్రి సమయానికి కూడా కలశ జ్యోతులతో వస్తున్న భక్తులతో ఇంద్రకీలాద్రి పరిసర ప్రాంతమంతా ట్రాఫిక్ స్థభించింది. ఈ కలశ జ్యోతి ఉత్సవాలకు పలు చోట్ల నుండి కలశజ్యోతులతో గరగ నృత్యం, శాస్త్రీయనృత్యం, కేరళ చెండా మేళం, పంచ వాయిధ్యం, కోయనృత్యం, కోలాటం తదితర కళాకారులతో విజయవాడ పరిసరాలు భక్తమయమయ్యాయి. ఆదివారం పౌర్ణమి సందర్భంగా ఘాట్‌రోడ్డు కామథేను అమ్మవారి నుండి స్వామి అమ్మవార్లు నగర వీక్షణలో గిరిప్రదక్షిణ గావిస్తారు.
- దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు : శనివారం దుర్గమ్మ దర్శనార్థమై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ మధుకర్ భగవత్ రాగా, వారిని ఆలయ మర్యాదలతో సాంప్రదాయ మంగళవాయిధ్యములతో, వేద మంత్రాల నడుమ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈవో కెఎస్ రామారావు, డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు, ఆలయ సిబ్బంది వారిని స్వాగతించి, వారికి స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి, దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు.

15-12Pg5.qxd:15-12Pg5.qxd 1/1/02 6:11 AM Page 1



# రాజ్యాంగాన్ని విమర్శించిన సావర్కర్

### లోక్‌సభలో రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** రాజ్యాంగంలో భారతీయత లోపించిందని హిందుత్వ సిద్ధాంతకర్త వీడి సావర్కర్ గతంలో చేసిన వ్యాఖ్యలను శనివారం రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రస్తావించారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక చర్చలో మాట్లాడుతూ అధికార ఎన్డీయే ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాజ్యాంగం మనుస్మృతి మధ్య వైరుధ్యాన్ని వివరించారు. మనుస్మృతి సిద్ధాంతాలను అనుసరించి రాజ్యాంగం ఉండాలని సావర్కర్ విశ్వసించారని, రాజ్యాంగాన్ని తెరచినపుడు అంబేద్కర్, మహాత్మాగాంధీ, జవహర్ లాల్‌నెహ్రూ ఆలోచనలు వారి మాటలు అందులో కనిపిస్తాయన్నారు. రాజ్యాంగంపై జరిగిన చర్చలో కేంద్ర మంత్రి రిజిజు మాట్లాడుతూ చారిత్రకలోపాలను దాచిపెట్టి అప్పట



కాంగ్రెస్ రాజ్యాంగ అంశాలను ఎంపిక చేసిందని ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పట్ల కాంగ్రెస్ వ్యవహరించిన తీరును విమర్శిస్తూ శనివారం చర్చను ప్రారంభించారు. దీనిపై రాహుల్ తీవ్రంగా మండిపడ్డారు.

రాజ్యాంగం ఆధునిక భారతావనికి సంబంధించిన ఒక తాళపత్ర గ్రంథం లాంటిదని, కానీ ప్రాచీన భారత విలువలు అందులో ఉన్నాయి. సావర్కర్ రాజ్యాంగాన్ని విమర్శిస్తే మీరు రాజ్యాంగ రక్షణ గురించి మాట్లాడుతున్నారు. మీ ఆత్మబంధువును అవహేళన చేసినట్లు అనిపించడంలేదా అని రాహుల్ చురకలు వేసారు. గడచిన పదేళ్ల లో ఎన్డీయే ప్రభుత్వ చర్యలవల్ల వేలాదిమంది ఉద్యోగార్థులకు తీవ్రనష్టం వాటిల్లిందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేసారు. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకూ సుమారు 70పరీక్ష పేపర్లు లీకయ్యాయి. దీనితో ప్రతిభావంతులైన వేలాదిమంది ఉద్యోగాలు సాధించలేకపోయారు. దీనికిబాధ్యులెవరు? హత్రస్ సామూహిక అత్యాచార బాధితురాలి ఇంటికివెళ్లి పరామర్శించానని నేరానికి పాల్పడినవారు నిర్భయంగా వీధుల్లో తిరుగుతున్నారని బాధితులు మాత్రం ఇంటినుంచి బయటికి రాలేని పరిస్థితి ఉందని రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పిస్తోందని, బిజెపి మాత్రం దాడిచేస్తూనే ఉందని రాహుల్ ఆరోపించారు. భారత్‌లో ప్రస్తుతం యుద్ధం జరుగుతోందని చెపుతూ ద్రోణాచార్యుడికి ఏకలవ్యుడు తనబొటన వేలిని గురుదక్షిణగా ఇచ్చిన కథను రాహుల్ ప్రస్తావించారు. అదానికి ధారావి ప్రాజెక్టును అప్పగించినపుడే అక్కడి చిన్న మధ్యతరహా వ్యాపారుల బొటనవేళ్లను ప్రధానిమోడీ కోసేసినట్లయింది. తాజాగా గిట్టుబాటు ధర అడిగిన రైతులపై భాష్పవాయువు ప్రయోగించారు. ఇంతకంటే దారుణం మరొకటి ఉంటుందా అని రాహుల్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కచ్చితంగా కులగణన చేపడతామని పునరుద్ఘాటించారు.



# 'డే లైట్ సేవింగ్ టైమ్'ను రద్దు చేస్తా: డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, డిసెంబరు 14:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ మరికొన్ని రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ క్రమంలో బాధ్యతలు చేపట్టాక చేయనున్న విషయాలను ముందుగానే వెల్లడిస్తున్నారు. తాజాగా డే లైట్ సేవింగ్ టైమ్ (డిఎస్‌టి)ను రద్దు చేస్తానని ప్రకటించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా పోస్ట్ పెట్టారు. 'రిపబ్లికన్ పార్టీ డే లైట్ సేవింగ్ టైమ్‌ను రద్దు చేయనుంది. ఈ పద్ధతిని అనుసరించడం ఎంతో అసౌకర్యంగా ఉంది. దీని వల్ల అమెరికన్లపై చాలా భారం పెడుతుంది' అని రాసుకొచ్చారు. ఈ డిఎస్‌టి రద్దుక 2021లో 'న్యూ స్టాండర్డ్ టైమ్' అనే బిల్లును సెనేటర్ మార్కో రూబియో తీసుకొచ్చారు. ప్రస్తుతం ఆయన ట్రంప్ కార్యవర్గంలో స్టేట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ డిఎస్‌టి ద్వారా ఆర్థిక భారం ఎక్కువగా ఉంటుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయని ఆయన తెలిపారు. అయితే, అప్పట్లో ఆయన తీసుకొచ్చిన బిల్లుకు ఆమోదం రాకపోవడంతో అధ్యక్షుడు జో బైడెన్ ముందుకు రాలేదు. తాజాగా తాను దీన్ని రదునద చేస్తానని ట్రంప్ ప్రకటించడం గమనార్హం. మొదటి ప్రపంచ యుద్ధకాలం నుంచి ఈ డే లైట్ సేవింగ్ టైమ్‌ను (డిఎస్‌టి) అమెరికన్లు పాటిస్తున్నారు. దీని ప్రకారం వసంతకాలంలో ఒక గంట ముందుకు, శరద్రుతువులో ఒక గంట వెనక్కి గడియారంలో సమయాలను అమెరికన్ ప్రజలు మార్చుకుంటున్నారు. అయితే, ఇది 'ఇది కాలం చెల్లిన పద్ధతి'గా పలువురు అభిప్రాయపడుతున్నారు.



## క్షీణిస్తున్న శాంతిభద్రతలపై అమిత్‌షాకు కేజ్రీవాల్ లేఖ

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశ రాజధాని ఢిల్లీలో నేరాలు నానాటికీ పెరుగుతున్నాయని మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీలో నెలకొన్న పరిస్థితిని గురించి కేంద్ర మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. శాంతి భద్రతల సమస్యను వివరించేందుకు తనకు సమయం ఇవ్వాలని కోరారు. భారత్‌లోని మెట్రో నగరాలతో పోలిస్తే అత్యధికంగా మహిళలపై నేరాలు జరుగుతున్నది ఢిల్లీలోనే. ఆ విషయంలో తొలి స్థానంలో ఉంది. హత్యలు, దోపిడీలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. నేర గణాంకాలను పరిశీలిస్తే నేర రాజధానిగా మన దేశం, ఢిల్లీ మారేలా ఉన్నాయి. పాఠశాలలు, విమానాశ్రయాలకు బాంబు బెదిరింపులు తరచూ వస్తున్నాయి. డ్రగ్స్ సంబంధిత నేరాలు 300 శాతానికి పైగా పెరిగాయి అని కేజ్రీవాల్ ఆందోళన వ్యక్తం చేశారు. బాంబు బెదిరింపుల కారణంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఎంత భయపడుతున్నారో ఊహించారా? నిత్యం వారంతా భయంభయంగా బతుకుతున్నారు. పట్టపగలే హత్యలు, కాల్పులు, కిడ్నాప్‌లు జరుగుతున్నాయి. రాజధానిలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి. ఈ వైఫల్యాల కారణంగా ఢిల్లీకి రేప్ క్యాపిటల్, క్రైం క్యాపిటల్ అనే కొత్త పేర్లు వస్తున్నాయి. రాజధానిలో నెలకొన్న పరిస్థితి గురించి మరింత స్పష్టంగా వివరించేందుకు సమయం ఇవ్వాలని కోరుతున్నాను అని లేఖలో పేర్కొన్నారు. కాగా ఇటీవల ఈశాన్య ఢిల్లీలోని షహదారాలో మార్నింగ్‌వాక్‌కు వెళ్లిన సునీల్ జైన్ అనే వ్యాపారిని బైక్‌పై వచ్చిన దుండగులు తుపాకీతో కాల్చిచంపారు. మరో ఘటనలో దక్షిణ ఢిల్లీలోని గోవింద్‌పురిలో మరుగుదొడ్డి పరిశుభ్రతపై ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒకవ్యక్తి కత్తిపోట్లకు గురైప్రాణాలు కోల్పోయాడు. కుమారుడు తల్లిని దారుణంగా హత్య చేసిన సంగతితెలిసిందే. ఈ ఘటనపై మరోసారి స్పందించిన కేజ్రీవాల్ కేంద్రమంత్రికి లేఖ రాశారు.

# రైతుల ఢిల్లీ చలో మార్చ్ మళ్లీ ఉద్రిక్తం

### 16న పంజాబ్ బయట ట్రాక్టర్ల ర్యాలీ
### 18న రైల్‌రోకోకు పిలుపునిచ్చిన రైతునేతలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** పంజాబ్ హరియానా సరిహద్దుప్రాంతం శంభు వద్ద మరోసారి ఉద్రిక్తపరిస్థితులు నెలకొన్నాయి. శనివారం మధ్యాహ్నం ఢిల్లీచలో మార్చ్ ప్రారంభించిన రైతులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు జలఫిరంగులనుప్రయోగించారు. కనీస మద్దతుధర సహా 11 డిమాండ్ల సాధనకోసం 101 మంది అన్నదాతలు ఈ మార్చిలో పాల్గొన్నారు. డిసెంబరు 6 నుంచి ఢిల్లీవైపుగా వెళ్లేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. కానీ ఈరోజుతో కలిపి మూడోసారి వారి ప్రయత్నాన్ని పోలీసులు భగ్నంచేసారు. కాగా తాజా మార్చ్‌ని దృష్టిలో ఉంచుకుని హర్యానా ప్రభుత్వం ముందస్తు చర్యలుచేపట్టింది. మొబైల్ ఇంటర్నెట్‌సేవలు నిలిపివేసింది. ఇవాళ ఉదయం ఆరు గంటలనుంచి 17వ తేదీ అర్ధరాత్రివరకూ సేవలను నిలిపివేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేసింది. ఒకవైపు రైతులనుఅ డ్డుకోవడంలేదని ప్రభుత్వం చెపుతోంది. మరోపక్క వారిపై జలఫిరంగులు, భాష్పవాయుగోళాలను ప్రయోగిస్తోందని, పాకిస్థాన్ సరిహద్దు అన్నట్లుగా వ్యవహరిస్తోందని న్యాకులు ఢిల్లీకివెళ్లి నిరసన తెలపాలనుకుంటే అనుమతి తీసుకుంటారా అని అన్నారు. రైతులు తమ పంటలకు కనీస మద్దతుధర కావాలనిమాత్రమే అడుగుతున్నారని వారికి మేం ఎల్లప్పుడూ అండగా ఉంటాం అని స్టార్ రెజ్లర్ కాంగ్రెస్‌నేత బజరంగ్‌పూనియా శంభుసరిహద్దు ఉద్రిక్తతపై స్పందించారు. లాఠీఛార్జి టియర్‌గ్యాస్ ప్రయోగాల్లో 17 మంది రైతులు గాయపడ్డారు. పలువురిపరిస్థితి తీవ్రంగా ఉందని తేలింది. పోలీసుల తీరుపై రైతు నాయకుడు సర్వాన్‌సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. ఈనెల 16న పంజాబ్ బయట ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తామని, ఈనెల 18న రైల్‌రోకోకకు పిలుపునిచ్చామని తెలిపారు. రైల్‌రోకోలో పంజాబీ రైతులంతా పాల్గొని జయప్రదంచేయాలని సర్వాన్‌సింగ్ కోరారు. ప్రతిపక్షాలు తమ పాత్రను సక్రమంగా నిర్వహించాలనిసూచించారు. రైతులకు మద్దతుగా కేవలం ప్రకటనలతో సరిపెట్టుకోవద్దని హితవు పలికారు. రైతు సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలనికోరారు. ఇతర అంశాలపై పార్లమెంటును స్తంభింపచేసినట్లే రైతు సమస్యలపై కూడా పార్లమెంట్‌ను స్తంభింపచేయాలని డిమాండ్‌చేసారు. లోక్‌సభలో రైతు సమస్యలపై తన గళం వినిపిస్తానని చెప్పిన రాహుల్ గాంధీ ఇంకా తన హామీని నిలబెట్టుకోలేదని సర్వాన్ సింగ్ వ్యాఖ్యానించారు.

# జమిలి ఎన్నికల బిల్లుకు అంత తొందర దేనికి?

### ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్

**న్యూఢిల్లీ,డిసెంబరు 14:** సమాజ్‌వాదీ పార్టీ అధినేత ఎంపి అఖిలేష్‌యాదవ్ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రస్తుతం కొనసాగుతున్న శీతాకాల సమావేశాల్లో వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును ఆమోదించాలని కేంద్రం భావిస్తోందన్నారు. అత్యవసరంగా జమిలి ఎన్నికల బిల్లును ఆమోదించాల్సి న అవసరం ఏముందని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్రమోడీకి అంత తొందర ఉంటే వెంటనే ప్రభుత్వాన్ని రద్దుచేసి ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈనెల 16న లోక్‌సభ ముందుకు వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు రానున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. కేంద్రన్యాయశృాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లుకింద జమిలి ఎన్నికల బిల్లును లోక్‌సభలోప్రవేశపెట్టనున్నారు. అయితే ఈప్రతిపాదనపై ప్రతిపక్షనేతలు



తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ఎంపి దిగ్విజయ్‌సింగ్‌మాట్లాడుతూ సాధ్యాసాధ్యాలను చర్చించారు. జమిలి ఎన్నికలు జరిగిన ఆరునెలల అనంతరం ఏదైనా రాష్ట్రంలో వివిధపరిస్థితుల వల్ల మెజార్టీని కోల్పోతే రాబోయే నాలుగేళ్లపాటు రాష్ట్రాన్ని ఎవరు పరిపాలిస్తారని ప్రశ్నించారు. ఈవిధానం ఆచరణకు అసాధ్యమన్నారు. బిల్లు ఫెడరలిజం, ప్రజాస్వామ్య సూత్రాలకు విఘాతం కలిగిస్తోందని, కావున జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపించాలని కాంగ్రెస్ ఎంపి జైరామ్‌రమేష్ డిమాండ్‌చేసారు. ఈ ఏడాది ప్రారంభంలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్‌కు తమ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే పంపిన వివరణాత్మక లేఖను ఉటంకిస్తూ ఈ ఆలోచనను కాంగ్రెస్ వ్యతిరేకిస్తున్నదని పునరుద్ఘాటించారు. దేశంలో జమిలి ఎన్నికలకు రెండు బిల్లులను ముందు రోజు కేంద్రకేబినెట్ ఆమోదించింది. అజెండాలో ఈ బిల్లులు లేకపోయినా ప్రధానిమోడీ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాల సూచనతో ఇవి ఆమోదం పొందాయని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 16న లోక్‌సభముందుకు వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు రానున్నట్లు ప్రకటించారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లుకింద జమిలి ఎన్నికల బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు.

# జార్జియా అధ్యక్షుడుగా మాజీ సాకర్ ఆటగాడు కెవలాష్విలి

**తిబ్లిసీ,(జార్జియా), డిసెంబరు 14:** ఐరోపా యూనియన్‌లో జార్జియాను విలీనంచేయాలనే తీవ్ర నిరసనల మధ్య జార్జియా అధ్యక్షుడుగా మాజీ సాకర్ ఆటగాడు మైకేల్ కవెలాష్విలి(53) ఎన్నికయ్యారు. 1990 ప్రాంతంలో ఇంగ్లీష్ సాకర్ టీమ్ మాంచెస్టర్ సిటీకి ప్రాతినిధ్యం వహించిన కవెలాష్విలి తాజాగా అధ్యక్షుడుగా ఎన్నికయి సంచలనం సృష్టించారు. రష్యాచేఇలో పావుగా మారే అధికార పార్టీ ఈయూలో జార్జియాను కలపడానికి నిరాకరిస్తున్నదనే తీవ్ర నిరసనల అనంతరం ఆదేశంలో చోటుచేసుకున్న కీలకపరిణామం సాకర్ ఆటగాడు అధ్యక్షుడుగా ఎన్నికవడమే. అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా కవెలాష్విలి ఒక్కరే అధ్యక్షుడుగా నామినేషన్ వేసారు. మొత్తం 300 ఎంపిలు స్థానిక ప్రభుత్వాలప్రతినిధులు మంది సభ్యులకుగాను 225 మంది సభ్యులు పార్లమెంటుకు హాజరయ్యారు. ఈమేర 224 మంది కెవలాష్విలి అధ్యక్ష బాధ్యతలు అప్పగించడానికి అనుకూలంగా ఓటేయడం విశేషం. దాంతో కెవలాష్విలి ఏకగ్రీవడం ఎన్నికయినట్లుప్రకటించారు. ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఎన్నికలు నిర్వహించిందని ఆరోపిస్తూ ఈ ఏడాది అక్టోబరునుంచి నాలుగు ప్రధానప్రతిపక్ష పార్టీలుసైతం పార్లమెంట్‌ను బహి



ష్కరించడం కూడా కెవలాష్విలి ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి కీలకంగా దోహదం చేసింది. పశ్చిమదేశాల ఆధిపత్యంపై తీవ్రస్థాయిలో మండిపడే కెవెలాష్విలికి రానున్న కాలం మరింత గడ్డుకాలమే. ఒకవైపు రష్యా అనుకూల శక్తులు, మరొకవైపు యూరోపియన్ యూనియన్ అనుకూల నిరసనకారుల మధ్య ఉద్రిక్తపరిస్థితులను కవెలాష్విలి ఎలా నియంత్రిస్తారన్నది అంతుబట్టకుండా ఉంది. ప్రస్తుత అధ్యక్షురాలు సలోమ్ జొరాబిచివలి మాత్రం ఎన్నికయిన ఫలితాలను తిరస్కరించారు. పార్లమెంటు చట్టబద్ధతను గుర్తించేందుకు నిరాకరించారు. దేశాన్ని ఐరోపానుంచి రష్యావైపు తీసుకెళ్లేందుకు జరిగిన తిరుగుబాటుగా వర్ణించారు. దేశభవిష్యత్తుపై పాలకపక్షంయుద్ధంచేస్తోందని ఆరోపించారు. తాను ఇక్కడే ఉంటానని మళ్లీవ స్తానని యూరోపియన్ యూనియన్ నిరసన కారులకు మద్దతిస్తూ ఆమె చెప్పారు. ఐరోపా కూటమిలో జార్జియాచేరిక ప్రతిపాదనలను నాలుగేళ్లపాటు వాయిదా వేస్తున్నట్లు ప్రస్తుత అధ్యక్షురాలు ప్రకటించడం దేశంలో ఆగ్రహావేశాలను పెంచింది. ఐరోపా కూటమి సిఫారసులను వెంటనే నెరవే ర్చాలన్న షరతుతో ఈయూ 2023 డిసెం బరులో జార్జియాకు అభ్యర్థిహోదా ఇచ్చింది. అయితే విదేశీ ప్రభావచట్టాన్ని ఆమోదించిన తర్వాత విలీనాన్ని నిలిపివేసింది. ఆర్థికమద్దతు కూడా ఈయూ తగ్గించింది. ఈక్రమంలోనే జార్జియాలో గత అక్టోబరులో ఎన్నికలు జరి గాయి. అధికార జార్జియన్ డ్రీమ్ పార్టీనే ఎన్ని కల్లో విజయం సాధించింది. అయితే జార్జియాను తనతోనే ఉంచాలన్న రష్యా ప్రభావంతో ఓటింగ్‌లో రిగ్గింగ్ జరిగిందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఈ ఎన్నికలపై యూరో పియన్ యూనియన్ కూడా అధికార పార్టీపైనే విమర్శలు చేసింది. జార్జియాపై ఆంక్షలు విధించాలని, ప్రభుత్వంతో అధికారిక సంబంధాలు పరిమితం చేయాలని, సభ్యులు పిలుపునిచ్చారు.



## నా రాజీనామా వార్తలు కేవలం పుకార్లే..

### మహారాష్ట్ర పిసిసి చీఫ్ నానా పాటోల్

**ముంబయి, డిసెంబరు 14:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి బాధ్యత వహిస్తూ ఆ పార్టీ అధ్యక్షుడు నానాపాటోల్ రాజీనామాచేశారంటూ వచ్చిన వార్తలను ఆయన కొట్టివేసారు. తాను ఎలాంటి రాజీనామా చేయలేదని క్లారిటీ ఇచ్చారు. వాస్తవానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా తన పదవీకాలం మూడేళ్లు మాత్రమేనని కానీ తాను నాలుగేళ్లుగా అధ్యక్షపదవిలో కొనసాగుతున్నట్లు ఆయన చెప్పారు. అయినా తాను పార్టీ రాష్ట్ర అధ్యక్షపదవికి పోటీచేయడం, చేయకపోవడం అనేది తమ పార్టీ అంతర్గత వ్యవహారమని పాటోల్ వ్యాఖ్యలుచేసారు. ప్రతి ఒక్కరికీ పార్టీకోసం పనిచేసే అవకాశం రావాలని ఆయన అన్నారు. మా పార్టీ గెలిచిన క్రెడిట్ తాను ఎన్నడూ తన ఖాతాలో వేసుకోలేదని, అలాగే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కూడా ప్రతి ఒక్కరూ బాధ్యులేనని అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రతిపక్ష మహావికాస్ ఆగాడి కూటమి విజయం సాధిస్తుందని అందరూ భావించారు. కానీ అందరి అంచనాలను తల్లకిందులుచేస్తూ మళ్లీ బిజెపి మహాయుతి కూటమికే మరాఠా ప్రజలు పట్టం కట్టారు. దేవేంద్ర ఫడ్నవిస్ సీఎంగాను అజిత్‌పవార్, ఏక్‌నాథ్‌షిండేలు డిప్యూటి సిఎంలుగాను ప్రమాణాలు చేసిన సంగతి తెలిసిందే.

# ఇస్రోలో సరికొత్త సాంకేతిక పరికరాలు

### వర్క్‌షాప్‌లో మాట్లాడిన చైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 14 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలు, వాటి ఫలితాలు భవిష్యత్‌లో ఇస్రో చేసే సరికొత్త సాంకేతిక వ్యవస్థల గురించి బెంగళూరులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో ఇస్రోతో పాటు ఇన్‌స్పేస్ అధికారులు పాల్గొన్నారు. అంతరిక్ష పరిశోధనలు, వాటి ఫలితాలు, సాంకేతిక వ్యవస్థలు తదితర వాటిని ఉపయోగించే విధానంపై ఈ సెమినార్‌లో చర్చించారు. ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్, ఇన్‌స్పేస్ ఛైర్మన్ డాక్టర్ పవన్ గోయింక, వివిధ ఆటోమొబైల్



పరిశ్రమల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆటోమొబైల్ పరిశ్రమల్లో ఇస్రో ఉపయోగించే కెమెరాలు, సెన్సార్లు వంటివి ఉపయోగించే విధానాన్ని చర్చించారు. భారత పరిశ్రమలను మరింత బలోపేతం చేసే దిశగా ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పలువురు పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనల కారణంగా ఇప్పటికే వైద్యరంగంలోనూ విస్తృతంగా సేవలు అందిస్తున్నామని, అదేవిధంగా పారిశ్రామిక, వివిధ రంగాలకు అంతరిక్ష పరిశోధనల ఉపయోగించుకోగలమన్నారు. ముఖ్యంగా అంతరిక్ష విజయాలు, భవిష్యత్ టెక్నాలజీని అభివృద్ధి చేసేందుకు పరస్పర సహకారాల అవసరాల గురించి మాట్లాడారు.

## అద్వానీకి అస్వస్థత

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** బిజెపి అగ్రనాయ కుడు మాజీ ఉప ప్రధాని లాల్‌కృష్ణ అద్వానీ అస్వస్థతకు గురయ్యారు. చికిత్స నిమిత్తం ఆయనను ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చేర్పిం చారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా



ఉందని వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి. రెండు రోజులక్రితమే ఆరోగ్యం క్షీణించడంతో ఆయన్ను ఆసుపత్రిలో చేర్పించినట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి. 97యేళ్ల వయసులో ఉన్న ఆయన వృద్ధాప్య సమస్యలతో బాధపడుతు న్నారు. ఈ ఏడాది ఆగస్టులో కూడా అపోలోలో చికిత్స తీసుకున్నారు. 1927 నవంబరు 8న అవిభక్త భారత్ లోని కరాచిలో జన్మించిన అద్వానీ సుదీర్ఘకాలం బిజెపిలో పనిచేసి వివిధ హోదాల్లో సేవలం దించారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నతో సత్కరించింది.

# దక్షిణ కొరియా అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానానికి ఆమోదం

### యూన్ సుక్ యోల్ అధికారాల్లో కోత

**సియోల్, డిసెంబరు 14:** దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌పై నేషనల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానానికి మరోసారి ఓటింగ్ నిర్వహించారు. తాజాగా జరిగిన ఓటింగ్‌లో అధ్యక్షుడికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 204-85 ఓట్ల తేడాతో జాతీయ అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. తాజా పరిణామాలతో ఆయన అధికారాలకు కోత పడే అవకాశం ఉన్నట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. దక్షిణ కొరియా నేషనల్ అసెంబ్లీలో 300 మంది సభ్యులు ఉన్నారు. యూన్ సుక్ యోల్‌కు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానం 204-85 ఓట్ల తేడాతో ఆమోదం పొందింది. ఈ తీర్మానానికి సంబంధించిన పత్రాలను రాజ్యాంగం ప్రకారం న్యాయస్థానానికి పంపుతారు. వాటిని పరిశీలించేందుకు కోర్టుకు 180 రోజుల గడువు ఉంటుంది. ఆలోగా అధ్యక్షుడిగా అతడిని కొనసాగించాలా? లేదా తొలగించాలా అన్న అంశంపై న్యాయస్థానం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఆయ నను పదవి నుంచి తొలగిస్తే 60 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలి.

అప్పటివరకు ప్రధానమంత్రి అధ్యక్ష బాధ్యతలను నిర్వహిస్తారు. కాగా దక్షిన కొరియాలో ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ అధ్యక్షుడు యూన్ సుక్



యోల్ ఇటీవల 'ఎమర్జెన్సీ మార్షల్ లా' విధించిన విషయం తెలిసిందే. ఆయన నిర్ణయంపై తీవ్ర వ్యతిరేకత రావడంతో యూన్ సుక్ తన ప్రకటనను వెనక్కు తీసుకున్నారు. అయినప్పటికీ ఆయన చర్యను ప్రతిపక్షాల తీవ్రంగా తప్పుపట్టాయి. అధ్యక్షుడు పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి.

ఈ నేపథ్యంలోనే ఇటీవల 'మార్షల్ లా' ప్రకటనను వ్యతిరేకిస్తూ తీర్మానం తీసుకురాగా పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. తర్వాత మార్షల్ లా అమలు చట్టవిరుద్ధం అంటూ స్పీకర్ ప్రకటించారు. అధ్యక్షుడిపై విపక్ష నేత అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టారు. అధికార పీపుల్ పవర్ పార్టీ (పిపిపి) బాయ్‌కాట్ చేయడంతో ఆయనకు పదవీగండం తప్పిందని ఊపిరి పీల్చుకునేలోపు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తాజా ఓటింగ్‌లో తీర్మానాన్ని సభ ఆమో దించింది. దీంతో ఆయన మళ్లీ చిక్కుల్లో పడ్డారు.

# పార్లమెంట్‌లో అవసరమైన అంశాలపై చర్చ వారికి ఇష్టం లేదు

### బిజెపిపై కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ విసుర్లు



**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** పార్లమెంట్‌లో అసలైన అంశాలు లేవనెత్తడం ఎన్డీఎ సర్కారు ఇష్టం లేదని కాంగ్రెస్‌పార్టీ జాతీయ కార్యదర్శి, ప్రియాంకగాంధీ వాద్రా విమర్శించారు. శుక్రవారం లోక్‌సభలో చేసిన తొలి ప్రసంగంలోనే ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆమె.. శనివారం మరోసారి కేంద్ర సర్కారు వైఖరిని తప్పుపట్టారు. నిజాలు మాట్లాడితే కేంద్రానికి నచ్చడం లేదని అన్నారు. శుక్రవారం లోక్‌సభలో తాను చేసిన ప్రసంగం నుంచి అదానీ అనే పదాన్ని తొలగించారని ప్రియాంకా గాంధీ ఆరోపించారు. ఆ పదాన్ని ఎందుకు తొలగించాల్సి వచ్చిందని ఆమె ప్రశ్నించారు. వాళ్లు పార్లమెంటులో ఎవరి పేరైనా ఎత్తవచ్చు, కానీ తాము మాత్రం ఆదానీ పేరు ఎత్తకూడదా..? అని మండిపడ్డారు. బిజెపి నేతలు తరచూ నెహ్రూ, ఇందిర, రాజీవ్ పేర్లు ప్రస్తావించడంపై ఆమె ఈ విధంగా స్పందించారు.

# ఢిల్లీస్కూళ్లకు బాంబు బెదరింపులు

### కాల్స్ చేసింది 12 యేళ్ల విద్యార్థిగా గుర్తించిన పోలీసులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశ రాజధాని ఢిల్లీలో వరుస బాంబు బెదిరింపులు తీవ్ర కలకలం సృష్టిస్తున్నాయి. పశ్చిమ విహార్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, కేంబ్రిడ్జ్ పాఠశాలతో సహా పలు విద్యాసంస్థలకు కాల్స్ వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ కాల్స్ చేసింది 12 ఏళ్ల విద్యార్థిగా పోలీసులు గుర్తించారు. ఢిల్లీలోని పలు పాఠశాలలకు బాంబు బెదిరింపు వస్తున్నాయని మీడియాలో కథనాలు చూసి తాను మెయిల్ చేసినట్లు బాలుడు వెల్లడించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న వ్యక్తులను పోలీసులు పట్టుకోవడం లేదన్న ఆవేదనతో తాను ఆ పని చేశానని పేర్కొన్నట్లు సమాచారం. దీంతో అధికారులు బాలుడితో సహా అతడి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. మరో శనివారం సైతం ఆర్కేపురంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌తో సహా పలు విద్యాసంస్థలకు ఈ మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. వెంటనే అగ్నిమాపక సిబ్బంది, బాంబు నిర్వీర్యదళంతో అక్కడకు చేరుకుని తనిఖీలు నిర్వహించగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తు



న్నారు. కాగా ఢిల్లీలో ఇలా పాఠశాలలకు బెదిరింపు రావడం వారంలో ఇది మూడోసారి కావడం గమనార్హం. డిసెంబర్ 9న కూడా 40కిపైగా స్కూళ్లకు ఈ తరహా బెదిరింపులే వచ్చాయి. పాఠశాల ఆవరణలో పేలుడు పదార్థాలను అమర్చామని, వాటిని పేల్చకుండా ఉండాలంటే 30 వేల డాలర్లు ఇవ్వాలని ఆగంతకులు బెదిరించారు. అయితే అది నకిలీదని ఆ తర్వాత ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ యేడాది ఆరంభంనుంచి ఢిల్లీ, ఇతర ప్రాంతాల్లో పాఠశాలలకు పలుమార్లు బాంబు బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక అక్టోబర్‌లో రోహిణి ప్రాంతంలోని ఓ సిఆర్పీఎఫ్ స్కూల్ బయట బాంబు పేలుడు చోటుచేసుకోవడం తీవ్రకలకలం రేపింది.

# గోవా నౌకలో సోదాలకు వెళ్లిన ఇడి




### వారిపై క్యాసినో డైరెక్టర్, అనుచరులు దాడి

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశంలో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులపై జరుగుతున్న వరుస దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా ఓ కేసు నేపథ్యంలో క్యాసినో నౌకలో సోదాలకు వెళ్లిన ఇడి అధికారులపై దాడి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గోవాలోని ఆఫ్‌షోర్ క్రూయిస్ ఫ్రైడ్ క్యాసినో నౌకలో సోదాలకు వెళ్లిన ఇడి అసిస్టెంట్ డైరెక్టర్ పోలూరి చెన్నకేశవరావు, ఇద్దరు సిబ్బందిపై క్యాసినో డైరెక్టర్, అతడి అనుచరులు దాడికి పాల్పడినట్లుగా గోవా పోలీసులు వెల్లడించారు. మనీ లాండరింగ్ కేసుకు సంబంధించి తాము స్వాధీనం చేసుకున్న ఆధారాలను సైతం ధ్వంసం చేశారని అధికారులు ఆరోపించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదుచేస్తే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని నిందితులు బెదిరించారన్నారు. గత నెలలో ఢిల్లీలోని బిజ్వాసన్ ప్రాంతంలో ఓ సైబర్ మోసం కేసును ఇడి అధికారులు దర్యాప్తు చేస్తున్నసమయంలో పలువురు దుండగులు వారిపై దాడులకుపాల్పడ్డారు.

జనవరిలోనూ పశ్చిమబెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో కేసు దర్యాప్తుకు వెళ్లిన అధికారులపై అక్కడి వారు దాడి చేయడంతో ముగ్గురు అధికారులు గాయ పడ్డారు.

దీంతో కేంద్ర దర్యాప్తు సంస్థ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

### ప్రతి ఒక్కరూ ఇంధన వనరులను

# పొదుపు చేయాలి

### పృథ్వీతేజ్ ఇమ్మడి ఐఏఎస్, సీఎండీ, ఏపీఈపీడీసీఎల్

**విశాఖపట్నం, డిసెంబర్, 14, ప్రభాతవార్త**

ఇంధన వనరులను పొదుపు చేయాలని, రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేసుకోవాలని ఏపీఈపీడీసీఎల్ వినియోగదారులకు సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పిలుపిచ్చారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకొని సీఎండీ విద్యుత్ పొదుపు కు సంబందించిన గోడపత్రికలు, కరపత్రాలను శనివారం సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ భావితరాల అవసరాల దృష్ట్యా ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ ఇంధన వనరులను వృధా చేయరాదని, విద్యుత్ పొదుపు తప్పనిసరిగా పాటించాలని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని 11 జిల్లాల్లో విద్యుత్ పొదుపు వారోత్సవాలను డిసెంబర్ 14 నుంచి 20 వరకు పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యుత్ వినియోగదారుల్లో విద్యుత్ పొదుపు పై అవగాహన పెంచేందుకు ఎల్ఈడి బల్బుల వినియోగం, ఇంధన పొదుపు చిట్కాలు, స్టార్ రేటెడ్ గృహోపకరణాల వినియోగపు ప్రయోజనాలు, విద్యుత్ పొదుపు పై అవగాహనా ర్యాలీలు, కళా ప్రదర్శనలు, పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు, కళాశాల విద్యార్థులకు సదస్సులు పెద్దఎత్తున నిర్వహించాలని, అదేవిధంగా ఈపీడీసీఎల్ ఉద్యోగులంతా రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేసుకొనేవిధంగా చర్యలు తీసుకోవాలని 11 జిల్లాల ఎస్ఈ లకు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం సర్కిల్ సూపరెంటెండింగ్ ఇంజనీర్ జి.శ్యాంబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పోలాకి శ్రీనివాసరావు, బి.కె.నాయుడు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సుమన్, పి.జ్యోతి, సి.హెచ్.రామభద్రశాస్త్రి, తదితరులు పాల్గొన్నారు

## అల్లు అర్జున్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే గంట, మాజీ ఎమ్మెల్యే అవంతి

**విశాఖపట్నం, డిసెంబర్, 14, ప్రభాతవార్త**

ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ బెయిల్ పై విడుదలైన విషయం తెలుసుకుని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, భీమిలి మాజీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు శనివారం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ కు వెళ్లి అర్జున్ను పరామర్శించారు. జరిగిన సంఘటన వివరాలను తెలుసుకొని బన్నీకి మనోధైర్యం కల్పించారు. కాగా అవంతి, గంటా గురు శిష్యులుగా రాజకీయవర్గాలు చెప్పుకుంటూ ఉంటాయి. ప్రస్తుతం నడుస్తున్న పరిస్థితుల్లో వీరిద్దరూ కలిసి అల్లు అర్జున్ ను పరామర్శించడానికి వెళ్లడం విశాఖ జిల్లాలో రాజకీయంగా చర్చనీయాంశమైంది.

## డాక్టర్ ఈతలపాక సుజాతను అభినందించిన తెలుగు మహిళలు



**జగదాంబ, డిసెంబర్, 14, ప్రభాతవార్త**

విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని తెలుగు మహిళలు రాష్ట్ర ఎస్సీ మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన శ్రీమతి డా.ఈతలపాక సుజాతను , 55వ వార్డులో వారి స్వగృహమందు కలిసి ఘణంగా సన్మానించారు

## గీతంలో ఎన్.ఎమ్.ఆర్.పై ఎఫ్.డి.పి. ముగింపు



**విశాఖపట్నం, డిసెంబర్, 14, ప్రభాతవార్త**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గల మూర్తి ప్రయోగశాలలో అధునాతన ఎన్.ఎమ్.ఆర్. పరికరాల పై అధ్యాపకులకు, స్థానిక పరిశ్రమల నిపుణులకు నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డవలప్ మెంట్( ఎఫ్.డి.పి)శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. సాధారణ ప్రజలకు బాగా తెలిసిన న్యూక్లియర్ మాగ్నెటిక్ రెసొనెన్స్ (ఎన్.ఎమ్.ఆర్)అప్లికేషన్ అనేది మెడికల్ డయాగ్నసిస్ లో ఉపయోగిస్తున్నారు. ఐతే అత్యంత ఖరీదైన ఈ పరికరం ఆధారంగా ఔషధ పరిశోధనలు, బయోమెడికల్ రంగంలో పరిశోధనలు ఏ విధంగా చేయవచ్చో నిపుణులు అవాగాహన కలిగించారు. నిపుణుడు డాక్టర్ రాజేష్ సోంటీ ప్రోటీన్ల పాత్రను వివరించడంలో ఎన్ఎంఆర్ ఉపయోగాన్ని వివరించారు. అధునాతన ఎన్ఎంఆర్ సాంకేతికతలను ఉపయోగించి మందులలో మలినాలను గుర్తించడంలో దాని అనువర్తనాన్ని కూడా ఆయన వివరించారు.మరో నిపుణుడు డాక్టర్ దినేష్ 1డి, 2డి ఎన్ఎంఆర్ సాంకేతికతలను ఉపయోగించి వివిధ వ్యాధులకు సంబంధించిన సీరమ్ నమూనాలను అధ్యయనం చేయడంలో వాటి ఉపయోగాన్ని వివరించారు. ప్రొఫెసర్ జగదీశ్, ప్రొఫెసర్ జి.వి.ఆర్.శర్మ గీతంలోని మూర్తి ప్రయోగశాలలలో జరుగుతున్న అధ్యయనాలు వివరించారు.గీతం ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై .గౌతమరావు అధ్యాపకులకు సర్టిఫికేట్లను అందజేశారు. మూర్తి ప్రయోగ శాలల ద్వారా దేశం గర్వించతగ్గ పరిశోధనలు చేపట్టాలని సూచించారు.

# లీడర్ ఎడిటర్ రమణ మూర్తిని సత్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**విశాఖపట్నం, డిసెంబర్, 14, ప్రభాతవార్త**

విశాఖ బేస్ గా వెలువడుతున్న లీడర్ దినపత్రిక ఎడిటర్ వివి రమణ మూర్తి ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనంగా సత్కరించారు. సీనియర్ ఎన్ టీ అర్ ను ఇంటర్వ్యూ చేసి, ఆయనతో పరిచయం ఉన్న పది మంది సీనియర్ జర్నలిస్టు లను సత్కరించారు సీఎం. అందులో రమణ మూర్తి ఒకరు. శనివారం విజయవాడ పోరంకి లోని మురళీ రిసార్ట్ లో ఎన్ టీ ఆర్ లిటరేచర్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఎన్ టీ ఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తో కలిసి హాజరైన చంద్రబాబు ఎన్ టీ ఆర్ ను ఇంటర్వ్యూ చేసిన సీనియర్ జర్నలిస్టు ల ఆర్టికల్స్ తో ప్రచురితమైన "తారక రామం" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఎన్ టీ ఆర్ లిటరేచర్ కమిటీ రూపొందించిన ఈ పుస్తకం లో ఎన్ టీ ఆర్ తో రమణ మూర్తి ఉదయం అనుబంధ సంస్థ శివరంజని కోసం ఇంటర్వ్యూ ను ప్రచురించారు. ఈ సందర్భంగా రమణ మూర్తిని సత్కరించిన సీఎం రమణ మూర్తి తో కాసేపు ముచ్చటించారు. లీడర్ ను ఫాలో అవుతున్నానని, బాగా చేస్తున్నారని ప్రశంసించారు. రమణ మూర్తిని ప్రత్యేకంగా పిలచి త్వరలో మళ్ళీ కలుద్దాం అని చెప్పి పంపారు. సీఎం చంద్రబాబు సత్కరించిన వారిలో ఉమర్జీ అనురాధ, ఉడయ వర్ల, నడింపల్లి సీతారామ రాజు, మోహన్ గోటేటి, వినాయక రావ్, గులాం గౌస్, భగీరథ తదితరులు ఉన్నారు. ఎన్ టీ ఆర్ లిటరేచర్ కమిటీ అధ్యక్షులు టీ డీ జనార్ధన్ నేతృత్వం లో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పుర ప్రముఖులు, సినీ, రాజకీయ రంగ ప్రముఖుల హాజరయ్యారు.



## ప్రత్యేక దేవాలయం.. శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం



**విశాఖపట్నం, డిసెంబర్, 14, ప్రభాతవార్త**

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం విశాఖపట్నం లోని బురుజుపేట పరిధిలోకల ప్రసిద్ధ దేవాలయం.ఇక్కడి అమ్మవారు శ్రీకనకమహాలక్ష్మి విశాఖప్రజల గ్రామదేవతగా వెలుగొందుతుంది.

**చరిత్ర :** ఈ దేవాలయానికి సంబంధించి సరియైన చారిత్రక ఆధారాలులేవు. ఒకప్పటి విశాఖను పాలించిన రాజుల కులదేవత, కుటుంబ దేవతగా తెలుస్తుంది. అప్పటి రాజుల కోట బురుజు కలప్రాంతంలోని బురుజుపేటలో కల అమ్మవారు అందరికీ అందుబాటులో కనిపిస్తుంది. స్థానిక కథనం ప్రకారం, 1912 లో శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి విగ్రహం బావి నుండి తీయబడింది. అది రహదారి మధ్య ప్రతిష్ఠించబడి ఉండేది. రహదారిని విస్తరించడానికి విశాఖ మునిసిఫల్ అధికారులు విగ్రహాన్ని తొలగించి మరోచోట ప్రతిష్ఠించారు. అది జరిగిన 1917 సంవత్సరంలో విసాఖలో ప్లేగు వ్యాధి ప్రభలి అనేకమంది చనిపోయారు. ఇది అమ్మవారి విగ్రహాన్ని తొలగించడం వలనే జరిగిందని తలచి మళ్ళీ యధాస్థానానికి చేర్చారు. అప్పటికి వ్యాధి తగ్గుముఖం పట్టడంతో ప్రజలకు అమ్మవారి మీద గురి ఏర్పడటం తరువాత ఆమె మహిమలు కథలుగా విస్తరించడం ద్వారా విశేష ప్రాచుర్యం పొందింది.

విశాఖపట్నంలో బురుజుపేటలో కొలువైన శ్రీకనక మహాలక్ష్మీ ఆలయానికి ఓ ప్రత్యేకత ఉంది. ఇతర ఆలయాల తరహాలో ఈ ఆలయానికి పైకప్పు గానీ, గోపురం గానీ ఉండదు. అంతేకాదు, అమ్మవారికి వామ హస్తం (ఎడమ చేయి) కూడా ఉండదు. ఈ ఆలయంలోని గర్భాలయంలోకి వెళ్లి భక్తులు నేరుగా అమ్మవారికి పూజలు అర్పించవచ్చు.

వరలక్ష్మీ వ్రతం, దసరా పండుగల సమయంలో వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. సాక్షాత్తు కనక మహాలక్ష్మి ఇక్కడ స్వయంభూగా వెలిసిందని భక్తులు నమ్ముతారు. ఒకప్పుడు ఈ ప్రాంతాన్ని ఏలిన విశాఖ రాజుల బురుజులో ఈ ఆలయం ఉండేదని, శత్రువుల దాడి సమయంలో అమ్మవారి విగ్రహాన్ని సమీపంలోని బావిలో పాడేసి రక్షించారని చెబుతారు.బావిలో ఉన్న అమ్మవారు భక్తులకు కలలో ప్రత్యక్షమై.. తనను బావి నుంచి బయటకు తీసి ఎలాంటి పైకప్పు, తలుపులు లేకుండా ప్రతిష్ఠించాలని కోరడం వల్లే ఆలయానికి పైకప్పు నిర్మించలేదని చెబుతారు. మరో కథనం ప్రకారం.. సద్గుణ సంపన్నుడైన ఓ బ్రాహ్మణుడు కాశీకి వెళ్తూ విశాఖ తీరం మీదుగా బురుజుపేటకు చేరుకుంటాడు. అమ్మవారి విగ్రహం ఉన్న బావిలో స్నానమాచరించి సేద తీరుతాడు. ఆ సమయంలో అమ్మవారు ప్రత్యక్షమై.. తాను కలియుగంలో భక్తుల కోర్కెలను తీర్చేందుకు అవతరించానని, తన విగ్రహాన్ని ఆలయంలో ప్రతిష్ఠించాలని కోరుతుంది. అయితే, ఆ బ్రాహ్మణుడు తాను కాశీకి వెళ్తున్నానని, మన్నించాలని ప్రాదేయపడతాడు. ఆగ్రహానికి గురైన అమ్మవారు తన వామ హస్తంలోని పరిగ అనే ఆయుధంతో బ్రాహ్మణుడిని సంహరించేందుకు సిద్ధమవుతుంది. దీంతో బ్రాహ్మణుడు శివుడిని ప్రార్థిస్తాడు. శివుడు విషయాన్ని గ్రహించి.. అమ్మవారి వామ హస్తాన్ని మోచేతి పైవరకు ఖండిచి, శాంతిపజేస్తాడు. కనక మహాలక్ష్మీగా భక్తులను అనుగ్రహించాలని ఆదేశిస్తాడు. అందుకే, ఈ ఆలయంలో అమ్మవారికి వామహస్తం ఉండదు



### ఆరిలోవలో యథేచ్ఛగా..

# రేషన్ బియ్యం రవాణా

### రెచ్చిపోతున్న చౌక బియ్యం మాఫియా

### రాత్రి వేళల్లో మినీ వ్యాన్లు, ఆటో ట్రాలీలలో రహస్యంగా తరలింపు

**ఆరిలోవ, డిసెంబర్, 11, ప్రభాతవార్త**

పేద ప్రజలు అవసరాల కోసం ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ బియ్యం వేల క్వింటాళ్లు ప్రతి నెల పక్కదారి పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదల కోసం రేషన్ బియ్యం సరఫరా చేస్తుంది. కానీ వారికి చేరవలసిన రేషన్ బియ్యం కొందరు వారి స్వార్థం కోసం పక్కదారి పట్టిస్తూ ప్రభుత్వానికి తూట్లు పొడుస్తున్నారు. ముఖ్యంగా ఆరిలో వలో మరింతగా చౌక బియ్యం మాఫియా రెచ్చిపోతున్నారు. చాలా కాలంగా ఈ వ్యవహారంలో ప్రతి నెల టన్నులు కొలది బియ్యాన్ని మిల్లులకు తరలించి యదేచ్ఛగా రవాణా చేస్తూ లక్షల రూపాయలు అర్జిస్తున్నారు. ఆరిలోవ కాలనీ, ఆరిలోవ






ఎస్.కె.ఎం.ఎల్ నగర్, డైరీ ఫారం, ఆదర్శనగర్, బాలాజీ నగర్, జై భీమ్ నగర్ తో పాటు ముఖ్యమైన ప్రాంతాలలో దర్జాగా రాత్రి సమయాల్లో మినీ వ్యాన్లు ఆటో ట్రాలీలలో రహస్యంగా తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్నా చౌక బియ్యం అక్రమ రవాణా పై పౌరసరఫరా రెవిన్యూ అధికారులు మాత్రం నామమాత్రపు దాడులతో సరిపెడుతున్నారు. అయితే ఈ వ్యవహారంలో ఎంవిపి లాసెస్ కాలనీకి చెందిన ఓ వ్యక్తి ఈ చౌక బియ్యం మాఫియాని సాగిస్తున్నట్లు సమాచారం. రాత్రి వేళల్లో రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడ్డ వాహనాలను పిడిఎస్ రైస్ బ్యాగులను దర్జాగా బయటకు తీసుకువచ్చి యధావిధిగా తన వ్యాపారం సాగిస్తున్నట్లు తెలుస్తుంది. మొత్తానికి రేషన్ అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుందని అనడంలో సందేహమే లేదని చెప్పవచ్చు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం 15 డిసెంబర్ 2024




## అల్లు అర్జున్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే గంట, మాజీ ఎమ్మెల్యే అవంతి

వివరాలు 6లో..





### సాగునీటి సంఘ సభ్యులు రిజర్వాయర్లు, చెరువుల

# అభివృద్ధికి కృషి చేయాలి

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం డిసెంబర్, 14, ప్రభాతవార్త**

ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా సాగు నీటి సంఘాల ఎన్నికలు జరిగాయి. అనకాపల్లి జిల్లాలోని నర్సీపట్నం నియోజకవర్గంలో కూడా ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 365 మంది సభ్యులు ఏకగ్రీవంగా గెలుపొందారు. ముఖ్యంగా తాండవ రిజర్వాయర్ మేజర్ ప్రాజెక్టుకు సంబంధించి 13 సెగ్మెంట్లలో 153 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నర్సీపట్నం పరిధిలోని రావణపల్లితో పాటు 36 నీటి సంఘాలలో 212 మంది కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గెలుపొందిన సభ్యులు స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు వారిని స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు అభినందించారు. ఈ సందర్భంగా స్పీకర్ గారు మాట్లాడుతూ, కొత్తగా ఎన్నికైన సభ్యులు రిజర్వాయర్లు, చెరువుల గేట్ల మరమ్మతులు, లైనింగ్ పనులు, ఆనకట్టల అభివృద్ధి వంటి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ద్వారా మంజూరు చేయించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ శాఖ, చెరువుల విషయంలో నిర్లక్ష్యం వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్పీకర్ గారు అన్నారు. ఈ స్ఫూర్తితో పార్టీ నాయకులు, కార్యకర్తలు పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం

### జిల్లా కోర్టు ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగేశ్వరరావు



**విశాఖపట్నం, డిసెంబర్, 14, ప్రభాతవార్త**

దేశ అత్యున్నత న్యాయ స్థానం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న లోక్ అదాలత్ ల ద్వారా బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని, ఇలాంటి వేదికలను కక్షిదారులు తప్పక సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోర్టు ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి, నాల్గో అదనపు అండ్ సెషన్స్ జడ్జి ఎం. నాగేశ్వరరావు పేర్కొన్నారు. బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిత్యం పని చేస్తోందని గుర్తు చేశారు. జాతీయ లోక్ అదాలత్ ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవాసదన్ వద్ద శనివారం ఉదయం జరిగింది. జిల్లా కోర్టు ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలన్నదే న్యాయ వ్యవస్థ అంతిమ లక్ష్యమని, ఆ దిశగా న్యాయమూర్తులు సేవలందిస్తున్నారని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బాధితులకు అండగా నిలుస్తూ న్యాయ సహాయం అందిస్తోందని గుర్తు చేశారు. లోక్ అదాలత్ లాంటి వేదికల్లో పౌర శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి పరిధిలోని రాజీకాగలిగిన కేసులు, మోటారు ప్రమాదాల కేసులు, రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు పరిష్కారానికి వస్తాయన్నారు. ప్రభుత్వ సంస్థలు, బీమా కంపెనీలు, బ్యాంకులు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు, కక్షిదారులు ఇలాంటి వేదికలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా హితవు పలికారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.వి. శేషమ్మ, ,శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ జి. వల్లభ నాయుడు, ఫ్యామిలీ కోర్టు జడ్జి కె. రాధారత్నం, బార్ అసోసియేషన్ కార్యదర్శి డి. నరేష్ కుమార్, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రతి ఒక్కరూ ఇంధన వనరులను

# పొదుపు చేయాలి

### పృథ్వీతేజ్ ఇమ్మడి ఐఏఎస్, సీఎండీ, ఏపీఈపీడీసీఎల్



వివరాలు 6లో..

### ప్రశాంతంగా సాగునీటి సంఘాల..

# ఎన్నికలు నిర్వహణ

### రికార్డ్ స్థాయిలో 281 సంఘాలు ఏకగ్రీవం



**అనకాపల్లి, డిసెంబర్, 14, ప్రభాతవార్త**

జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలో మొత్తం 300 సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించగా వీటిలో 281 ఏకగ్రీవం కావడం విశేషం. జిల్లాలో గల తాండవ రిజర్వాయర్ పరిధిలో 16 సంఘాలకు, రైవాడ, కోనాం, పెద్దేరు మధ్యతరహా ప్రాజెక్టు పరిధిలో 28 సంఘాలకు, చిన్న తరహా ఆయకట్టు సంఘాలు 256 కలిపి మొత్తం 300 సంఘాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా ఎనిమిది సంఘాలకు మాత్రమే ఎన్నికలు నిర్వహించారు. వివిధ కారణాల వలన 11 సంఘాల ఎన్నికలు వాయిదా వేశారు. నీటి సంఘాల ఎన్నికలను కూటమి నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. తెలుగు దేశం, జనసేన, బీజేపీ పార్టీలు ఐక్యతగా అభ్యర్థుల ఎంపిక చేయడంతో 281 సంఘాలు ఏకగ్రీవం అయ్యాయి. దీనికి తోడు ప్రధాన ప్రతిపక్షం అయిన వైసీపీ ఈ ఎన్నికల బరిలో లేకపోవడంతో ఎన్నికలు ప్రశాంతంగా, ఏకగ్రీవంగా జరిగాయి.



### ప్రత్యేక దేవాలయం.. శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం

వివరాలు 6లో..

### గీతంలో ఎన్.ఎమ్.ఆర్.పై

# ఎఫ్.డి.పి. ముగింపు



వివరాలు 6లో..

# రోడ్డు ప్రమాదంలో మైనర్ బాలుడు మృతి



### మరో బాలుడికి తీవ్ర గాయాలు..

**ఎలమంచిలి, డిసెంబర్, 14, ప్రభాతవార్త**

మండలంలోని లైన్ కొత్తూరు గ్రామం వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రేవు పోలవరం గ్రామానికి చెందిన డి దుర్గాప్రసాద్ (14) మైనర్ బాలుడు మృతిచెందగా ఏ ప్రవీణ్ (17) తీవ్రంగా గాయపడ్డాడు. అందిన సమాచారం ప్రకారం దుర్గాప్రసాద్ ఎలమంచిలి నుండి తుని వైపు వెళ్తుండగా లైన్ కొత్తూరు వద్ద తుని వైపు నుండి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొండంతో దుర్గాప్రసాద్ తీవ్ర గాయాలు అవ్వగా స్థానికులు ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించగా ప్రభుత్వ వైద్యులు పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన ప్రవీణ్ కు ప్రథమ చికిత్స అందించి అత్యవసర చికిత్స కోసం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. మైనర్ బాలులు ఇద్దరు ఎలమంచిలి పుష్ప సినిమాకి రేవు పోలవరం గ్రామం నుండి వచ్చినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



దుర్గాప్రసాద్



రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రవీణ్

### ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ లో

# విజయవంతమైన ఐవిఎఫ్

## - సెకండరీ ఇన్ఫెర్టిలిటీతో పోరాడుతున్న 39 ఏళ్ల మహిళ

**విశాఖపట్నం, డిసెంబర్, 14, ప్రభాతవార్త**

నగరంలోని ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్‌లో విజయవంతంగా ఐవిఎఫ్ చికిత్స పూర్తి చేసుకొని మాతృత్వాన్ని పొందినట్టు ఆ సెంటర్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ పాల కీర్తి తెలిపారు. ఆమె కి ఇన్ఫెర్టిలిటీ తో బాధపడుతూ రెండు సార్లు ఐవిఎఫ్ కూడా ఫలించక ఆమె భర్త తో కలసి వైజాగ్‌లోని ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్‌లో చికిత్స కోసం వచ్చిందన్నారు. మరొక కేంద్రంలో రెండు విఫలమైన ఐవిఎఫ్ సైకిల్స్ తో సహా అనేక సవాళ్లను ఎదుర్కొన్న తర్వాత, ఈ జంట ఫెర్టీ9 బృందం యొక్క నైపుణ్యం మరియు అంకితభావంతో కూడిన చికిత్స కారణంగా మాతృత్వపు ప్రయాణంలో సంతోషకరమైన మలుపును తీసుకుందన్నారు. ఈ జంటలోని మహిళ పరిస్థితి ముఖ్యంగా సవాలుగా నిలిచిందని, ఆమెలో అండాల సరఫరా చాలా తక్కువగా ఉంది, ఇది ఆమెకు గర్భం దాల్చడం కష్టతరం చేసింది. పరీక్షల్లో ఆమె అండాల నిల్వలు దాదాపుగా క్షీణించాయని తేలింది, ఆమె ఏఎంహెచ్ స్థాయి (యాంటీ-ముల్లేరియన్ హార్మోన్ - అండాల నిల్వల కొలత) కేవలం 0.3 వద్ద ఉంది, మరియు అల్ట్రాసౌండ్ వెల్లడించే దాని ప్రకారం స్టిమ్యులేషన్ కోసం నాలుగు అండాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి (యాంట్రాల్ ఫోలికల్ కౌంట్). ఇన్ని సవాళ్లు వున్నప్పటికి, ఆ దంపతులు ఆశలు వదులుకోలేదు, దృఢ సంకల్పంతో తమ ప్రయాణం కొనసాగించారు. వైజాగ్‌లోని ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ వద్ద , ఈ జంట ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ పాల కీర్తి యొక్క వద్ద నైపుణ్యంతో కూడిన చికిత్సను పొందారని చెప్పారు. వీరి కోసం వ్యక్తిగతీకరించిన చికిత్స ప్రణాళిక రూపొందించబడింది మరియు దంపతుల స్వంత అండాలు మరియు వీర్య కణాలను ఉపయోగించి కొత్త ఐవిఎఫ్ సైకిల్ ప్రారంభించబడింది. పలు ప్రతికూలతలు ఉన్నప్పటికీ, రెండు అధిక-నాణ్యత కలిగిన బ్లాస్టోసిస్ట్‌లు సృష్టించబడ్డాయి మరియు స్త్రీ యొక్క గర్భాశయానికి జాగ్రత్తగా బదిలీ చేయబడ్డాయి. బలమైన బీటా హెచ్ సి జి లెవెల్ 720తో గర్భం నిర్ధారించబడింది. నెలల తరబడి ప్రత్యేక పర్యవేక్షణ మరియు సంరక్షణ తర్వాత, మహిళ ఆరోగ్యకరమైన బిడ్డను ఆ మహిళ ప్రసవించింది, వారి సవాలు తో కూడిన ప్రయాణాన్ని ముగించి, సంతోషకరమైన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. "సెకండరీ ఇన్‌ఫెర్టిలిటీ అంటే గర్భం దాల్చలేకపోవటం లేదా ఇంతకు ముందు బిడ్డ పుట్టిన తర్వాత మరల గర్భం దాల్చలేకపోవడం" అని డాక్టర్ పాల కీర్తి వివరించారు. "మొదటిసారి తల్లిదండ్రులు కాకపోవటాన్నే చాలా మంది ప్రజలు వంధ్యత్వపు సమస్యగా భావిస్తారు, సెకండరీ వంధ్యత్వం చాలా సాధారణం కానీ తరచుగా పట్టించుకోరు. ఇది వయసు మీద పడటం, తక్కువ సంఖ్యలో అండాలు ఉండటం, మునుపటి గర్భధారణ వల్ల సమస్యలు లేదా ఇతర ఆరోగ్య సమస్యల వంటి అనేక కారణాల వల్ల సంభవించవచ్చు. ఈ జంటలు ఇంతకు ముందు బిడ్డను కలిగి ఉన్నప్పటికీ, వారు తమ కుటుంబాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మానసిక మరియు శారీరక సవాళ్లను ఎదుర్కోవచ్చు" అని అన్నారు.

### హిందుస్థాన్ షిప్ యార్డ్ సౌజన్యంతో

### నేడు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి

# ఉచిత కంటి వైద్య శిబిరం

**మధురవాడ, డిసెంబర్, 14, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర జిల్లాల్లో నాణ్య మై న కంటి వైద్య సేవల్లో పేరుగాంచిన శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్, నాయుడుతోట విశాఖపట్నం, రేపు ఆదివారం 15 డిసెంబర్ ,2024 విజయనగరం జిల్లా మెంటాడ మండలం పెదమేడపల్లి గ్రామ సచివాలయము వద్ద ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహిస్తున్నామని ఆసుపత్రి డి జి ఎం (PR) కే బంగార్రాజు ఒక ప్రకటనలో తెలిపారు. హిందుస్థాన్ షిప్ యార్డ్ సామజిక బాధ్యత కార్యక్రమము లో భాగముగా ఈ ఉచిత కంటి వైద్య శిభిరాన్ని కామోడోరె రాకేష్ ప్రసాద్ , డైరెక్టర్ (కార్పొరేట్ ప్లానింగ్ %డ% పర్సనల్ ) ప్రారంభిస్తారు . ఈ కార్యక్రమము లో ఆసుపత్రి జనరల్ మేనేజర్ కే రాధాకృష్ణన్ , వి . రమేష్ కుమార్ డి జి ఎం , షిప్ యార్డ్ అధికారులు శ్రీనివాస రావు , జి ఎం & చైర్మన్ (సిస్పార్ ) బేగ్ , కంపెనీ సెక్రటరీ పాల్గొంటారు . ఈ పరిసర గ్రామస్థులు వారి ఎన్టీఆర్ వైద్యసేవ మరియు ఆధార్ గుర్తింపు కార్డు ను తీసుకొని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం . ఈ వైద్య శిభిరం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించ బడుతుంది.

## పాఠశాల విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం




**మధురవాడ, డిసెంబర్, 14, ప్రభాతవార్త**

బెస్ట్ ఫ్రెండ్స్ మెడికల్ ట్రస్ట్ మరియు బెస్ట్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ కృష్ణరాజుంపేట భీమిలి మండలం విశాఖ జిల్లా ప్రపంచ ఆరోగ్య రక్షణ దినము సందర్బంగా ట్రస్ట్ ఫౌండర్ ప్రెసిడెంట్ పి సూరి బాబు ట్రస్ట్ వైద్యాధికారి సామాజిక వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబుల ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఎం పి యు పి స్కూల్ హెచ్ఎం జి సత్యనారాయణ కృష్ణంరాజుపేట సహకారం తో మరియు జెడ్ పి హెచ్ స్కూల్ ఐ పద్మజా గారి సహకారంతో మజ్జి వలస విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం అయినది. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ చలికాలంలో వచ్చే వివిధ వ్యాధులైన వైరల్ జ్వరాలు టైఫైడు ,మలేరియా, డయోరియా, డెంగ్యూ, బ్రాంకైటిస్, ఆస్తమా, జలుబు, దగ్గు, వాటిపై అవగాహన ఏర్పరిచి వచ్చిన వెంటనే వైద్యుని సంప్రదించాలని తెలిపారు, ఇందులో భీమిలి జెడ్పిటిసి ఈ వెంకటప్పడు , ట్రస్ట్ మెడికల్ సెంటర్లో శిక్షణ పొందుతున్న భీమిలి కాలేజీ ఎమ్మెల్టి విద్యార్థులు, కాలేజీ ప్రిన్సిపల్ డి దుర్గాప్రసాద్ బి హనుమంతరావు, అరుణ, మరియు ట్రస్ట్ సభ్యులు టీవీ రమణ, జి బాబురావు, సంతోష్, వెంకట్రావు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ భీమిలి పట్నం శిక్షణ పొందుతున్న ఎం ఎల్ టి శిక్షణ పొందుతున్న విద్యార్థులు, పాల్గొన్నారు

## గొట్టిపల్లి ఉన్నత పాఠశాలను

# సందర్శించిన డిఈవో



**ఆనందపురం, డిసెంబర్, 14, ప్రభాతవార్త**

జిల్లా విద్యా శాఖాధికారి (డి ఈఓ) ఎన్. ప్రేమ్ కుమార్ శనివారం గొట్టిపల్లి ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్బంగా పదవ తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడానికి ప్రభుత్వ జారీ చేసిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా పాఠశాలలో అమలు జరుగుతున్న విధానాలను పరిశీలించారు. శత శాతం ఫలితాలను సాదించాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. పదో తరగతి సాంఘిక శాస్త్రంలో పలు పాఠ్యాంశాలపై విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. పాఠశాల రికార్డులను పరిశీలించి సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్దులు ఉత్తమ ఫలితాలు సాదించేటట్టు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం బంటు అప్పారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాలుగు నీటి వినియోగదారుల

# సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

### కూటమి మద్దతుదారులను వరించిన పదవులు



**ఆనందపురం, డిసెంబర్, 14, ప్రభాతవార్త**

ఆనందపురం మండలంలో వివిధ గ్రామాలలో శనివారం నిర్వహించిన నాలుగు నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమై ప్రశాంతంగా ముగిసినట్టు అధికారులు ప్రకటించారు. ఈ ఎన్నికలలో కూటమి పార్టీలు బలపరిచిన వారే విజయ దుందుభి మోగించారు. మండలంలోని గంభీరం రిజర్వాయర్ ఛానల్, సొంట్యాం పెద్ద చెరువు, గుడిలోవ చానల్, కుసులవాడ పల్లిచెరువుల నీటి వినియోగ దారుల సంఘాలకు ఎన్నికలు జరగగా రైతులు సమిష్టిగా తమ నాయకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొదట ఆయకట్టు రైతులు ప్రతి సంఘానికి ఆరుగురు సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం అందులో ఒకరిని అధ్యక్షుడుగా, మరొకరిని ఉపాధ్యక్షుడుగా సభ్యులు ఎన్నుకున్నారు. గుడిలోవ చానల్ సంఘం అధ్యక్షుడిగా కర్రోతు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా ముదిలి చిన్నయ్య పాత్రుడు, సభ్యులగా బూర్లే గణపతి రావు, కొలుసు శ్రీను, పేడ్డ రామకృష్ణ ఎన్నికయ్యారు. అలాగే సొంట్యాం పెద్ద చెరువు సంఘం అధ్యక్షుడిగా కోరుకొండ అప్పారావు, ఉపాధ్యక్షురాలుగా కోరుకొండ సన్యాసమ్మ, సభ్యులుగా నీలి లక్ష్మి, పిల్లా నర్సి బాబు, కోరుకొండ రమణ, కోరుకొండ వెంకట రావు ఎన్నికయ్యారు. అలాగే కుసులువాడ పల్లి చెరువు సంఘం అధ్యక్షుడిగా రేగాని జగ్గు నాయుడు, ఉపాధ్యక్షుడిగా వెన్ని సత్యారావు, సభ్యులగా సారికి అప్పలనారాయణ, బండారు శ్రీనివాస్, పడాల సంతోష్, పడాల అప్పలనాయుడులు ఎన్నికయ్యారు. అలాగే గంభీరం రిజర్వాయర్ కాలువ సంఘం చైర్మన్ గా తెడ్లాపు వెంకట అప్పారావు, వైస్ చైర్మన్ గా రమణ, మరో నలుగురు సభ్యులు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు వారికి ఎన్నికల పత్రాలను అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు.

## సీతంలో ఘనంగా ఎనర్జీ కన్సర్వేషన్ డే




**మాధవదార, డిసెంబర్, 14, ప్రభాతవార్త**

సీతంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎనర్జీ కన్సర్వేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా సీతం ఈఈఈ విద్యార్థులు మూడు గ్రూపులుగా ఏర్పడి ఎనర్జీ వినియోగం ఎలా తగ్గించాలి మరియు ఎనర్జీ సోర్సెస్ మరియు ఇంధనం ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం, సోలార్, విండ్ , టైడల్ ఎనర్జీ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి వాటిని వినియోగించడం ద్వారా ఎలా కాలుష్యం తగ్గించవచ్చు మరియు పవర్ బిల్ తగ్గించాడికి చేయవలసిన పనులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇఇఇ విభాగాదిపతి మరియు డీన్ డా వై.నారేంద్రకుమార్ మాట్లాడుతూ ఎనర్జీ కన్సర్వేషన్ డే ప్రాముఖ్యతను పిల్లలకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో సీతం ఎనర్జీ క్లబ్ కో ఆర్డినేటర్ టి.వెంకటేష్ మరియు ఇఇఇ చివరి సంవత్సరాని కి చెందిన తేజ,హర్ష వర్ధన్, కలింగా, వెంకట రమణ, మూడవ సంవత్సరానికి చెందిన తేజస్వి,ధనలక్ష్మి,సౌజన్య,సాయి,హారతి,సమీరా ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు, ప్రిన్సిపాల్ డా డి..వి రామమూర్తి మరియు ఈఈఈ అధ్యాపకులు మరియు విద్యార్దులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల సామూహిక ఉచిత వివాహాలు



**విశాఖపట్నం, డిసెంబర్, 14, ప్రభాతవార్త**

విశాఖ పాత నగరం వుడ్ యార్డ్ స్ట్రీట్ గల శ్రీ వాసవీ కళ్యాణమండప సంఘం వారి అధ్వర్యంలో రానున్న ఫిబ్రవరి నెల 22న ఉచిత సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నట్లు కళ్యాణ మండప సంఘం అధ్యక్ష, కార్యదర్శులు విన్నకోట రామమూర్తి, కందుల మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. సామూహిక ఉచిత వివాహములకు సంబందించిన గోడపత్రిక, కరపత్రికలను శుక్రవారం ఉదయం వాసవి కళ్యాణ మండపం లో ఉచిత వివాహాల నిర్వహణ కమిటీ చైర్మెన్ కందుల మధుబాబు ఆధ్వర్యంలో విడుదల జేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉచిత సామూహిక వివాహాల్లో రాష్ట్రంలో ఏ ప్రాంతంలో నివశిస్తున్నవారై ననూ నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాల్లో యువతీ యువకులుకు వారి కుటుంబాల్లో పెద్దల అభీష్టం మేరకు ఈ సామూహిక వివాహాలు జరుపుతామన్నారు. తమ అధ్వర్యంలో గల కళ్యాణ మండపంలో నామమాత్ర రుసుం తీసుకుని వివాహాది శుభకార్యాలకు అద్దెకు ఇవ్వడమే కాకుండా నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాల్లో యువతీ యువకులకు సాంప్రదాయబద్దంగా పెళ్ళిళ్ళు జరిపిస్తున్నా మని తెలిపారు. వధూవరుల తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని వారికి చేయూతనివ్వాలనే వుద్దేశ్యంతో శ్రీ వాసవి సామూ హిక ఉచిత వివాహ నిర్వహణ పథకం ద్వారా ఉచిత సామూహిక వివాహాలు గత 24 సంవత్సరాలనుండి నిర్వహిస్తున్నామని సామూహిక వివాహాల నిర్వహణా కమిటీ చైర్మెన్ శ్రీ కందుల మధుబాబు తెలిపారు. పెళ్లి సమయంలో అయ్యే ప్రతీ ఖర్చు ం పెళ్లి కుమారుడు, పెళ్లి కూతురుని చేసిన దగ్గర నుండీ మంగళసూత్రాలు, బాసికాలు, కంకణం, వుంగరం, వధువు కాలికి మట్టెలు, కళ్యాణమండపం ఖర్చు, పురోహితుని ఖర్చు, మంగళ వాయిద్యాలు, వివాహ సమయాన బంధుమిత్రుల భోజన ఖర్చు, అమ్మాయిని అత్తవారింటికి పంపించే సమయంలో సాంప్రదా యబద్దంగా ఇచ్చే సారె, వధూవరులిద్దరూ కలిసి జీవించడానికవసరమయ్యే నిత్యావసర వస్తు సామగ్రి ఖర్చు ం మొత్తం సంఘ సభ్యులు, దాతలు నుంచి విరాళాల రూపంలో సేకరించి ఈ వివాహములు జరిపిస్తామన్నారు. కార్యకరమంలో సంఘ గౌరవ అధ్యక్షులు మామిడి వీరభద్రరావు, కోశాధికారి యలమర్తి గణేష్ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు విశాఖపట్టణం వన్ టౌన్ ప్రాంతంలో వుడ్ యార్డ్ స్ట్రీట్ లో గల శ్రీ వాసవి కళ్యాణమండప సంఘం ఆఫీసులో 9296652047 స్వయంగా గాని సామూహిక వివాహాల నిర్వహణా కమిటి చైర్మెన్ కందుల మధుబాబు 8074131406 సంప్రదించాలని కోరారు.

## ఇంటర్నేషనల్ జెమోలాజికల్ ఇన్స్టిట్యూట్ ఐపీఓ కి ప్రతిపాదన

**ఆరిలోవ, డిసెంబర్, 14, ప్రభాతవార్త**

ఇంటర్నేషనల్ జెమ్మోలాజికల్ ఇన్స్టిట్యూట్ (ఇండియా) ("ఐ జి ఐ" లేదా "ది కంపెనీ"), ఈక్విటీ షేర్ల యొక్క ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌కు సంబంధించి తన బిడ్/ఆఫర్‌ను డిసెంబర్ 13, 2024 శుక్రవారం నాడు తెలిపారు . ఈక్విటీ షేర్ల మొత్తం ఆఫర్ పరిమాణం (ఒక్కొక్కటి రూ. 2 ముఖ విలువ) రూ. 42,250 మిలియన్ల %ళి%రూ. 4,225 కోట్లు%రి% ఒక తాజా ఇష్యుతో కలిపి రూ. 14,750 మిలియన్ల %ళి%రూ. 1,475 కోట్లు%రి% మరియు ఈక్విటీ షేర్ల అమ్మకానికి ఆఫర్ మొత్తం రూ. 27,500 మిలియన్ల %ళి%రూ. 2,750 కోట్లు%రి%. ("మొత్తం ఆఫర్ పరిమాణం"). ఇష్యు ప్రైస్ బ్యాండ్ రూ. ఒక్కో ఈక్విటీ షేర్‌కు 397 నుంచి రూ.417. ("ది ప్రైస్ బ్యాండ్"). ప్రైస్ బ్యాండ్‌లో రూ. తగ్గింపు ఉంటుంది. 39.7 %-% రూ. ఎంప్లాయీ రిజర్వేషన్ పోర్షన్ ("ఉద్యోగుల రిజర్వేషన్ పోర్షన్ డిస్కౌంట్")లో వేలం వేసిన అర్హులైన ఉద్యోగులకు ఒక్కో ఈక్విటీ షేర్‌కు 41.7 ఆఫర్ చేయబడుతోంది. కనీసం 35 ఈక్విటీ షేర్‌ల కోసం మరియు ఆ తర్వాత 35 ఈక్విటీ షేర్ల గుణిజాలలో బిడ్‌లు వేయవచ్చు. ("బిడ్ లాట్").కంపెనీ నికర ఆదాయాన్ని కింది వస్తువులకు నిధులు సమకూర్చేందుకు ఉపయోగించాలని ప్రతిపాదిస్తోంది

## విశాఖలో

# ఎన్టిఆర్ వజ్రోత్సవ వేడుకలు

### ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్

### విశాఖ జిల్లా కో-ఆర్డినేటర్ గా పూతి వెంకట రెడ్డి



**విశాఖపట్నం, (డాబాగార్డెన్స్) డిసెంబర్, 14, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ఎన్టీఆర్ వజ్రోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ఫిలిం సాంబార్స్ ఆఫ్ కామర్స్ మెంబర్స్ జ్యోతి ప్రజ్వలనతో మొదలుపెట్టి విశ్వ విఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ విశాఖ జిల్లా కోఆర్డినేటర్ గా పూతి వెంకటరెడ్డికి బాధ్యతలు అప్పగించి, ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఫిలిం ఛాంబర్ కార్యవర్గ సభ్యులు ఆయనకు సన్మానం చేశారు, ఈ సందర్భంగా కో -ఆర్డినేటర్, పూతి వెంకటరెడ్డి మాట్లాడుతూ మద్రాసులో తెలుగు సినిమా పరిశ్రమ ఉన్న తొలినాళ్లలో నందమూరి తారక రామారావు, మనదేశం సినిమాలో ఒక చిన్న బ్రిటిష్ పోలీసు పాత్ర తో నటుడిగా, తెలుగు సినీ రంగప్రవేశం చేసి, ఆ తర్వాత తన నటనా ప్రతిభతో ఎన్నో రకాల పాత్రలు పోషించి, ఆ పాత్రలు ఆయన తప్ప వేరే ఎవ్వరూ పోషించలేరు అని నిరూపించుకొని, తెలుగు ప్రేక్షకుల గుండెల్లో గూడు కట్టుకొని, తెలుగు చిత్రపరిశ్రమ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆయన మనదేశం సినిమాతో సినీ అరంగ్రేటం చేసి 75 సంవత్సరాలు దాటిన సందర్భంగా అలాంటి మహానుభావుని గొప్పతనాన్ని స్మరించుకొనుటకు "ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టి. డి.జనార్దన్" పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, అధ్యక్షుడు, ఏ.యం రత్నం,ప్రధాన కార్యదర్శి, జె.వి.మోహన్ గౌడ్ మరియు కమిటీ సభ్యుల ఆదేశాల మేరకు రాష్ట్రంలో జిల్లాల వారీగా కోఆర్డినేటర్ ఆధ్యర్యంలో ఎన్టీఆర్ 75 ఏళ్ల సినీ వజ్రోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ఇదే రోజున ఆయన పైన విశాఖపట్నం భాద్యతలు "ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్" తన పైన నమ్మకంతో విశాఖ జిల్లా కో-ఆర్డినేటర్ గా ఫిల్మ్ ఛాంబర్ లో తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర ఫిల్మ్ ఛాంబర్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. తన పైన ఉన్న ఈ అపర మైన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సినీ పరిశ్రమకు తన వంతు సేవలు అందిస్తానని, సినీ పరిశ్రమల్లో కష్టాలు ఎదుర్కొనే వారికి తనదైన శైలిలో, అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ పెద్దలు, అధ్యక్షులు, ఎ.యం.రత్నం, కార్యదర్శి జె.వి.మోహన్ గౌడ్ ఆదేశాలు మేరకు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ జర్నలిస్టు సంఘం కార్యదర్శి, గంట్ల శ్రీనుబాబు,ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి,జి. శ్రీనివాసరావు, ఏపీ బి జె ఏ అధ్యక్షుడు, ఈరోతి ఈశ్వరరావు, ఎన్ యస్.మూర్తి రాష్ట్రా సంయుక్త కార్యదర్శి, ఎండీ.భాష, ఉపాధ్యక్షులు, సత్యనారాయణ రాజు, అల్లూరి జిల్లా కో- ఆర్డినేటర్,శ్రీనివాస్, అనకాపల్లి కో -ఆర్డినేటర్, పీ.వీ. మూర్తి,శ్రీకాకుళం, డా.పూతి వెంకట్ రెడ్డి, సింగర్,డబ్బింగ్ ఆర్టిస్ట్, నటుడు, జర్నలిస్ట్,ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ నిర్మాతల మండలి సభ్యులు విశాఖపట్నం కో ఆర్డినేటర్ గా,యమ్.కృష్ణ కిషోర్ తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (ఆంధ్రప్రదేశ్) ఉపాధ్యక్షుడు,కోరియోగ్రాఫర్,సీనియర్ జర్నలిస్ట్, సీనియర్ దర్శకులు, యన్ ఏ డి వెంకటేష్, నటుడు, దర్శకుడు, బోనెల రవి, ఫైట్ మాస్టర్ జానీ నటుడు కాస్ట్యూమ్ డిజైనర్ రమేష్ యాదవ్ తెలుగు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ కార్యనిర్వాక కార్యదర్శి జర్నలిస్ట్ వై. రాజశేఖర్ జి . విజయలక్ష్మి, జి. సౌమ్య, సాయి సంతోష్, సీనియర్ జర్నలిస్ట్, వెంకటరమణ, నటి నటులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో ఏకగ్రీవంగా

## నీటి సంఘాల అధ్యక్షుల ఎన్నికలు



**పద్మనాభం, డిసెంబర్, 14, ప్రభాతవార్త**







రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇరిగేషన్ శాఖ అధికారులు మండలంలో పలు గ్రామాలలో శనివారం నిర్వహించిన నీటి సంఘాల ఎన్నకలు ఏకగ్రీవమయ్యాయి. దీంతో ఎన్నికల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే మద్దిగ్రామ రాజు వెంకటపతి రాజు చెరువు అధ్యక్షుడు గా నల్లి వెంకట గోవర్ధన గిరి, కోరాడ కృష్ణంరాజు చెరువు అధ్యక్షుడుగా గెద్ద ఎర్రినాయుడు, పొట్నూరు నూకాంబిక చెరువు అధ్యక్షురాలుగా గులమజ్జి మామ్మ, పాండ్రంగి దివాన్జీ కాలువ అధ్యక్షుడుగా ఆర్.ఎస్.రవిబాబు, ఇదే గ్రామ కాటమయ్య చెరువు అధ్యక్షుడుగా ఎన్ని అప్పలరాజు, పెంటగ్రామ గుండం చెరువు అధ్యక్షుడుగా కరిమిరెడ్డి అప్పలనాయుడు, గందవరం కర్రివాని చెరువు అధ్యక్షుడుగా కె.గుమ్ముడు, ఇదేగ్రామ నర్శింగరాజు చెరువు అధ్యక్షుడుగా కొట్యాడ అమ్మతల్లిలతో పాటు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని మాజీ ఎమ్మెల్యే అప్పలనర్సింహరాజు , టీడీపీ అధ్యక్షుడు కె.రమణ,మాజీ జెడ్పీటీసీ దామోదరరావు అభినందించారు.

## విశాఖ ఉక్కు కర్మాగారం ఉద్యోగుల వేతనాలు ఇప్పించండి

### మాజీ ఎంపి జీవీఎల్ కి కేఎన్ఆర్ వినతి

**గాజువాక, డిసెంబర్, 14, ప్రభాతవార్త**



విజయవాడ నుండి విశాఖపట్నం వచ్చిన బిజేపి మాజీ ఎంపి జాతీయ స్థాయి నాయకులు జీవీఎల్ నరసింహారావుకి బిజేపి శ్రేణులు శనివారం ఘణంగా స్వాగతం పలికారు. అనంతరం గాజువాక నుండి వెల్లిన కరణంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం ఉద్యోగులకు గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వలేదన్న విషయాన్ని జీవీఎల్ నరసింహారావు దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. సానుకూలంగా స్పందించిన జీవీఎల్ కేంద్ర మంత్రులు మరియు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు నాగేశ్వరరావు యువశ్రీ వలిరెడ్డి శ్రీనువాస్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ పొదుపును అంతా పాటించాలి



అనకాపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

విద్యుత్ పొదుపును అంతా పాటించాలని ఈపీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ ఆదేశాలు మేరకు అనకాపల్లి జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీరు వారి ఆధ్వర్యంలో శనివారం సుంకరబట్ట జంక్షన్ నుండి పట్టణ పురవీధుల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పృథ్వీతేజ్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని, ఒక యూనిట్ పొదుపు చేస్తే రెండు యూనిట్లు ఉత్పత్తితో సమానమని అని అన్నారు. ప్రతి ఒక్కరు సోలార్ ఉపయోగించి కరెంటు పరికరాలు వాడుకోవాలని అన్నారు. కరెంటు ఆదా చేస్తే భారతరాలకు భరోసా ఇచ్చినట్టు ఉంటుందని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 14 నుంచి 20వ తారీకు వరకు విద్యుత్ పొదుపు ఎలా చేయాలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సూపరెంటెంట్ ఇంజనీర్ జీ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సంబగి రామకృష్ణ, డిపి రమణారెడ్డి, కె సూర్యప్రకాశరావు, పి శ్రీనివాసరావు, విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏ నూకరాజు, విద్యుత్ శాఖ ఏఈలు, విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపాలిటీలో అధికారుల తీరే వేరు...

ఎలమంచిలి, డిసెంబర్ 14, ప్రభాతవార్త



పట్టణంలో రోడ్ల పరిస్థితి అత్యంత దారుణంగా ఉన్నది. ప్రధానంగా ఎక్కువ జనసంచారం జరిగే రోడ్ల పట్ల కూడా పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ధనవంతులు, పాలకులు ఉన్నచోట గుంతలు కూడా శ్రద్ధగా కప్పి వేస్తున్నారు. ఈ మధ్య సుమారు తొమ్మిది లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు వేయడానికి కూడా గత సమావేశంలో తీర్మానం కూడా చేశారు. కానీ ఎన్నో ఏళ్ల చరిత్ర ఉన్న పట్టణంలోని శివాలయం రోడ్డు ఎప్పటినుంచో పాడైపోయి ఉన్నా అధికారులు అటు తొంగి చూడలేదు. ఈ మధ్య కాలంలోనే ఒక ప్రైవేటు స్కూలు రోడ్డుకు మున్సిపల్ సమావేశంలో తీర్మానం కూడా చేశారు. ఒకటి రెండు రోజుల క్రితం మున్సిపాలిటీ పరిధిలో గోతులను పూడ్చే కార్యక్రమం కూడా చేపట్టారు. ఇది కూడా వారికి నచ్చిన చోటే గోతులను కప్పుతున్నారు తప్ప, ప్రధాన రోడ్డులో జంక్షన్ల వద్ద ఏమాత్రం పట్టించుకునే పాపాన పోలేదు. పట్టణంలోని గాంధీనగర్ జంక్షన్ వద్ద కల్వర్టు వద్ద ఎప్పటినుండో రోడ్డు అధ్వాన స్థితిలో ఉంది. జలాల వీధి జంక్షన్ వద్ద కూడా రోడ్డు పరిస్థితి అలానే ఉంది. ఎప్పటికైనా అధికా రులు పాలకులు ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేయాలి తప్ప ఒకరిద్దరికీ అనుకూలంగా ఉండే పనులు చేయకూడదంటూ ప్రజలు కోరుకుంటున్నారు. గతంలో ఇంటింటికి కులాయి వేస్తామంటూ రోడ్లన్నీ తవ్వేశారు వాటిని అలాగే వదిలేశారు. దీంతో ఎక్కడ చూసినా గుంతలమయం రోడ్లు పరిస్థితి మరి అధ్వానంగా ఉంది. మున్సిపాలిటీ అధికారులు తక్షణం స్పందించి ప్రజలకు మేలు చేకూరేలా పనులు చేపట్టాలని కోరుతున్నారు.

## లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం..

అనకాపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త



లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుంటే కక్షిదారులకు సత్వర న్యాయం జరిగే అవకాశం ఉంటుందని పదో అదనపు జిల్లా జడ్జ్ శ్రీవిద్య పేర్కొన్నారు. అనకాపల్లి కోర్టులో శనివారం మెగా లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపాటి తగువులతో బంధువులు కోట్లకు ఎక్కి ఆర్థికంగా కూడా ఇబ్బంది పడే సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రధానంగా ఆస్తుల విషయంలో కోర్టు మెట్లెక్కి కాలాన్ని వృధా చేసుకుంటారని అన్నారు. అలాంటివారు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు మేరకు నిర్వహిస్తున్న లోక్ అదాలత్‌ను ఆశ్రయిస్తే సమస్యను సులువుగా పరిష్కరించుకోవచ్చని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జ్ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ధర్మారావు,, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి విజయలక్ష్మి, అధ్యక్షులు ఎంజెవిఎన్ కుమార్, సెక్రెటరీ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో కక్షిదారులు పాల్గొన్నారు.

## గ్రామానికి జాతీయ స్థాయిలో పేరు తెచ్చావ్..

### మా జీవితాలకు ఇది చాలు.. డైరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ



నక్కపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

దేశంలోనే అత్యున్నత స్థాయికి న్యాయం పూడి గ్రామాన్ని తీసుకెళ్లడం ఆ విధంగా గ్రామానికి పేరు తెచ్చావ్ ఇది మా జీవితాలకు చాలంటూ నీ పేరు ఈ గ్రామానికి చిరస్థాయిలో నిల్చుండి పోతుందని విశాఖ డైరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ అన్నారు. ఉత్తమ పంచాయతీగా మండలంలోని న్యాయం పూడి గ్రామం ఎంపుకోవడం పట్ల తద్వారా సర్పంచ్ రెడ్డి వరహాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకుని, గ్రామానికి చేరుకున్న సందర్భంగా గ్రామస్తులు, యువకులు, పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో రెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ పుట్టిన గ్రామానికి ఏదో చేయాలనే తపన ఉండేదని, ఎంతవరకు చేయాలో అంతవరకు చేసామని, కానీ ఒకసారి సర్పంచ్ చేసి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం ఎంత గొప్ప విశేషమని, అది వరహాలకే దక్కుతుందని ఆయన అన్నారు. ఇదే స్ఫూర్తితో న్యాయం పూడి గ్రామం భవిష్యత్తులో ఒక మోడల్ గ్రామంగా కనిపిస్తుందని ఎవరు ఏ అధికారి చూడాలన్న న్యాయం పూడి గ్రామానికి వెళ్లాలనే విధంగా కనిపించాలని, అదే స్ఫూర్తితో వరహాలు పనిచేస్తారనే నమ్మకం కలిగిందన్నారు. నా శిష్యుడుగా ఇంత గొప్ప పురస్కారం అందుకోవడం నా రాజకీయ జీవితంలో ఇంతకంటే ఇంకేమి అవసరం లేదని సంతోష వ్యక్తం చేశారు. ఈ విధంగా న్యాయంపూడి గ్రామానికి జాతీయస్థాయిలో పేరు తెచ్చిన జిల్లా అధికారులకు మండల స్థాయి అధికారులకు గ్రామపంచాయతీ అధికారులకు రామకృష్ణ ధన్యవాదాలు తెలిపారు అనంతరం గ్రామస్తులు వరహాలను ఘనంగా సత్కరించారు. సర్పంచ్ రెడ్డి వరహాలు మాట్లాడుతూ నేను ఊహించని పరిణామాలు దేవుడు ఆశీస్సులతో గురువు నేర్పిన బాటలో అధికారులు సహకరించిన సహకారంతో ఈ స్థాయికి చేరుకున్నారని, ఇది జీవితంలో మరిచిపోని పరిణామం అని, ఇంతకంటే నా కుటుంబానికి ఇంకేం అవసరం లేదని, అటువంటి ఆధార అభిమానాలు చూపించిన అందరు రుణం తీర్చుకుంటారని అన్నారు. ఎన్నడూ ఇటువంటి అవకాశం వస్తుందని గ్రామానికి ఎంత పేరు వస్తదని ఊహించలేదని ఈనాడు ఇటువంటి పురస్కారం దక్కిందంటే ఇటు గ్రామస్తుల సహకారం అటు జిల్లా అధికారులు అందించిన ప్రోత్సాహం అన్నారు. జీవితంలో ఎవరిని మర్చిపోని కన్నీరు పరవంతమయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆర్కేటి సోములు కే. వెంకటరమణ, గ్రామ పెద్దలు నాగన్న బోయిన చిన్న బాబు, రెడ్డి నాగేశ్వరరావు, దళిత నాయకులు గోరింట వెంకటరమణ, పంచాయతీ వార్డు సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని మన కళాశాల ప్రథమ స్థానంలో ఉండాలి..





నక్కపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

నక్కపల్లి జూనియర్ కళాశాల ఈ ఏడాది ఫలితాల్లో గత ఏడాదిని అధిగమించి మొదటి స్థానంలో ఉండే విధంగా విద్యార్థులు కృషి చేయాలని కళాశాల ప్రిన్సిపల్ కే.శ్రీదేవి విద్యార్థులు కోరారు. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో ప్రవేశపెట్టిన "సంకల్పము" కార్యక్రమంలో భాగంగా వెనుకబడిన విద్యార్థిని విద్యార్థులకు అందజేసిన క్వశ్చన్ బ్యాంకులను ప్రిన్సిపల్ శ్రీదేవి చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భీమసేన,అప్పారావు, కొప్పిశెట్టి హేమలత, శైలజ, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## అనకాపల్లి రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేసిన ఏడీఆర్ఎం

అనకాపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త



అనకాపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను ఏడీఆర్ఎమ్ ఎడ్విన్ శనివారం తనిఖీ చేశారు. స్టేషన్‌లో ప్లాట్ ఫారంలను పరిశీలించారు. లిఫ్ట్ పనిచేస్తుందా అని ప్రయాణీకులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగారు. అదనంగా మరో బుకింగ్ కౌంటర్ కావాలని ప్రయాణీకులు చెప్పారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఈ పనులు చేపడుతున్నామని అన్నారు. అనకాపల్లి రైల్వేస్టేషన్ పనులు 70 శాతం వరకూ పూర్తి అయ్యాయని, మిగిలిన 30 శాతం మార్చి నెలాఖరులోగా పూర్తి పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వేస్టేషన్ అధికారులు, కాంట్రాక్టర్, సిబ్బంది, రైల్వే పోలీసులు పాల్గొన్నారు.

## కృష్ణంరాజు కాలువ చైర్మన్‌గా పెంటకోట



అనకాపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

మునగపాక కృష్ణంరాజు కాలువ చైర్మన్‌గా పెంటకోట రాము గెలుపొందారు. వైస్ చైర్మన్‌గా పెంటకోట శ్రీరామ మూర్తి, డైరెక్టర్స్‌గా బొడ్డేడ భాస్కర రావు, పచ్చికోరు నర్సింగ రావు, పెంటకోట రాము ఎన్నికయ్యారు. టీసీ వన్‌కు నామినేషన్ పడని కారణంగా అక్కడ డైరెక్టర్ ఎన్నిక జరుగలేదు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, జనసేన మండల అధ్యక్షుడు టెక్కలి పరశురాం పాల్గొన్నారు.

## బాలం జగ్గారావు సత్కరించిన తోట



నక్కపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని రమణయ్యపేట తిమ్మరాజు చెరువు పాలకవర్గం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన మాజీ సర్పంచ్ బాలం జగ్గారావులను జనసేన నేత మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ ఘనంగా సత్కరించారు. 10 ఏళ్లగా ఈ చెరువుకు చైర్మన్‌గా ఎన్నికవుతూ వస్తున్న విషయం తెలిసినదే.! ఈదప కూడా జగ్గారావు ఎన్నికయ్యారు. ఈ మేరకు జరిగిన ఎన్నికల అనంతరం జగ్గారావు, ఉప చైర్మన్ ఎన్. శ్రీనివాసరావులను ఆయన సత్కరించారు.

## రెడ్డి వరహాలను అభినందించిన చైర్మన్ రమాకుమారి

నక్కపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని న్యాయం పూడి పంచాయతీకి జాతీయ ఉత్తమ అవార్డు రావడం పట్ల ఆ గ్రామ సర్పంచ్ రెడ్డి వరహాలను ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి అభినందించారు. డైరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో వరహాలను ఆమె అభినందిస్తూ ఉత్తమ పేరు తీసుకొచ్చావని సంతోష వ్యక్తం చేశారు. స్వర్గీయ ఆడారి తులసీరావు ఆశీస్సులతో ఆనాడు సర్పంచ్‌గా ఎన్నికయ్యారని ఆస్ఫూర్తితో ముందు నడిచానని ఆమెకు చెప్పడంతో సంతోషం వ్యక్తం చేస్తూ ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని అవార్డులు దక్కించుకోవాలని ఆకాంక్షించారు. వరహాలు రమాకుమారిని సత్కరించారు.

## ధనుర్మాసోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి..



నక్కపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతముపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 16వ తేదీ సోమవారం నుండి ధనుర్మాస ఉత్సవములు ప్రారంభం కానున్నాయి అందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. దీనిలో భాగంగా 16వ తేదీ ఉదయం గరుడాద్రి పర్వతం పై వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి మూల విరాట్‌కు ప్రత్యేక అభిషేకము అనంతరము ధనుర్ లగ్న ప్రవేశమును అనుసరించి ఉదయం 6-57 నిమిషములకు విశేష ప్రసాద నివేదనలు అనంతరము ధనుర్లగ్న ప్రవేశ ఘంటానాదం జరగనున్నాయి. సోమవారం నుండి జనవరి 14వ తేదీ వరకు 30 రోజులపాటు శ్రీదేవి భూదేవి సమేత కల్కి వేంకటేశ్వర స్వామి వారు శ్రీ గోదాదేవి అమ్మవారు ఉత్సవమూర్తులతో ప్రతిరోజు రెండు వాహనాలతో ఒకే సమయంలో 30 రోజులపాటు గ్రామ తిరువీధి సేవలు తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. అలాగే స్వామివారి ఆలయంలో గోదాదేవి అమ్మవారి వ్రత దీక్షలో భాగంగా ముప్పై రోజుల పాటు తిరుప్పావై సేవాకాలములు నిర్వహించనున్నారు. ఈ ప్రత్యేక ఉత్సవములలో భాగంగా జనవరి 10వ తేదీ శుక్రవారం నాడు స్వామివారి ఉత్సవ మూర్తులకు రంగనాథుని అలంకరణ చేసి ఆలయంలో గల వివిధ ఉత్సవమూర్తులతో సాయంత్రం ఒకేసారి 8 వాహనములతో గ్రామ తిరువీధి సేవ నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. ముక్కోటి ఏకాదశి నుండి పది రోజులు రాపత్తు అధ్యయన ఉత్సవములలో భాగంగా నాలాయిర సేవా కాలములతో రాత్రి పూట వాహన సేవలు నిర్వహించనున్నారు. జనవరి 19వ తేదీ ఆదివారం నాడు అధ్యయన ఉత్సవములు చివరి రోజు స్వామివారి ఉత్సవ మూర్తులకు వైకుంఠ వాసుని అలంకరణలోనూ భగవద్ రామానుజులు నమ్మాళ్వార్ స్వాముల వారిని సప్పరం వాహనంలోనూ అదిష్టింప చేసి శ్రీ నమ్మాళ్వార్ వారి పరమపదనోత్సవంలో భాగంగా ఎదురెదురు వాహనములతో గ్రామ తిరువీధి సేవా కార్యక్రమం ఉంటుంది. జనవరి 20వ తేదీ సోమవారం రాత్రి శ్రీ నమ్మాళ్వార్ వారి మోక్షోత్సవంలో భాగంగా భగవద్ రామానుజుల వారిని శ్రీ నమ్మాళ్వార్ వారిని వాహనంలో వేంచేపు చేసి శ్రీ వైష్ణవ స్వాములు వాహనం మోయుచుండగా ప్రాకార వాహన సేవ లు జరుగుతాయి. జనవరి 13వ తేదీ సోమవారం మధ్యాహ్నం 11 గంటలకు గోదాదేవి అమ్మవారి పుష్ప తోటలో గోదా రంగనాదుల వార్షిక కళ్యాణోత్సవం ఉంటుంది. 14వ తేదీ మంగళవారం ఉత్తరాయణ పుణ్యకాలంలో భాగంగా స్వామివారి తిరువీధి సేవా కార్యక్రమం జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. జనవరి 15వ తేదీ బుధవారం కనుమ పండుగ విశేష పర్వదినంలో భాగంగా స్వామివారి ఉత్సవ మూర్తులకు రాజాధిరాజా అలంకరణ నిర్వహించి సాయంత్రం ఐదు గంటలకు భక్తుల గోవింద నామస్మరణల మధ్య గరుడాద్రి పర్వతం చుట్టూ గిరి ప్రదక్షిణ ఉత్సవము నిర్వహించడం జరుగుతుంది. అనంతరం స్వామివారి పుష్కరిణి బంధుర సరస్సు వద్ద గల లంక వారి మండపం వద్ద కరిమకర సంవాదోత్సవము తీర్థ ప్రసాద వినియోగం అనంతరం గ్రామ తిరువీధి సేవ కన్నుల వైభవంగా జరుపుతారు.

## కసింకోటలో ఆరు నీటి సంఘాలు ఏకగ్రీవం

కసింకోట, డిసెంబర్ 14, ప్రభాతవార్త



కసింకోట మండలంలో శనివారం జరిగిన ఆరు నీటి సంఘాలకు జరిగిన ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. కసింకోట కాశి మధు నీటి సంఘం, బయ్యవరం పెద్ద ట్యాంకు నీటి సంఘం, వెదురుపర్తి నీటి సంఘం, పేరంటాల పాలెం నీటి సంఘం, ఉగిన పాలెం నీటి సంఘం, గొబ్బూరు నీటి సంఘం ఎన్నికలు కూటమి నాయకులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ ఎన్నికలకు వైసిపి దూరంగా ఉండటంతో కూటమికి చెందిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## వేంపాడు వెంకయ్య చెరువు చైర్మన్‌గా కల్లేపల్లి



నక్కపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు గ్రామంలో వెక్కయ్య చెరువు నీటి సంఘాలు ఎన్నికలు ఏకగ్రీవంగా శనివారం జరిగాయి చైర్మన్‌గా కళ్లేపల్లి వెంకటపతి రాజ, ఉపాధ్యక్షులుగాగా పల్లా నాగరాజు, వార్డు సభ్యులుగా అయనంపూడి వెంకటరాజు, (శ్రీను), చేకూరి నాగరాజు, కుప్పనాతి లక్ష్మి, మునగపాక నూకయ్యలు ఎన్నికయారు.

## పెద్ద గుమ్ములూరు నీటి సంఘం అధ్యక్షులుగా దాట్ల కృష్ణంరాజు

నక్కపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త



ఎస్. రాయవరం మండలం పెద్ద గుమ్ములూరు నీటి సంఘానికి జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా దాట్ల కృష్ణమూర్తి రాజు, ఉపాధ్యక్షులుగా తేటకాల రాంబాబు, డైరెక్టర్‌గా తాకాసి ఈశ్వరరావు, వెల్చూరి సత్యనారాయణ, కోన చిన్నయ్య, పొట్ట బుల్లిరాజులు ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని టిడిపి నాయకులు వి. నవీన్ రాజు, జిల్లా నాయకులు కోన అప్పలరాజులు అభినందించారు.

## నాగులాపల్లి నీటి సంఘం అధ్యక్షునిగా వెంకటరావు



అనకాపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

నాగులాపల్లి ఛానల్ నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. ఆరుగురు డైరెక్టర్‌ల స్థానానికి ఆరు నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఎన్నికల అధికారులు ఏకగ్రీవం అయినట్లు ప్రకటించారు. ఆరుగురు డైరెక్టర్లు అధ్యక్షునిగా దొడ్డి వెంకటరావు, ఉపాధ్యక్షులుగా ఉల్లింగల పూర్ణ చంద్ర రావులను ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన డైరక్టర్లను మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు అభినందించారు. డైరెక్టర్‌లు బొడ్డేడ గణేష్, బొడ్డేడ కాశీ, ముచ్చకర్ల వెంకట్రావు, రాపేటి శ్రీనులను టీడీపీ, జనసేన నాయకులు అభినందించారు. పెతకంశెట్టి రాజు నాయుడు, యల్లపు వెంకట భాస్కర్, ఉల్లింగల గోవింద, పొలమరశెట్టి నాగు, పొలమరశెట్టి నూకాలయ్య, గోసాల గోవింద పాల్గొన్నారు.




## ప్రశాంతంగా సాగునీటి సంఘం ఎన్నికలు..

ఎలమంచిలి డిసెంబర్ 14 ప్రభాతవార్త

ఎలమంచిలి సబ్ డివిజన్ పరిధిలో శనివారం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యాయి. సబ్ డివిజన్ పరిధిలోని ఎలమంచిలి(11) రాంబిల్లి(13), అచ్యుతాపురం(4), మునగపాక(11) మొత్తం 39 సాగునీటి సంఘాలకు ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్ష ఉపాధ్యక్ష పదవులతో పాటు డైరెక్టర్ పదవులను కూటమి మద్దతుదారులు కైవసం చేసుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఎటువంటి వివాదాలకు తావు లేకుండా ఎన్నికల్లో నిర్వహించడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఏకగ్రీవంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

గొలుగొండ, డిసెంబర్ 14, ప్రభాతవార్త



మండలంలో 13 సాగునీటి సంఘాలు ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. చీడిగుమ్మలలో నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ పరిశీలించారు. శనివారం నిర్వహించిన ఎన్నికల్లో 13 సంఘాల ఏకగ్రీవంగా పాలకవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ప్రధానంగా పాత మల్లంపేట రెవెన్యూ పరిధిలో ఉన్న నాలుగు సంఘాలు తుపాకి డ్యామ్ అయకట్టు చైర్మన్గా రాయపు రెడ్డి నాగేశ్వరరావు, జాజుల నర్సింహామూర్తి వైస్ చైర్మన్, చెలిమయ్యా ఆయకట్టు.... రాయపురెడ్డి నర్సిహ మూర్తి చైర్మన్, భీమిరెడ్డి నహేశ్వరరావు వైస్ చైర్మన్, దారగెడ్డ అయకట్టు... గెడ్డం నానాజీ చైర్మన్, పోతినేని పార్వతి వైస్ చైర్మన్, చిట్టెంపాడు గెడ్డ...రాయపురెడ్డి చిన్నయ్యనాయుడు చైర్మన్,చిటికెకల జోగినాయుడు వైస్ చైర్మన్‌గా ఎన్నికాయ్యారు. కొత్త మల్లంపేట ఆయికట్టు చైర్మన్గా కిల్లాడి సన్యాసినాయుడు, వైస్ చైర్మన్గా పండా రామకృష్ణ, విప్పలపాలెం ఆయకట్టు చైర్మన్గా గొర్లి సత్యనారాయణ, వైస్ చైర్మన్ గాదం నాగేశ్వరరావు, బంగారంపేట... ముచ్చల సత్యనారాయణ, అనిశెట్టి సత్య మామిడి మాను కట్టు..చింతల స్వామినాయుడు, చిటికల రామకృష్ణ రాళ్ళ కట్టు.. కొంకుపూడి సూరి బాబు, ఆప్పన నాగేశ్వరావు కొంగసింగి రిజర్వాయర్కు కాసవరాజు సత్యనారాయణ, అంభటి వరహాలు, పాకలపాడు.. ముంగర్లపాలెం వంటాకుల కన్నయ్యనాయుడు, దుంగల అప్పలనాయుడు పాలగెడ్డ రాచకట్టు కన్నూరి అప్పలనాయుడు, శెట్టి గంగునాయుడు ఎన్నికయ్యారు. ఎన్నికలను తహసిల్దార్ శ్రీనివాసరావు సెగ్మెంట్ వారీగా పరిశీలించి అధికారులకు సూచనలు సలహాలు అందజేశారు. ఎన్నికైన వారికి ధ్రువీకరణ పత్రాలు పోలింగ్ కేంద్రాలవాల వద్ద అధికారులు అందజేశారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు అడిగేళ్ల అప్పలనాయుడు మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి కొల్లు సత్యనారాయణ కొల్లు రాంబాబు, జనసేన నాయకులు రైతులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి సంఘం ఎన్నికల్లో టీడీపీ విజయ ఢంకా



చోడవరం, డిసెంబరు 14, ప్రభాతవార్త

చోడవరం నియోజవర్గంలో శనివారం జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ విజయ ఢంకా మ్రోగించింది. ఇంచుమించుగా అన్ని స్థానాలను తెలుగు దేశం పార్టీ సానుభూతిపరులు కైవాసం చేస్తున్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారిని స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు సత్కరించి అభినందించారు. దానిలో భాగంగా చోడవరం మండలంలో మొత్తం 21 స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా లక్కవరం మినహా మిగతా అన్నిచోట్ల ఎన్నికలు జరగగా వాటన్నింటిని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. వారిలో జగన్నాధపురం ఛానల్ కోటాన సూరి దేవుడు, జుత్తడ గూడూరు ఎర్రు నాయుడు, పిఎస్ పేట ఛానల్‌కు జామీ గోపి, చాకిపల్లి ఛానల్‌కు ఎలమంచిలి గోవిందు, భోగాపురం కుక్కిరిగడ్డి ఛానల్‌కు కొణతాల సూర్య అప్పారావు, గజపతినగరం ఛానల్‌కు ఆడారి రమణ, గౌరీపట్నం ఛానల్ కు పల్లెల గంగాధర్, అంకుపాలెం చానెల్‌కు కరెడ్ల కాశిబాబు, గోవాడ ఛానల్‌కు వ్యాపాడ ఆచ్చిబాబు, శ్రీరామ్ పట్నం ఛానల్‌కి ఉగ్గిన రమణబాబు, పిఎస్ పేట డ్రైనేజ్ ఛానల్‌కు పాము అప్పారావు, బెన్నవాళ్లు ఛానల్ కు ఒచిపాటేశ్వరరావు, భోగాపురం ఛానల్‌కు బోడ్డాడ శివ నరసింగరావు, బెన్నావోల్లు ఛానల్‌కు మజ్జి వెంక నాయుడు, ఎన్ కొత్తపల్లి ఛానల్‌కు ముచ్చల పరదేశమ్మ, అంబేరుపురం ఛానల్‌కు వేగి వరాహ గంగా ఈశ్వరరావు, అంకుపాలెం ఛానల్‌కు గండి సన్యాసినాయుడు, నర్సాపురం ఛానల్‌కు ఆడారి గోవిందరాజు, సీమనపల్లి చానల్కు సూర్యనారాయణ, దుడ్డుపాలెం ఛానల్‌కు గొంపా వెంకటరావు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

## 400 లీటర్ల పులుపు ధ్వంసం

చోడవరం, డిసెంబర్ 14, ప్రభాతవార్త



చోడవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల బుచ్చయ్య పేట మండలం గొర్లిపాలెం శివారులో సరుగుడు తోటలో నాటు సారా తయారీకి సిద్ధం చేసిన 400 లీటర్ల బెల్లం పులుపును శనివారం ఎక్సైజ్ పోలీసులు ధ్వంసం చేశారు. ఈ సంద ర్భంగా సీఐ కె.పాపు నాయుడు అందించిన వివరాలు ప్రకా రం అందిన సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్సై శేఖరం తమ సిబ్బందితో తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు డ్రమ్ములతో నాటు సారాయి తయారీకి సిద్ధంగా ఉంచిన రెండు డ్రమ్ముల తో 400 లీటర్ల బెల్లం ధ్వంసం చేయడం జరిగిందని చెప్పారు. గొర్లిపాలెం గ్రామానికి చెందినవారు ఈ బట్టీని నిర్వహిస్తున్నట్టుగా తెలిసిందన్నారు. దీనిపై పూర్తి విచారణ జరిపి కేసు నమోదు చేస్తామని చెప్పారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్స్ ఎమ్ అప్పారావు, డి గానేశ్వరరావు, ఆర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలను బహిష్కరించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

చోడవరం, డిసెంబర్ 14, ప్రభాతవార్త



రాష్ట్రంలో సాగునీటి సంఘాలకు జరుగుతున్న ఎన్నికలను అప్రజాస్వామికంగా నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా, ఈ ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. పార్టీ అధినేత వైయస్ జగన్ ఆదేశాల మేరకు ఎన్నికలు బహిష్కరించినట్టు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ మాజీ కరణం ధర్మశ్రీ చెప్పారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వ తీరు దారుణంగా ఉందన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఆయా జిల్లాల్లో ప్రభుత్వ సూచనలతో అధికార యంత్రాంగం వ్యవహరించిన తీరును టెలి కాన్ఫరెన్స్‌లో సమీక్షించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లాల నేతల నుంచి వచ్చిన స్పందన, వారి అభిప్రాయాలను పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లారన్నారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్, ఈ సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న అత్యంత దారుణ వైఖరికి నిరసనగా,ఎన్నికలు బహిష్కరించాలని నిర్ణయించారన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో వైయస్సార్‌సీపీ పోటీ చేస్తున్న చోట్ల రెవెన్యూ, పోలీస్ యంత్రాంగాన్ని ప్రయోగించి, కూటమి ప్రభుత్వం దారుణంగా అధికార దుర్వినియోగంకు పాల్పడుతోందనీ, ఎన్నికల నిబంధనల ప్రకారం సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగాల్సి ఉందనీ, అలాగే అడిగిన చోట్ల సీక్రెట్ బ్యాలెట్ ప్రకారం ఎన్నికలు జరపాల్సి ఉంటుందన్నారు.ఆ బాధ్యత ప్రభుత్వ యంత్రాగానిదే కానీ దానికి పూర్తి భిన్నంగా కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారుల ఏకపక్షంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో పాల్గొనాలని నిర్ణయించిన వైయస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలపై దౌర్జన్యాలకు దిగుతున్నారనీ, పోలీసులను ప్రయోగించి తప్పుడు కేసులు పెడతామని బెదిరిస్తున్నారన్నారు. జిల్లాల్లో రెవెన్యూ అధికారులు ఎన్‌ఓసీలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారనీ, దాన్ని ప్రశ్నించిన పార్టీ నాయకులను, ప్రజా ప్రతినిధులను హౌస్ అరెస్ట్‌లు చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కూటమి పార్టీలకు చెందిన వారు, తమకు గెలిచే అవకాశం లేకపోయినా, దౌర్జన్యంతో అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎలాగైనా సరే గెలవాలనే ఉద్దేశంతో రౌడీయిజానికి కూడా దిగుతున్నారన్నారు. వాటిని వెలుగులోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నించిన మీడియాపైనా దాడులకు దిగడం ద్వారా కూటమి ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలకు తెగబడుతోందన్నారు. అందుకే ఎన్నికల్లో పోటీ చేయొద్దని, కూటమి ప్రభుత్వ దాష్టికానికి నిరసగా ఈ ఎన్నికలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దూరంగా ఉండాలని నేతలు అభిప్రాయపడ్డారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ నేతల నుంచి వచ్చిన స్పందనను పార్టీ అధినేత వైయస్ జగన్‌కు నివేదించిన నేపథ్యంలో సాగునీటి ఎన్నికలను బహిష్కరించడం ద్వారా కూటమి ప్రభుత్వ అప్రజాస్వామిక, నిరంకుశ విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని పార్టీ అధినేత వైఎస్ జగన్ నిర్ణయించినట్లు ధర్మ శ్రీ తెలిపారు.

## చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..



అరకులోయ, డిసెంబర్ 14, ప్రభాతవార్త

అరకులోయలో వ్యాపారాలు చేసుకునే గిరిజనేతర వ్యాపారులు గిరిజన చట్టాలను గౌరవించాలని, ఎవరైనా చట్టాలను అతిక్రమించి వ్యాపారాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం హెచ్చరించారు. శనివారం స్థానిక ఓ ప్రైవేటు అతిథిగృహం సమావేశ మందిరంలో స్థానిక వర్తక సంఘం ప్రతినిధులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ అరకులోయలో వ్యాపారాలు చేసుకునే వ్యాపారస్తులు చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రజలకు కల్తీ వస్తువులును విక్రయించకుండా చూడాలని, న్యాయ పరంగా వ్యాపారం చేసుకోవాలని సూచించారు. రోడ్డు, నడక మార్గంలో వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే గిరిజన చట్టాలను గౌరవించి ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అరకులోయ వర్తక సంఘం ప్రతినిధులు కాపుగంటి కృష్ణారావు, ముఖి సాంబయ్య, మయూరి రాజు, వెంకటేశ్వరరావు, అరకువేలి వర్తక సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సజావుగా తుంపాద సాగు నీటి సంఘాల ఎన్నికలు

పాడేరు,డిసెంబర్ 14, ప్రభాతవార్త



పాడేరు మండలం తుంపాడ సాగు నీటి సంఘం ఎన్నికలు సజావుగా జరిగాయని ఎన్నికల అధికారి కే.శ్రీనివాస్ నాయుడు తెలియజేశారు. తుంపాడ సాగు నీటి సంఘం పరిధిలో ఆరు టెరిటోరియల్ కాంస్టిట్యూన్సీలు ఉన్నాయని అన్నారు. శనివారం తుంపాడ నీటి సాగునీటి సంఘం ఎన్నికలు సచివాలయంలో టేరిటోరియల్ కాంస్టిట్యూన్సీ వారిగా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఒకటవ టెరిటోరియల్ కాన్షియన్సీకి ముడువ కళ్యాణ్ కుమార్, 2కి గుడుసా సూర్యనారాయణ, 3 ముడువ మోహన్ బాబు, 4 ముడువ లక్ష్మీ కొండమ్మ, 5 దూరు అచ్చుమ్మ, 6 దూరు వెంకటరమణ ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్థులలో దూరు వెంకటరమణ అధ్యక్షుడిగాను, ముడువ కళ్యాణ్ కుమార్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారని ప్రకటించారు. ఈ మేరకు ఎన్నికైన అభ్యర్థులకు ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను తహశీల్దార్, ఎన్నికల అధికారి చేతుల మీదుగా అందజేశారు. పాడేరు తహసిల్దార్ వి.త్రినాధరావు నాయుడు, ఎస్ఎంఎస్ డీఈ ఆర్.నాగేశ్వరరావు ఎన్నిక ప్రక్రియను పర్యవేక్షించారు. అదేవిధంగా జిల్లాలోని 68 సాగునీటి సంఘాలకు అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని డిఈ ఆర్.నాగేశ్వరరావు తెలిపారు.ఈ ఎన్నికల ప్రక్రియలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, పాడేరునియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు డప్పో డి.వెంకటరమణ (బుజ్జి), పాడేరు వైస్ ఎంపీపీ గంగ పూజారి శివకుమార్, పాడేరు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కూడి రామనాయుడు, పార్టీ సీనియర్ నాయకులు బాకూరు బాలరాజు, మాజీ సర్పంచ్ మూడవ వెంకటేశ్వర్లు, తుంపాడు గ్రామ సర్పంచ్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చాపరాయిలో హెూరెత్తిన పర్యాటకులు

డుంబ్రిగుడరూరల్, డిశంబర్14, ప్రభాతవార్త



ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జల పాతం వద్ద ఆదివారం పర్యాటకులతో హెూరెత్తింది. ప్రముఖ పర్యటక కేంద్రాలైన అంజోడా సిల్క్ ఫారం, చాపరాయి జలపాతం వద్ద మైదాన ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చి ఎంతో ఉల్లాసంగా గడిపారు. చాపరాయి జలపాతం వద్ద కుటుంబ సమేతంగా స్నానాలు చేస్తూ ఎంతో ఉల్లాసంగా, సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ఆనందంగా గడిపారు.

## 26,27,28 తేదీల్లో గ్రామ వాలంటీర్ల సామూహిక రిలేనిరాహార దీక్షలు

పాడేరు,డిసెంబర్14, ప్రభాతవార్త



ఈ నెల26 27 28తేదీలలో అన్ని మండలాలలో గ్రామ వాలంటీర్ల సామూహిక రిలేనిరాహార దీక్షలు చేయనున్నట్లు వాలంటీర్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్, జిల్లా వాలంటీర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు, కొండబాబు, ప్రసాద్ పిలుపునిచ్చారు, శనివారం పాడేరు జిల్లా సిఐటి యు కార్యాలయంలో సురేష్ అధ్యక్షతన జిల్లా సమావేశం జరిగింది, ఈ సమావేశంలో బకాయి పడ్డ ఏడు నెల వేతనాలతో పాటు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం 5 వేలు కాదు 10వేలు వేతనంతో గ్రామ వాలంటీర్లను విధుల్లో తీసుకుంటామని ఇచ్చిన హామీ కూటమి ప్రభుత్వ నిలబెట్టుకోవాలని అన్నారు. సుమారు రాష్ట్రం లో రెండు లక్షల 60 వేల మంది కుటుంబాలకు ఈ రోడ్డు మీద పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు, అన్ని మండలాల్లో ఉన్న గ్రామ వాలంటీర్లు ఈ పోరాటానికి సంసిద్ధం కావాలని కోరారు. 26న అన్ని మండలాలలో రిలే నిరాహార దీక్షలు, 27న విక్షప్తలు, 28న మండల తాసిల్దార్ కార్యాలయాలకు వినతి పత్రాలు ఇవ్వాలని జిల్లా కమిటీ తీర్మానం చేసిందని అన్నారు. ప్రతిపక్షాన్ని పార్టీలు అన్ని సంఘాలు మా పోరాటానికి మద్దతు పలకాలని గుడ్ జాబ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి ఎక్స్ గ్రేషియా అందించాలి..



పాడేరు,డిసెంబర్14, ప్రభాతవార్త

తాటిపర్తి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ముర్ల సత్యవతి అనే స్టూడెంట్కు దెయ్యం పట్టిందని కొట్టి చనిపోవడానికి కారణమైన వార్డెన్ను, స్టూడెంట్ అనారోగ్యల బారిన పడ్డకూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ హెచ్ఎంల ను ఉద్యోగం నుంచి తొలగించాలని, చనిపోయి న విద్యార్థిని కుటుంబానికి ఒక ఉద్యోగం, 10 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అల్లూరి సీతారామరాజు జిల్లా సమితి డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం పాడేరు ఐటిడిఏ గేటు వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజశేఖర్ మీడియాతో మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు ఏమైనా సమస్యలు వస్తే ముందు ఆసుపత్రికి తీసుకొని వెళ్ళాలి, మరియు సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. కానీ ఎలా చేయకుండా స్కూల్ సిబ్బంది వ్యక్తిగతంగా వ్యవహరించడం వల్లనే చాలా మంది స్టూడెంట్స్ చనిపోతున్నారన్నారు. ఇలా స్టూడెంట్స్ చనిపోవడానికి కారణం ఉన్నత అధికారు ల పర్యవేక్షణ లోపమని తప్పుబట్టారు. గత నాలుగు సంవత్సరాలనుంచి విద్యార్థిని, విద్యార్థులు చనిపోతున్నా ఇప్పటి వరకు కమిటీ వేసి విచారణ చేయకపోవడం చాలా భాధకారం అన్నారు. ప్రతి గిరిజన హాస్టల్లో హెల్త్ వాలంటీర్స్, వాచ్ మెన్ లను నియమించాలని పలుమార్లు ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తున్న ఎందుకు అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరుచుకోవాలన్నారు. తాటిపర్తి గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగిన దారుణం పై సమగ్ర విచారణ చేసి స్కూల్ హెచ్ఎం,వార్డెన్ లను తక్షణమే ఉద్యోగం నుంచి తొలగించాలన్నారు. చనిపోయిన విద్యార్థిని, కుటుంబానికి ఒక ఉద్యోగం, 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి హాస్టల్లో హెల్త్ వాలంటీర్స్, వాచ్ మెన్లను నియమించి విద్యార్థిని, విద్యార్థుల మరణాలను అరికట్టి న్యాయం చేయాలన్నారు. లేకపోతే చాలా పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి.కృష్ణారావు, నాయకులు జగదీశ్ వాసు, అమోస్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలి..

పాడేరు,డిసెంబర్14, ప్రభాతవార్త



వైద్య ఆరోగ్య సిబ్బందిపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ పాడేరు ఐటిడిఏలో ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య గిరిజన మహిళ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి.భూలోకమ్మ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి జిల్లా మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న లంకొండ ప్రభావతి వైద్య మహిళా పై బుధవారం రాత్రి ఓ వ్యక్తి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆమెకు మద్దతుగా ఈ నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని, ఆ వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి ఆసుపత్రిలో మహిళా సిబ్బందికి రక్షణ లేకుండా పోయిందని వైద్య సిబ్బందికి రక్షణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని ఆమె అన్నారు.దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ప్రజల ప్రాణాలను కాపాడుతున్న వైద్య సిబ్బందికి ఇటువంటి దాడులు జరగడం చాలా బాధాకరమని ఇటువంటి దాడులు జరగకుండా రక్షణ కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలోదాసమ్మ, సరోజిని, కృష్ణవేణి, కాసులమ్మ, బేబీ రాణి, మంగమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎన్నికలో రెండు అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులు టీడీపీకే..



పాడేరు, డిసెంబర్14, ప్రభాతవార్త

హుకుంపేట మండలంలో రైతు సంస్థ నీటి వినియోగదారుల ఎన్నికలో కొట్నాపల్లి పంచాయతీ పెద్దగరువు అధ్యక్షులుగా కీల్లో కృష్ణ, ఉపాధ్యక్షులుగా కొర్ర దామోదర్ నాలుగురు సభ్యులు ఏకగ్రీవంగా టీడీపీ కైవసం చేసుకుంది. అలాగే అడ్డుమండ అధ్యక్షులుగా మజ్జి కైలాష్ రావు, ఉపాధ్యక్షులుగా ఒలేసు బొంజుబాబు నలుగురు సభ్యులను తెలుగుదేశం ఏకగ్రీవంగా ఎన్నుకొన్న అభ్యర్థులను రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని పూలమాల వేసి సన్మానించిన అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల సంక్షేమం ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేసే గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడెనని వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కనీసం రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం కనీసం పట్టించుకోన్న పరిస్థితి లేదని రైతు సంస్థ నీటి సంఘం ఎన్నికలు పెట్టి రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు,మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం, గూడ సర్పంచ్ జ్ఞాన ప్రకాష్,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అడ్డుమాండ ఎంపీటీసీ శెట్టి మహేష్, కొట్నాపల్లి ఎంపీటీసీ సాంబె బాలకృష్ణ కొట్నాపల్లి మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు, రాపా మాజీ సర్పంచ్ శతక బొంజుబాబు, కుమాడ మాజీ సర్పంచ్ కూడా వెంకటరావు, బ్యాంకు కోపరేటివ్ డైరెక్టర్ టమికె నూకరాజు, శోభా ధర్మ, అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ కర్జ అచ్చిబాబు, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, మురళి, టీడీపీ యువ నాయకులు కామేష్, లక్ష్మణ్, రాజు, స్వామి, టీడీపీ మహిళల ప్రధాన కార్యదర్శి కిముడు మహేశ్వరీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అన్నవరం వంతెన నిర్మాణ పనులు చేపట్టాలి..

వి.ఆర్.పురం, డిశంబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని అన్నవరం అల్లివాగుపై ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులు రూ.4. కోట్ల వేయంతో మంజూరైన వంతెన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, స్దానిక ఎంపిటిసి బంధం.విజయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం విజయలక్ష్మి ప్రభాతవార్త తో మాట్లాడారు. సంభందిత వంతెన నిర్మాణానికి గాను గత వైసిపి ప్రభుత్వంలోనే నిధులు మంజూరయ్యాయని, అంతలోనే ఎలక్షన్ కోడ్ వెలువడటం, ఆ తరువాత ప్రభుత్వం మారటం జరిగిందని అన్నారు. అన్నవరం అల్లివాగుపై వంతెన లేని కారణంగా వి.ఆర్.పురం, చింతూరు రెండు మండలాల నడుమ 35.కి.మీ ఆర్.అండ్. బి రహదారి మార్గంలో ఆర్.టి.సి బస్సులు తిరిగే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. బస్సు సౌకర్యం లేని కారణంగా, అనేక గిరిజన గ్రామాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారాన్నారు. ఫలితంగా ప్రభుత్వానికి చేరాల్సిన కోట్లాది రూపాయల ప్రజాధనం, ప్రవేటు వాహనదారుల పరమైపోతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కూటమి ప్రభుత్వం అన్నవరం వంతెన నిర్మాణ పనులను చేపట్టి, సకాలంలో వంతెన పూర్తిచేయాలన్నారు. అదే విధంగా రేఖపల్లి (గొల్లగూడెం) గ్రామంలో మోడెం.నరేష్ ఇంటి వద్ద నుండి, అంగన్వాడీ కేంద్రం వరకు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులు రూ. 4.లక్షల 50.వేల వేయంతో మంజూరైన సిసి రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించాలని ఆమె కోరారు. సిసి రొడ్డును కొందరు కావాలని అడ్డుకుంటున్నారని, ఈ విషయం పై చింతూరు ఐటిడిఏ పిఒ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు ఆమె వెల్లడించారు.

## ఏకగ్రీవంగా గరుడగుడ నీటి వినియోగదారుల సంఘం ఎన్నిక

అరకులోయ, డిసెంబర్ 14, ప్రభాతవార్త



అరకులోయ మండలం పెదలబుడు పంచాయతీ గరుడుగుడ చిన్నగెడ్డ ఆనకట్ట నీటి వినియోగదారుల సంఘం ఎన్నిక శనివారం అయింది. నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా బోయిదొన్ను, ఉపాధ్యక్షులుగా కుర్ర డొంబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే నీటి వినియోగదారుల సంఘం సభ్యులుగా జన్మి ధర్మ, కిలో సోమర, గురుడి ఫోరం, డుంబురి భగవాన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పెదలబడు సర్పంచ్ పెట్టెలి దాసు బాబు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సాగునీటి సంఘానికి శుభాకాంక్షలు తెలిపారు. సాగునీటి రైతుల సమస్యలు పరిష్కారంలో ఈ సంఘం చొరవ చూపాలని, చిన్నగడ్డ ఆనకట్ట పరిధిలోని ప్రతి రైతుకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, ఆ దిశగా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి రైతుల పక్షాన పోరాటం చేయాలని ఆయన సూచించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వైసీపీ కార్యకర్తకు చేయూత



కొయ్యూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త

ఎప్పుడు, ఎవరికి, ఏ ఆపద సంభవించినా 'నేను సైతం' ఉన్నానంటూ చేతనైన సాయం అందిస్తూ తన మానవత్వాన్ని చాటుకుంటూ నూటికో కోటికో ఒక్కరుగా నిలుస్తున్న అరకు మాజీఎంపీ గొడ్డేటి మాధవి భర్త శివప్రసాద్ సారు, తాజాగా మరొకరికి సాయం అందించి తన సేవా నైజాన్ని మరోసారి చాటుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రంపచోడవరం నియోజకవర్గం మారేడుమిల్లికు చెందిన మాజీ ఏఎంసీ డైరెక్టర్ దూడస్మిత్ను శనివారం పరామర్శించిన అరకు మాజీ ఎంపీ మాధవి భర్త నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ శివప్రసాద్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. ఇంకా అనారోగ్యంతో బాధపడుతున్న స్మిత్కి తోడుగా ఉంటానని భరోసా నిచ్చారు. అదేవిధంగా తదుపరి చికిత్సకి, మందులకు తనవంతు సహాయం అందిస్తానని బాధితుడు స్మెత్కు శివ ప్రసాద్ ధైర్యం చెప్పారు. కాగా ఇది తెలిసిన పలువురు అరకు మాజీ ఎంపీ మాధవి, ఆమె భర్త శివప్రసాద్ సేవా తత్పరతను, మానవతా దృక్పథాన్ని కొనియాడుతున్నారు.

## ఆదివాసి పూజారులకు గౌరవ వేతనం చెల్లించాలి..

ఎటపాక, డిసెంబర్ 14, ప్రభాతవార్త



మండల పరిధిలోని పాత కొండేపల్లి గ్రామంలో ఆది సంక్షేమ పరిషత్ కోయ (గోండి) ధర్మ ప్రచార సమితి ఆదివాసి తాళపత్రాలు సంఘం ఆధ్వర్యంలో కోయ పూర్భం 4వ సదస్సును ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి కూర నాగేశ్వరరావు, చతిస్ఘడ్ రాష్ట్రం నుంచి కోయ సమాజ్ అధ్యక్షులు సోయం భీమ మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతాలలో ఆదివాసులు భూమి, నీరు, గాలి ,నిప్పు, చెట్లను పూజించే ప్రకృతి ఆరాధికులకు వారి గ్రామ పెద్దలు, పూజరులకు, ఆదివాసి తలపతులకు మిగతా మత పెద్దలకు అనగా హిందువులు, ముస్లింలు క్రైస్తవులు, జైనులకు వర్తింపచేస్తున్నటువంటి గౌరవ వేతనాలు ఆంధ్రప్రదేశ్లోని 8 ఐటిడిలకు అన్ని తెగలకు చెందిన పూజారులు, ఏపారులకు వర్తింప చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అన్ని ఐటీడీఏలో పరిధిలోని ఆదివాసీ నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి రంగాలలో రక్షణకు ఆదివాసులకు ఉద్యోగ భద్రత కోసం ప్రత్యేకమైన "ఆదివాసి ఉద్యోగ నియామక చట్టాన్ని" తీర్మానంతో రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో తయారుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీలో అన్ని ప్రాంతాలలో ఆదివాసి ప్రజలకు వ్యవసాయ రంగానికి నీటి సదుపాయాన్ని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కల్పించి ఆదివాసి రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అలానే ఏజెన్సీ ప్రాంతంలో తాటి చెట్లు కోసే కళ్ళు గీత కార్మికులకు ఆదివాసీ సొసైటీని ఏర్పాటు చేసి భీమా సదుపాయం కల్పించాలని, తెలంగాణలో ఇచ్చినట్లుగా గీత కార్మికులకు రక్షణ కిట్లను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సోయం లచ్చ, సోడి శుక్ల,ఆదివాసి సంక్షేమ పరిషత్ నుంచి సోడే మురళి, ఉమ్మాల దుర్గా రెడ్డి, శీలం కృష్ణ, గుండి లక్ష్మయ్య తుర్రం రామకృష్ణ ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ నుంచి పూసం శ్రీను గ్రామస్తుల నుండి పెనుబల్లి వెంకటేష్, పెనుబలి చలపతి, కాటిబోయిన సారయ్య, పెనుబల్లి నాగేశ్వరావు పెనుబలి గంగరాజు సొందే రామకృష్ణ, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## పులి దాడిలో మృతి చెందిన పశువుల యజమానులకు నష్టపరిహారం అందజేత

కూనవరం, డిసెంబర్14, ప్రభాతవార్త



కూనవరం అటవీ రేంజ్ పరిధిలోని బోదునూరు గ్రామంలో ఇటీవల పెద్దపులి దాడిలో మృతి చెందిన పశువుల యజమానులకు నష్టపరి హారం చెక్కులను స్థానిక ఫారెస్ట్ కార్యాలయంలో అధికారులు శనివారం అందజేశారు. సెప్టెంబర్ నెల 30వ తేదీన పెద్ద పులి దాడిలో ఒక ఎద్దు, ఒక ఆవు మృతి చెందడం జరిగింది. పశువుల యజమానులైన సోడి శ్రీనుకు చెందిన ఎద్దుకు రూ.25వేలు, ఆవు యజమాని అయిన తుష్టి జోగయ్యకు రూ.40 వేల చెక్కులను సబ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి కె.వి.ఎస్ రాఘవరావు, ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎం.కరుణాకర్ లు అందజేశారు. సత్వరమే స్పందించి నష్టపరిహారం అందజేసిన డీఎఫ్ఓ బబితకు నష్టపరిహారం పొందిన పశువుల యజమానులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అనిల్ కుమార్, ఎఫ్బి ఓ నాగలక్ష్మి, బోదునూరు గ్రామస్తులు పాల్గొన్నారు.




## చేతనైతే రైతు సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తండి..!

కొయ్యూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త



రైతు సమస్యలపై రోడ్లమీద అరిస్తే సరిపోదని, చేతనైతే ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు అసెంబ్లీకి వెళ్లి రైతు సమస్యలపై గళమెత్తాలని బిజెపి నేత, రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు హితవు పలికారు. శనివారం మండలానికి విచ్చేసిన ఆయన స్థానిక నేతలు మేడిబోయిన చక్రరావు, గాలి దేవుడు, అలాగే పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోల్ల బుచ్చిరెడ్డి, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా వెంకటేశ్వర్లుదొర, రంపచోడవరం నియోజవర్గ బిజెపి కన్వీనర్ ఈకా బుల్లి కొండలదొర లతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతు సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, అలాగే సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నామని వివరించారు. గత ఐదేళ్లలో రైతులకు ఏమీ చేయలేని వైసీపీ నేతలు, ఇప్పుడు రోడ్లపై ధర్నాలకు దిగుతూ ప్రజలను, ముఖ్యంగా రైతులను మభ్య పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రైతు భరోసా, ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెట్టిన వైసీపీ ప్రభుత్వం అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాల్లో సొమ్ము జమ చేస్తుందని గుర్తు చేశారు. ఐదేళ్లు ఏమీ చేయలేని వైసీపీ నేతలు ఇప్పుడు రోడ్లెక్కి డ్రామాలాడినా పట్టించుకునే నాథుడు లేడని ఆయన ఎద్దేవా చేశారు.

## ప్రశాంతంగా నీటిసంఘం ఎన్నికలు...!

కొయ్యూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త



శనివారం మండలంలోని 8 నీటి సంఘాలకు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, స్థానిక తాసిల్దార్ పర్యవేక్షణలో ఎనిమిది చోట్ల అధికారులు ప్రశాంతంగా జరిపించారు. మండలంలో 8 నీటి సంఘాల ఎన్నికలు జరగగా కూటమి ప్రభుత్వం ఏడు ఏకగ్రీవంగా గెలిపించుకోగా, వైసీపీ నేత ఎంపీపీ బడుగు రమేష్ స్వగ్రామమైన కించవానిపాలెంలో మాత్రం తాము సూచించిన వ్యక్తులే గెలుపొందినట్టు ఎంపీపీ రమేష్ తెలిపారు. కూటమి నేత తోట దొర బాబు మాత్రం కించవానిపాలెం కూడా కూటమి గెలుపొందిందని, జనసేన మద్దతుదారు చైర్మన్గా గెలిచినట్టు ప్రకటించారు. కాగా కొయ్యూరు, గంగవరం, ములకలపాడు,గుడ్లపల్లి లుబర్తి,రామన్నపాలెం శరభన్నపాలెం టిడిపి మద్దతుదారులు గెలుపొందినట్టు టిడిపి నేతలు ప్రకటించారు. బిజెపి మద్దతుదారు శరభన్నపాలెం వైస్ చైర్మన్ ని గెలిపించుకోవడం జరిగిందన్నారు. ఇది మండలంలో కూటమి ప్రభుత్వానికి తొలి విజయమని ఇకనుంచి మండలంలో జరగబోయే స్థానిక ఎన్నికల్లోను, పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి విజయం సాధించనుందని, ఇక వైసిపి పతనం ప్రారంభమైనట్టేనని జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, మాజీ ఎంపీపీ గొలిసింగిసత్యనారాయణ. మేడిబోయిన చిన్న.గూడెం లక్ష్మణ్ తదితరులు వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా శనివారం మండలంలో జరిగిన నీటి సంఘాలు ఎన్నికలు తాసిల్దార్ ప్రసాద్, మండల ఎన్నికల ప్రత్యేక అధికారి రామకృష్ణ( ఎస్ ఎంఐ) పర్యవేక్షణలో ఎన్నికల అధికారులు సాయికృష్ణ (అర్డబ్ల్యూఎస్), రాంబాబు (ఎంఈఓ), విజయ కుమారి (సిడిపిఓ), కుమారస్వామి (డి టి), గోవింద్ (హౌసింగ్ఏఈ), ఉమాదేవి (ఏఓ), శ్రీవిద్య (ట్రైబల్ వెల్ఫేర్) ఆధ్వర్యంలో స్థానిక వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది సమక్షంలో ప్రశాంతంగా ముగిశాయి.

గిరిజన విద్యాలయాల్లోని మౌళిక సమస్యలు పరిష్కరించాలి

## గిరిజన ఆశ్రమ హాస్టల్లో విద్యార్థుల మరణాలను అరికట్టాలి..



చింతపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

గిరిజన ఆశ్రమ హాస్టల్లో మౌలిక సమస్యలు పరిష్కరించాలని విద్యార్థిని విద్యార్థుల అకాల మరణాలను అరికట్టా లని మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్, డిమాండ్ చేశారు శనివారం చింతపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో ఏర్పాటుచేసిన భారత విద్యార్థి ఫెడరేషన్ మండల మహాసభ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన గిరిజన ఆశ్రమ వసతి గృహాల్లోని సమస్యలను ఉద్దేశించి మాట్లాడారు గత రెండు సంవత్సరాలుగా విద్యార్థినీ విద్యార్థులు వసతి గృహాల్లోని పోషకాహార లోపంతో లేదా పర్యవేక్షణ అధికారి నిర్లక్ష్యంతో అకాల మర ణాలు చెందారని ఇది విచారకరమైన చర్యాని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు విద్యకు కోట్లాది రూపా యలు ఖర్చు పెడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ వాస్తవంగా విద్యాలయాల్లో పరిస్థితులు దయనీయమైన విగా ఉన్నాయని విద్యార్థుల విద్యార్థినుల సౌకర్యాలు సక్రమంగా లేవని వసతి గృహాల్లో ఆరోగ్య కార్యకర్తలు లేరని అన్నారు. దానివల్ల ఏ చిన్న అనారోగ్య పరిస్థితులు వచ్చిన కనీసం ప్రథమ చికిత్స కు కూడా నోచుకోకుండా మరణాలు సంభవిస్తున్నాయని దాన్ని అరికట్టాలని విద్యార్థి సంఘాలు అనేకమార్లు నిరసనలు పోరాటాలు చేసినప్పటికీ ప్రభుత్వంగానే సంబంధిత అధికారులు గానీ చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. అంతేకాకుండా చాలీచాలని వసతులతో త్రాగునీటి సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారని ఆరోపించారు ఇదేకాక వసతి గృహాల్లోని మెనూ సక్రమంగా అమలు కావడం లేదని దానికి సంబంధించిన మండల వసతి గృహాల పర్యవేక్షణ అధికారుల లోపం స్పష్టంగా కనబడుతుందని విమర్శించారు ఎందుకిలా జరుగుతుందని ప్రశ్నించారు ఏకలవ్య పాఠశాలలో ఇతర భవనాలలో విద్యార్థులను పెట్టి నడుపుతున్నారు తప్ప కొత్త భవనాలకు నోచుకోవడం లేదని కొత్త పేర్లు పెట్టి భావన భవన నిర్మాణాలు ఎందుకు చేయలేకపోతున్నారు విద్యకు కేటాయించిన బడ్జెట్ నిధులు ఏమైపోతున్నాయని నిలదీశారు అంతేకాకుండా ఇప్పటికే రాష్ట్రంలోనే 191 గురుకుల పాఠశాలల్లోని ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న 1633 మంది ఉపాధ్యాయులను సమస్య వలయాల్లో నెట్టేసి వారు సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం విద్యార్థులకు అన్యాయం చేయడమేనని అన్నారు అందు కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వసతి గృహంలోని ఆరోగ్య కార్యకర్తలను నియమించాలని పూర్తిస్థాయి ఉపాధ్యాయులను నియమించాలని మౌలిక సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించాలని మెనూ సక్రమంగా వసతి గృహాల్లో అమలయ్యేలా చూడాలని ఏ విద్యార్థినికి విద్యార్థికి అన్యాయం జరిగిన వసతి గృహాల వార్డెన్లపై చట్టపరమైన చర్య తక్షణమే తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. అనంతరం అనంతరం ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా కార్యదర్శి హాజరైన పాంగి జీవన్ కృష్ణ ఆధ్వర్యంలో మండల మహాసభలో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది మండల కార్యదర్శిగా పాంగి సంతోష్ అధ్యక్షులుగా కొర్ర రాజు ఎస్ఎఫ్ఐ మహిళా కన్వీనర్గా కె.నిర్మల, 15 మంది మండల కమిటీలుగా ఎన్నికయ్యారు.

## 'గంజాయి' వదిలేద్దాం.. గర్వంగా బతికేద్దాం..!

కొయ్యూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త



గంజాయి వల్ల కలిగే అనర్థాలను గుర్తించి, గంజాయి సాగు, విక్రయాలకు దూరంగా ఉందామని మండలంలోని అతిమారుమూల బూదరాళ్ల పంచాయతీ యువ గిరిజన నేత, వార్డ్ మెంబర్ సాగిన సంజీవ్(సూపర్ సర్పంచ్) గిరిజనులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం పంచాయితీ పరిధిలోని అన్నవరం గ్రామంలో పర్యటించిన సంజీవ్, గంజాయి పండించడం, క్రయవిక్రయాలు చేయడం చట్టరీత్యా నేరమని గ్రామస్తులకు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. గంజాయి పండిస్తూ, విక్రయిస్తూ భయం భయంగా గడిపే బదులు, విడనాడి గర్వంగా బతుకుదామని గిరిజనులకు ఉత్తేజం కలిగించారు. ఈ సందర్భంగా గ్రామ గిరిజనులతో కలిసి సుమారు 15 ఎకరాల్లో సాగు చేస్తున్నటువంటి గంజాయి తోటలను ధ్వంసం చేసి, పెట్రోల్ పోసి నిప్పంటించారు. కాగా యువనేత సాగిన సంజీవ్ సామాజిక బాధ్యతను పలువురు కొనియాడుతున్నారు.

## జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలపై అవగాహన ర్యాలీ..

పాడేరు,డిసెంబర్14,ప్రభాతవార్త



జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ పచ్చ జెండా ఊపి ర్యాలీనీ కలక్టరేట్ వద్ద శనివారం ప్రారంభించారు. ఈ కలక్టరేట్ నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ జి.ఎన్. ప్రసాద్, పాడేరు డివిజన్ ఈఈ ఎ.వి.ఎన్.ఏం. అప్పారావు విద్యుత్ ఉద్యోగులు, విద్యార్దులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో విద్యుత్తు ఉపయోగం, విద్యుత్ పొదుపు, ఏ విధంగా ఉపయోగించాలో ప్లకార్డులతో ర్యాలీలో నినాదాలు చేసారు.

## ప్రశాంతంగా ముగిసిన నీటి సంఘం ఎన్నికలు..

రాజవొమ్మంగి, డిసెంబరు 14, ప్రభాతవార్త



శనివారం జరిగిన సాగునీటి సంఘం ఎన్నికల్లో పోటీ లేకపోవడంతో టిడిపి పార్టీ అభ్యర్థులు పలు చోట్ల ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. కొండలింగంపర్తి కొలగట్ల దిమ్మ రిజర్వాయర్ నీటిసంఘం చైర్మన్‌గా గడుతూరి మునిలి, వైస్ చైర్మన్‌గా దూలిపల్లి ప్రమీలా వసంతకుమారిలను ఎన్నుకొన్నారు. 6 టీ.సి లకు ఎన్నికలు జరుగాల్సి ఉండగా రెండు టీ.సి.లకు ఓటర్లు లేకపోవడం విశేషం. ఓటు హక్కు ఉన్న రైతులు చనిపోయిన వారే ఎక్కువగా ఉన్నారు. రైతులుగా ఉన్నవారికి ఓటు హక్కులేదని ఎన్నికల పట్ల రైతులు నిరుత్సాహాన్ని వ్యక్తం చేసినట్లు ఎన్నికల అధికారి అన్నారు. రాజవొమ్మంగి వట్టిగెడ్డ రిజర్వాయర్ నీటిసంఘం చైర్మన్‌గా దూసరపాము గ్రామానికి చెందిన కోసిరెడ్డి సత్యనారాయణ, రాజవొమ్మంగికి చెందిన పాపాని శివ సత్యనారాయణలను ఎన్నుకోవడం జరిగింది. మొండ్రుకు కేదారి నూకరాజు, లకాద వీరబాబు, తూము చిన హరినాథ్, విశంశెట్టి గంగి నాయుడులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారని ఎన్నికల అధికారి ఎల్.దేవమణి తెలిపారు. సింగంపల్లి చైర్మన్ కేలేల సత్యనారాయణ వైస్ చైర్మన్‌గా సింగిరెడ్డి సత్యనారాయణ, జడ్డంగి పాలకాలవ చైర్మన్‌గా బారంగి సూర్యప్రకాశరావు, వైస్ చైర్మన్‌గా చిట్రా నూకరాజు, జడ్డంగి మదేరు ఆనకట్ట చైర్మన్‌గా కాళ్లకూరి సత్య సుందరరావు, వైస్ చైర్మన్‌గా ఆవాలచంద్రరావు, ఉర్లకులపాడు నీటిసంఘం చైర్మన్‌గా కోసూరి సోమ రాజు, వైస్ చైర్మన్‌గా జర్తా రమణలను ఎన్నికయ్యారు. అమ్మిరేకుల యం.ఐ ట్యాంక్ చైర్మన్‌గా డి.శివప్రసాద్, వైస్ చైర్మన్‌గా సింగిరెడ్డి ఈశ్వరరావులను ఎన్నుకొన్నారు. శరభవరం నీటి సంఘం చైర్మన్‌గా లోతా సీతారామరాజు, వై స్ చైర్మన్ గా కాకర్లపూడి తిరుపతిరాజులను ఎన్నుకొన్నారు. ఓకుర్తి రిజర్వాయర్ చైర్మన్‌గా మాకాద రాంబాబు, వైస్ చైర్మన్ గ్గిరి లక్ష్మయ్య, గింజర్తి రిజర్వాయర్ చైర్మన్ గా కుంజం సత్తిబాబు, వైస్ చైర్మన్‌గా కొడెం పెద సూర్యారావులను ఎన్నుకోవడం జరిగింది. కొండపల్లి నీటిసంఘం చైర్మన్‌గా బీరబోయిన బాలరాజు, వైస్ చైర్మన్‌గా కుంజం సతీష్ కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో ఎన్నికల అధికారులుగా ఎల్.దేవమణి, కె.వి.వి సత్యనారాయణ దొర, సురేష్ కుమార్, టి.సూరయ్య రెడ్డి, ఎల్.మణికంత, మణికుమారి, సీతారాం నాయక్, బి.డిఎస్.రత్నరాజు, కరీముల్లా, సి.హెచ్.సత్యనారాయణ, 30 మంది ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. రాజవొమ్మంగి సి.ఐ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో రాజవొమ్మంగి ఎస్.ఐ నరసింహమూర్తి, జడ్డంగి ఎస్.ఐ చిన్న బాబు పర్యవేక్షణలో పోలీసులు విధులను నిర్వహించారు.

## వైద్య సిబ్బందిపై దాడి అమానుషం



రాజవొమ్మంగి, డిసెంబరు 14, ప్రభాతవార్త

విధి నిర్వహణలో ఉన్న వైద్య సిబ్బందిపై దాడులు చేయటంపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని న్యాయవాది, సామజిక వేత్త నోరి దత్తాత్రేయ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల కాలంలో మారేడుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో విధి నిర్వహణలో ఉన్న వైద్య సిబ్బంది మహిళ లక్కొండ ప్రభావతి పై మంగళవారం రాత్రి ఓవ్యక్తి దాడి చేయటం దారుణమన్నారు. ఆసుపత్రుల్లో రాత్రి కాపలాదారులు కూడా ఉండాల్సిన అవసరం ఉందని ఆగస్టు నెలలో ఐటీడిఏ పి.ఓ, కలెక్టర్ లకు ఆదివాసీ నేతలతో కలిసి వినతి పత్రాన్ని ఇచ్చినట్లు వెల్లడించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎస్.ఎస్. 1 ఇంగ్లీషు పరీక్షలను ఎం.ఇ.ఓ తనిఖీలు



రాజవొమ్మంగి, డిసెంబరు 14, ప్రభాతవార్త

సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఎస్.ఎస్.1 ఇంగ్లీషు పదోతరగతి పరీక్షలను ఎం.ఇ.ఓ. కె.వి.వి. సత్యనారాయ ణదొర ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. విద్యార్థి నులు మానసిక ఒత్తిడి లేకుండా పరీక్షలను వ్రాసి నప్పుడే అత్యున్నత మార్కులను పొందవచ్చు నని అన్నారు. బాహ్య ప్రపంచాన్ని వీడి చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించి మన మండలానికి మంచి పేరును తీసుకురావాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎం.ఇ.ఓలు కె.వి.వి.సత్య నారాయణదొర, టి.సూరయ్య రెడ్డి, రమేష్ బాబు, ప్రధానోపాధ్యాయులు సుబ్రమణ్యేశ్వరి, సి.ఆర్పీ సి.హెచ్.సతీష్, ఉపాధ్యాయులు శాంతిపాప, లక్ష్మీ బాయి, పీడీ రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తాజంగి నీటి సంఘం ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బోనంగి బాలయ్య పడాల్ ఎన్నిక



చింతపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

చింతపల్లి మండలం తాజంగి నీటి సంఘం ఎన్నికల్లో బీజేపీ సీనియర్ నేత బోనంగి బాలయ్య పడాల్ ఎన్నికల్లో విజయం సాధిం చారు. ఈ సందర్భంగా బాలయ్య పడాల్ మాట్లాడుతూ తాజంగి రిజర్వార్ అభివృద్ధికి కృషి చేస్తానని సాగునీటి సదుపాయాలు దిగువ ప్రాంతాల్లో ఉన్న సాగు భూములకు నీరు అంధిచేలా కృష చేస్తానని ఆయన అన్నారు. బీజేపీ అభ్యర్థి బాలయ్య పడాల్ ఎన్నిక పట్ల కూటమి నాయకులు, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమా మహేశ్వరవు, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, బిజెపి చింతపల్లి నాయకులు కాఫీ బోర్డు డైరెక్టర్ జైతి ప్రభాకర్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కదుల్ల శ్రీనివాసరావు, బీజేపీ మండల అధ్యక్షుడు బాలక్రిష్ణ, సోమేశ్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## దేవీపట్నం మండల నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

దేవీపట్నం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం దేవీపట్నం మండలంలో 10 నీటి సంఘం ఎన్నికలు జరగగా 10కి 10 ఏకగ్రీ వంగా అయ్యాయని దేవి పట్నం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మర్రి చెట్ల వెంకటే శ్వరరావు అలియాస్ బుజ్జి అన్నారు దేవీ పట్నం మండలం ఇందుకూరుపేటలో నిర్వహించిన నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవమైనవి ఇందుకూరు పేట పోతిరెడ్డి వారి చెరువు అధ్యక్షుడిగా చల్లబత్తుల సూరి నారాయణ ఉపాధ్యక్షుడిగా పోతుల సత్య నారాయణ అరవాల చెరువుకి అధ్యక్షుడిగా తుర్రం పెంటన్నదొర ఉపాధ్యక్షుడిగా మడకం గంగన్న దొర రాజు చెరువుకి అధ్యక్షునిగా కీర్తి గంగాధర్ ఉపాధ్యక్షునిగా కలుమ్ లక్ష్మి వాట్ల కాలువ రిజర్వారికి అధ్య క్షునిగా అడ్డపల్లి సత్యనారాయణ ఉపాధ్యక్షునిగా ముల్లపూడ భురయ్య సీతమ్మ వారి చెరువుకి అధ్యక్షునిగా సేవలు రామకృష్ణ దొర ఉపాధ్యక్షునిగా పోడియం సూరన్న దొర లోతుపాలెం ఆనకట్టకి అధ్యక్షునిగా మడ కం నాగన్న దొర ఉపాధ్యక్షునిగా చవళం అప్పన్న దొర జానకమ్మ చెరువుకి అధ్యక్షునిగా తొర్ర వెంకన్న దొర ఉపాధ్యక్షుడిగా కొమరం ఇంద్రజ సిహెచ్ బియ్యం పల్లి రిజర్వాయర్‌కి అధ్యక్షునిగా సారపు కుమార స్వామి ఉపాధ్యక్షునిగా కొమరం మల్లేశ్వరరావు వుప్పయ్యపాలెం ఆనకట్టకి అధ్యక్షులుగా కొంజం నాగన్న దొర ఉపాధ్యక్షునిగా కొంజం కృష్ణ ధర ఎర్ర వారి చెరువుకి అధ్యక్షునిగా కొమరం జోగి ఉపాధ్యక్షునిగా అడల వెంకటలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల అధ్యక్షులు మరిసట్ల వెంకటేశ్వరరావు(బుజ్జి) మాట్లాడుతూ రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష విజయభాస్కర్ ఆశీస్సులతో దేవి పట్నం నీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికలు సజీవుగా జరగడానికి సహకరించిన మండల రైతంగానికి ఎమ్మార్వో, ఎస్సై, ఎన్నికల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికైన అభ్యర్థులకు డిక్లేసర్ పారం అందజేసిన ఎన్నికల అధికారి ఆర్ డబ్ల్యూ ఎస్‌జెఈ సురేష్ టిడిపి నాయకులు రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గొల్ల చంటిబాబు మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధు సూదన్ రావు తైలం గంగాధర్ రావు అడబాల వీరభద్రరావు కారం వంశీ జొన్నల శ్రీనివాసరావు మాజీ ఎంపీటీసీ మడకం శ్రీనివాసరావు తుర్రం పెంటన్నదొర చిక్కాల బూరయ్య పంది అరవాలు పులిబోయిన నాగరాజు జనసేన మండల అధ్యక్షులు సారపు వెంకటరాయుడు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## నీటి సంఘాల ఎన్నికల్లో వారి సత్తా చాటుకున్న వైకాపా

### ఎన్నికైన సంఘాలను అభినందించిన వీసం



నక్కపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త



ఊహించిన విధంగా మండలంలోని శనివారం జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో కొన్నిచోట్ల వైఎస్ఆర్సిపి కి చెందిన రైతులు వారి సత్తాను చాటుకున్నారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదరపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జితోపాటు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, అయినంపూడి బంగార్రాజు, సర్పంచులు అల్లు వెంకటరమణ, పొడగట్ల వెంకటేశ్వరరావు, కొలుకులూరు సురేష్ వర్మ లతోపాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు వారి వారి అభ్యర్థులను ఎన్నికల్లో పోటీ చేయించి కొన్నిచోట్ల ఏకగ్రీవం అయ్యేటట్లు కొన్నిచోట్ల ఎన్నికలు జరిగేట ట్లు ఆ ఎన్నికల్లో వారి అభ్యర్థులు గెలిచేటట్లు ప్రయ త్నాలు చేశారు. ఈ మేరకు కొన్ని చోట్ల వారి సత్తాను చాటుకున్నారు. గుడిచర్ల కొత్త చెరువుకు చైర్మన్‌గా నల్లల వెంకట సుబ్బారావు, బాపిరాజు వైస్ చైర్మన్‌గా, అల్లు సత్యనారాయణ, ఉద్దండ పురం ఊర చెరువుకు ఎలుబంటి సూరిబాబు, చైర్మన్గా జీ. జగన్నాథపురం పెద్ద చెరువుకు వైస్ చైర్మన్ గా కరణం ఈశ్వరరావు, చీడిక రిజర్వాయర్ వైస్ చైర్మన్‌గా గొల్లపల్లి సూర్యారావు, చిన్న దొడ్డి కళ్ళు పాలుపురావి చెరువు చైర్మన్గా వెలగ నారాయణ రావు, కనుమల చెరువుకు వైస్ చైర్మన్‌గా పాలూరు కమల, నెల్లిపూడి ఊర చెరువుకు అయినంపూడి సురేష్ రాజులు ఎన్నికయ్యారు. వీరిని పార్టీ నాయకులతో పాటు వీసం రామకృష్ణ వీసం నానాజీ, బొల్లం బాబ్జి, పొడగట్ల పాపారావు తదితరులు అభినందించారు.

## రాంబిల్లి మండలం 13 సాగునీటి సంఘాలు ఏకగ్రీవం..



ఎలమంచిలి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

రాంబిల్లి మండలంలో శనివారం జరిగిన 13 నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. కూటమి అభ్యర్థులు 13 నీటి సంఘాలను కైవసం చేసుకున్నారు. ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ సూచన లతో రాంబిల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వసంతవాడ దిన్ బాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పప్పలనూకల ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థులు జై కేతనం ఎగుర వేశారు. 9 సాగునీటి సంఘాల ఎన్నికల చైర్మన్గా తెలుగుదేశం పార్టీకి చెందిన అభ్యర్థులు, నాలుగు సాగు నీటి సంఘం ఎన్నికల చైర్మన్గా జనసేన పార్టీకి చెందిన అభ్యర్థులు, ఎన్నికయ్యారు. కూటమి నాయకులు కార్యకర్తలు చైర్మన్, వైస్ చైర్మన్ లకు, అభినందనలు తెలియజేశారు.

## కొద్దిపాటి ఘర్షణలు తప్ప.. అన్నిచోట్ల ప్రశాంతమే..

### ఇది నీటి సంఘాల ఎన్నికలు తీరు..



నక్కపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని 15 చెరువులకు సంబంధిం చిన నీటి సంఘాలు ఎన్నికలకు శనివారం ఇరిగేషన్ అధికారులు తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తిలతోపాటు పలువురు అధికారులు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. 15 నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించగా ఎక్కువ చోట్ల అక్కడ ఉన్న పరిస్థితులు రైతుల అభిప్రాయాలు మేరకు ఏకగ్రీవాలు అయ్యాయి. ఒకటి రెండు చోట్ల ఎన్నికలు నిర్వహించారు. ఏది ఏమైనప్పటికీ అన్నిచోట్ల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినప్పటికీ అధికార పార్టీకి చెందిన మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ ఆధ్వర్యంలో ఎన్ని కల్లో ఏకపక్షం వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ అధికారులు తీరిపై అసహనం వ్యక్తం చేస్తూ కొంతసేపు గుడిచర్ల పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు. ఈ మేరకు వైకాపా టిడిపి నాయకులు మధ్య కొంతసేపు చిన్న పాటి ఘర్షణ చోటు చేసుకున్నప్పటికీ మళ్లీ వారి మధ్యనే చర్చలు జరిపే ప్రశాంతంగా నిర్వహించారు. చీడిక రిజర్వాయర్ కమిటీతోపాటు అన్నిచోట్ల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కూడా అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ ప్రతిష్టాత్మంగా తీసుకొని ఆయాచోట్ల మోహరించి ఎన్నికలు తీరును పరిశీలించారు. కొన్ని చోట్ల టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గింజల లక్ష్మణరావు దీంతో పాటు ప్రతిపక్ష పార్టీకి చెందిన రాష్ట్ర కాపు



కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ లతోపాటు వారి తో పాటు పార్టీ నాయకులు కలసి ఎన్నికలు విషయంలో శాంతియుతమైన వాతావరణ చర్చలు జరిపి ఎన్నికల సజావుగా జరిగేటట్లు ప్రయత్నాలు చేశారు. ఏది ఏమైనప్పటికీ ఎక్కువ చోట్ల వారి మధ్యన జరిగిన చర్చలు వలన ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలోని నీటి సంఘాలు ఎన్నికలు ఎటువంటి ఘర్షణలు తలెత్తకుండా సిఐ కె. కుమారస్వామి పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రశాంతంగా జరిగేటట్లు ప్రయత్నించారు. ఆయనతోపాటు ఎస్సై సన్ని బాబు, ఏవో ఉమా ప్రసాదు లతోపాటు ఇరిగేషన్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## అవినీతి అధికారిని కాపాడాలనుకోవటం మానుకోవాలి..

వి.ఆర్.పురం, డిశంబర్ 14, ప్రభాతవార్త



అడవి సంపద తన స్వంత ఆస్తి అన్న చందంగా ఎలాంటి జంకు, బొంకు లేకుండా పెద్ద మొత్తంలో లారిలో లక్షల విలువైన టేకు ఫర్నిచర్ తరలిస్తు పట్టుబడ్డ కూనవరం గత అటవిశాఖ అధికారిని, సంభందిత శాఖ ఉన్నత స్దాయి అధికారులు దొంగ బిల్లులతో కాపాడాలనుకోవటం మానుకోవాలని, బిజెపి మండల ప్రధాన కార్యాదర్శి ఉయికా.రత్తయ్య హితవు పలికారు. శనివారం వి.ఆర్.పురంలో రత్తయ్య ప్రభాతవార్తతో మాట్లాడారు. గడిచిన రెండు రోజుల క్రితం, గత రంజర్ మోహిని విజయలక్ష్మి అక్రమంగా తరకించుకొని వెళ్తున్న గృహ అలంకరణ టేకు పరికరాలను కూనవరం మండలంలో పట్టుకోవటం జరిగిందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేకిత్తించిన, ఈ కేసు నుండి సదరు అధికారిని కాపాడాలని ఆశాఖ ఉన్నత స్థాయి అధికారులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని రత్తయ్య ఆరోపించారు. అందుకోసం సమీప జిల్లాలు, సమీప రాష్ట్రాల నుండి దొంగ బిల్లులు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అక్రమ కలపతో లారీ పట్టుబడి మూడు రోజులు గడిచిపోతున్నా, కేసు విషయమై అధికారులు ఇంత వరకు స్పష్టమైన ప్రకటన చేయకపోవటం విస్మయానికి గురిచేస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు తమ తీరుమార్చుకొని, కల్ప అక్రమ రవాణాకు పాల్పడిన సదరు అధికారి పై కేసు నమోదు చేయకుంటే, చింతూరు సబ్ డిఎఫ్ఒ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు.

## జాతీయ రహదారిపై వ్యాన్ బోల్తా ఒకరు మృతి



చింతూరు డిసెంబర్ 14 ప్రభాతవార్త

చింతూరు మండలం వీరాపురం గ్రామం సమీపంలో తెల్లవారుజామున జాతీయ రహదారిపై ఏపి 39 యూజి 5337 నెంబర్ గల ఐసర్ వ్యాన్ బోల్తా పడింది. ఈ ఘటనలో భీమరచెట్టి చంద్రావు (75) మృతి చెందగా, వ్యాన్లో ప్రయాణిస్తున్న వృత్తిని భార్య కామా డ్రైవర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. మృతుడి కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సే రమేష్ ప్రభాతవార్తకు తెలిపారు.

## ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేను విమర్శించటం నీతిమాలిన చర్య..

ఎటపాక, డిసెంబర్ 14, ప్రభాతవార్త

గత సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని దూరం చేసుకున్న రంపచోడవరం నియోజవర్గ ప్రజలు అభివృద్ధికి దూరంగా ఉన్నామని తెలుసుకొని 2014 నుండి 2019 పరిపాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేసుకొని 2024 అసెంబ్లీ ఎన్నికలలో ప్రజల ఆశీర్వాదంతో తెలుగుదేశం పార్టీ, జనసేన బీజేపీ క్యాడర్ కృషితో మిరియాల శిరీష దేవి గెలుపొందడం జరిగింది. అటువంటి సామాన్యురాలు అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తూ ఉన్నత చదువులు చదువుకున్న గిరిజన ఆడపడుచు శాసనసభలోకి అడుగుపెట్టడం ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే డమ్మీ ఎమ్మెల్యేగా పేరుపొందిన ధనలక్ష్మి, శిరీషా మీద నీతిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారని తక్షణం వ్యాఖ్యలు ఉపసంహరించుకుని ఎంఎల్ఏకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఐదు సంవత్సరాలలో రంపచోడవరం నియోజవర్గ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు కనీసం వచ్చి వారికి అండగా ఉన్నారా అని ప్రశ్నిస్తూ, 2022 సంవత్సరంలో విలీన మండలలో భారీ వరదల సంభవిస్తే కనీసం క్షేత్రస్థాయి పర్యటన కూడా నిర్వహించలేదని, ధనలక్ష్మి కోతలుగుట్ట నిర్వాసిత కేంద్రానికి ఎమ్మెల్యే వెళితే కనీసం అక్కడ ప్రజలు లోపలకు కూడా రానివ్వని విషయం గుర్తు చేసుకోవాలని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే భర్త మఠం భాస్కర్‌పై చేస్తున్న వ్యాఖ్యలు పూర్తి అర్ధరహితమని అన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు మీ పదవిని కూడా తనే అనుభవిస్తూ ఒక దళితుడిని కిరాతకంగా చంపి ఎంతోమంది మహిళల జీవితాలతో ఆడుకున్న ప్రస్తుత ఎమ్మెల్సీ అనంత బాబు ఆగడాలు భరించలేక కష్టపడిన కార్యకర్తలను కనీసం పట్టించుకోకుండా గత ఐదు సంవత్సరాలు అధికారాన్ని అనుభవిస్తే ఈరోజు మీరు అధికారం కోల్పోయిన 100 రోజుల్లోనే ఎటపాక మండలంలో ముఖ్యమైన క్యాడర్ ప్రజా ప్రతినిధులతో సహా రాజీనామాలు చేస్తామని ఇక్కడ ఎంఎల్సీ వలన పార్టీ నాశనం అవుతుంది అని అధిష్టానానికి లేఖలు రాయడం, సొంత కార్యకర్తల దగ్గర కూడా కమిషన్ల కోసం కక్కుర్తి పడి పార్టీని సర్వనాశనం చేశారని అధిష్టానానికి ఫిర్యాదు చేసిన విషయం ఒక్కసారి గుర్తు చేసుకోండి ధనలక్ష్మి. మా పార్టీ నాయకుల్ని శాసన సభ్యురాలని విమర్శించే ముందు మీ ఇల్లు చక్కదిద్దుకోవాలని ఇప్పటికైనా అనంత బాబు చెప్పు చేతల్లో ఉండకుండా ప్రతిపక్షంలో మీ పాత్ర మీరు పోషించాలని అన్నారు. అంగన్వాడి టీచర్‌గా ఉండి కారు కొనుక్కున్నారని విమర్శించే ముందు అదే కారుని ఈరోజు రంపచోడవరం ప్రజలు ఎక్కడైనా దూర ప్రాంతాల్లో మరణిస్తే అ పార్థివ దేహాన్ని ఫ్రీగా సొంత ఖర్చులతో వారి ఇంటికి తీసుకువచ్చే విధంగా అంబులెన్స్‌గా మార్చిన విషయం కూడా తెలుసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. గత ఐదు సంవత్సరాల్లో ఏ విధమైన అభివృద్ధిని చేయకుండా ఏజెన్సీలో ఉన్న విలువైన ఖనిజ సంపదను మీరు, ఎమ్మెల్సీ అనంత బాబు కలిసి దోచుకొని, గంజాయి వ్యాపారాన్ని పెంచి పోషించిన మీరు వందల కోట్ల ఆస్తులు సంపాదించింది రంపచోడవరం నియోజవర్గం ప్రజలందరికీ తెలుసు అందుకే మిమ్మల్ని ఓడించి సామాన్యురాలు శిరీష దేవి గారిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవడం జరిగింది. గెలిచిన ఆరు నెలల్లోనే కోట్ల రూపాయలు నిధులను ప్రస్తుత శాసన సభ్యురాలు రంపచోడవరం నియోజవర్గానికి తీసుకురావడంలో విజయవంతం అయ్యారని అది ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని తక్షణమే వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని వల్లభనేని చందు, విజ్జగిరి రవితేజ డిమాండ్ చేశారు.

## జీవో నెం.3 సాధనకు ఆదివాసీలు ఐక్యంగా పోరాడాలి..



చింతపల్లి, డిసెంబరు 14 ప్రభాతవార్త

ఆదివాసి గిరిజనులకు సతశాతం రిజర్వేషన్ కల్పించే జీవో నెంబర్ 3 సాధనకు ఆదివాసీలందరూ ఐక్యంగా పోరాడాలని అరకు ఎంపీ గుమ్మ తనుజ రాణి పిలుపునిచ్చారు. శనివారం చౌడిపల్లిలో సబ్ డివిజన్ వాల్మీకి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి ఆత్మీయ సమ్మేళనం-3 కార్యక్రమానికి ఎంపీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఎంపీగా ఎన్నికై పార్లమెంట్ తొలి సమావేశంలో నే జీవో నెంబర్ 3 ఆవశ్యకతను ప్రస్తావించడం జరిగిందన్నారు. ఈ జీవోను సాధించుకోవాలంటే అన్ని వర్గాల ప్రజలు వివిధ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ఐక్యం కావలసిన అవసరత ఎంతైనా ఉందన్నారు. ఐదో షెడ్యూల్ ప్రాంతానికి రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు కల్పించడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతంలో ఆదివాసి చట్టాలు హక్కులు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని, ఆదివాసి చరిత్రను భావితరాలకు తెలియజేయాలన్నారు. బాలి నుంచి పిల్లలు ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను నేర్చుకోవడం ద్వారా ఆదివాసి సంస్కృతి నిలబడుతుందన్నారు. అనంతరం చిన్నారులు, యువతీ యువకులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అమితంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, జిసిసి డైరెక్టర్ ఒంపూరు గంగులయ్య, కొయ్యూరు జెడ్పిటిసి సభ్యుడు వార నూకరాజు, మాజీ ఎంపీపీ రమణమూర్తి, పెదబయలు జడ్పిటిసి సభ్యుడు కూడా బుంజి బాబు, మాజీ ఎంపీపీ చల్లంగి ఉమా మహేష్, గంగవరం జడ్పిటిసి బేబీ రాణి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దుర్యా పుష్పలత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జల్లి హలియా రాణి, వాల్మీకి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఓంద్రు రామ్మూర్తి, కిముడు రామారావు, కుక్కల రామారావు, రాజయ్య, బాకా సత్యనారాయణ, ఉగ్రంగి లక్ష్మణరావు, ముక్కలు కామేశ్వరరావు, పసుపులేటి వినాయకరావు, యు. వి. గిరి, దే పూరి శశి కుమార్, కుడుముల కాంతారావు, కుడుముల వెంకటరమణ, వసుపరి,చిన్నారావ్, కంట బాలకృష్ణ, మోరి రవి, గొర్లి నారాయణ, పాల్గొన్నారు.

## సామాజిక సేవకుడు 'దుమంతి'కి మాతృవియోగం

కొయ్యూరు డిసెంబర్ 14 ప్రభాతవార్త



నిత్యం ఏదో ఒక సేవా కార్యక్రమం చేస్తూ, కష్టంలో ఉన్న వారిని ఓదార్చే ప్రయత్నం చేసే సామాజిక సేవకుడు, రెవెన్యూ ఉద్యోగి దుమంతి సత్యనారాయణ ఇంట్లోనే కష్టం వచ్చింది. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న దుమంతి సత్యనారాయణ తల్లి దుమంతి వెంకాయమ్మ ఎట్టకేలకు శనివారం సాయంత్రం మృతి చెందారు. దీనితో పలువురు స్నేహితులు, రాజకీయ నాయకులు, అధికారులు సామాజిక సేవకుడు దుమంతి సత్యనారాయణను ఓదార్చే ప్రయత్నం చేస్తున్నారు.కాగా దుమంతి వెంకాయమ్మకు ఆదివారం కొయ్యూరులో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## వైద్య సిబ్బందిపై దాడికి నిరసన

రాజవొమ్మంగి, డిసెంబరు 14, ప్రభాతవార్త



విధి నిర్వహణలో ఉన్న వైద్య సిబ్బందిపై దాడి చేయడంపై శనివారం జడ్డంగి పి.హెచ్.సి వద్ద వైద్య సిబ్బంది నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. డా.నాగార్జున సంఘీభావం తెలిపారు. మారేడుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో విధి నిర్వహణలో ఉన్న వైద్య సిబ్బంది మహిళ లక్కొండ ప్రభావతిపై మంగళవారం రాత్రి ఓవ్యక్తి దాడి చేయటం దారుణమన్నారు. దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డా.నాగార్జున, ఎం.పి.హెచ్.ఇ.ఓ. లక్ష్మనరావు, నూకా లమ్మ, నీలాద్రి వరలక్ష్మి, శిరీష, పద్దరాజు, గోవింద రాజులు, శ్యామ్యూల్, రమణమ్మ, కంచెం పాప పాల్గొన్నారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I Bompada krishna Chandra Srinivas, S/O Bompada Pardha saradhi previously called Bompada K Srinivas, resident of Flat No.403, sesha Sai residency Sujathanagar now change my name from Bompada K Srinivas to Bompada Krishna Chandra Srinivas. Hence forth I will be called as Bompada krishna Chandra Srinivas for all purpose. (Ro.No. 34848)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## నీటి సంఘ ఎన్నికలు ఏకగ్రీవం

**భోగాపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



మండలంలోని పోలిపల్లి గ్రామంలో నిర్వహించిన నీటి సంఘం ఎన్నికల్లో పాల్గొన్న ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు పోలిపల్లి నీటి సంఘానికి ఎన్నికల అధికారి డిటి సుభాష్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్ బుగత అప్పలనాయుడు, వైస్ చైర్మన్ పతివాడ శంకరరావు, డైరెక్టర్లుకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జి దాసరి అప్పలస్వామి, లింగాలవలస సర్పంచ్ బుగత రామ్మోహన్, తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతు రాజు, తెలుగు యువత మండల అధ్యఓఉదు సరగ తోగులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెలమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో తాజా మాజీ ఎమ్మెల్యేలు

**శృంగవరపుకోట, డిసెంబర్ 14 ప్రభాతవార్త**




మండలంలోని బొడ్డవర గ్రామంలో వెలమ సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్తీక మాసం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో తాజా ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలమ సంఘం సభ్యులు కోళ్ళ, కడుబండిలకు శాలువ కప్పి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న వెలమ సంఘం పలువురు ప్రజా ప్రతినిధులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

**గరివిడి, డిసెంబర్ 14 ప్రభాతవార్త**




మండలంలోని 13 నీటి సంఘాలకు శనివారం జరిగిన ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. కోనూరు నీటి సంఘ అధ్యక్షుడుగా జి.అప్పల నరసింహరాజు ఏకగ్రవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడుగా మంత్రి అప్పలనాయుడు ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన 13 నీటి సంఘాలు టిడిపి మద్దతు దారులే గెలుపొందారు. కోనూరు నీటి సంఘ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన జి.ఎ.ఎస్ రాజు, మంత్రి అప్పలనాయుడులను మండల టీడీపీ నాయకులు పైల బలరాం, వెంపడాపు రమణమూర్తి, సారేపాక సరేష్, గొట్టిముక్కల సత్తిరాజు, మహంతి రమణమూర్తి తదతరులు అభినందించారు. అలాగే మండలంలోని మిగతా 12 నీటి సంఘాలకు జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులకు టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కె.పావలస, వెదుళ్ళవలస1, వెదుళ్ళవలస 2, మందిరవలస, బొండపల్లి, అర్తమూరు, శివరాం, బాగువలస, ఏనుగువలస, దుమ్మెద, తాటిగూడ నీటి సంఘ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. మండల తహాశీల్దార్ చింత బంగార్రాజు, మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షణ అధికారి గవర మధుసూధనరావు, నీటి పారుదల సహాయ ఇంజనీరు మహేష్, ఇతర అధికారులు ఎన్నికలను పర్యవేక్షించారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 54 కేసులు పరిష్కారం

**కురుపాం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

జాతీయ లోక్ అదాలత్ కురుపాం కోర్టుకు సంబందించి పార్వతీపురం కోర్టులో నిర్వహించారు. శనివారం లోక్ అదాలత్ చైర్మన్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జె.సౌమ్యజోసఫిన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో కురుపాం కోర్టుకు సంబందించి 54 కేసులను పరిష్కరించారు. ఇందులో ఎక్సైజ్‌శాఖకు సంబందించి 22 కేసులు, ఐసిసికి సంబందించి నాలుగు కేసులు, పి.ఎల్.సికి సంబందించి రెండు కేసులు, ఎస్టీపికి సంబందించి 26 కేసులను పరిష్కరించారు. జాతీయ లోక్ అదాలత్ సభ్యులుగా న్యాయవాది బారాటం చంద్రమౌళి, ఎస్‌జిఓ గొటారి వెంకటరావు పాల్గొన్నారు.

## 21 సాగునీటి సంఘాలు ఎన్నికలు ఏకగ్రీవం -ఒకటే వాయిదా

**దత్తిరాజేరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



మండలంలోని 22 సాగునీటి సంఘాలు ఎన్నికలు నిర్వహించగా అందులో 21 నీటి సంఘాలు ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. చినకాద, చిట్టి గెడ్డ చానల్ నీటి సంఘం ఎన్నికల వాయిదా పడిందని ఎన్నికల అధికారి పైడపునాయుడు అన్నారు. ఎన్నికైన చైర్మన్లు వైస్ చైర్మన్,ర టీసీలకు ఎన్నికల అధికారులు ధృవపత్రాలను అందజేశారు. ఇందులో పెల్లి వెంకన్న చెరువు చైర్మన్‌గా నిష్టలమూర్తి, వైస్ చైర్మన్‌గా నడుపూరు సత్యం విద్యావాసి, రాణి సర్కార్ చానల్ చైర్మన్‌గా మరడ అప్పలనాయుడు, వైస్ చైర్మన్‌గా రంభ బాస్కరరావు, పాచలవలస వట్టి చానల్ చైర్మన్ సుందరి సత్యం, మరడాం రాజు ట్యాంకు చైర్మన్‌గా దుప్పటి చిన్నంనాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ప్రశాంతంగా ముగిసిన సాగునీటి సంఘాల ఎన్నికలు

**లక్కవరపుకోట, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**

మండలంలో 18 సాగునీటి సంఘాల ఎన్నికలు ఎన్నికల అధికారులు పోలీసులు ప్రజల సౌజన్యంతో ప్రశాంతంగా ముగిశాయి. జల యాజమాన్య సహాయక ఇంజనీరు కాంట్రేకులు హనుమంతురావు విలేకర్లకు తెలిపారు. తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ వీరభద్రపేట, కొట్యాడ గ్రామాలలో కావాలని సమయం మించిన తరువాత నామినేషన్లు వేయడం కోసం వచ్చి ప్రభుత్వ అధికారులను తప్పదారి పట్టించడం కోసం కొంత రభస చేశారని మిగిలిన అన్ని గ్రామాలలో సజావుగా ఓటింగ్ జరిగిందన్నారు. కావాలని కొందరు అధికారుల్ని తప్పుదొవ పట్టించే ఆరోపణల్ని మేము పరిగణలోకి తీసుకోమని ప్రభుత్వం ఆదేశాలు సూచనల ప్రకారం నడుచుకుంటామని ఆయన తెలిపారు. నీటి సంఘాల ఎన్నికల్లో అధిక శాతం ఏకగ్రీవం అయ్యాయి. కొన్ని గ్రామాలలో మాత్రమే ఓటింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో అధికారి పార్టీ మద్దతు దారులే ఎక్కువ అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎక్కువ మంది ఎన్నుకోబడ్డారు.

## అన్ని నీటి సంఘాలు తెలుగుదేశం పార్టీ కైవసం

**గరుగుబిల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**



మండలంలో శనివారం నీటి సంఘు ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో మేజర్ మూడు మీడియం ఒకటి చెరువు 13 సంఘాలకు ఎన్నికలు జరిగాయి. మేజర్ సంఘాలు ఒకటి కొత్తూరు నీటి సంఘానికి అధ్యక్షుడు పల్ల పాపినాయుడు, ఉపాధ్యక్షుడు కండేన బలరామనాయుడు, కొత్తపల్లి సంఘానికి అధ్యక్షుడు గొట్టాపు లక్ష్మనాయుడు ఉపాధ్యక్షుడు మజ్జి సత్యం దాసరి శంకరరావు మూడు సంఘాలు ఏకగ్రీవంగా ఎన్నికైన వి.అలాగే మీడియం వట్టిగ్గ ప్రాజెక్టు, మైనర్ ప్రాజెక్టు చెరువులు 13 ఏకగ్రీవం గంగ సాగరం చెరువు గంటపల్లి నాయుడు, ఉపాధ్యక్షుడు జాగాన తిరుపతిరావు, సన్యాసిరాజుపేట గ్రామానికి చెందినవి. దలైవలస, కొంకమయ్య చెరువు అధ్యక్షుడు గులిపల్లి శివున్నాయుడు. ఉపాధ్యక్షుడు దత్తి నారాయణ, మిగిలిన చెరువులు అధ్యక్ష ఉపాధ్యక్ష తెలుగుదేశంపార్టీ కైవసం చేసుకుంది. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నాయకుల ఉమ్మడి జిల్లా మాజీ వైస్ చైర్మన్ మారడాన తవిటినాయుడు, మాజీ ఎంపిపి ద్వారపురెడ్డి ధనుంజయరావు, తెలుగుదేశంనాయకులు పాల్గొన్నారు.

## సజావుగా సాగిన నీటిసంఘాలు ఎన్నికలు

**బొబ్బిలి, డిశంబర్ 14ప్రభాతవార్త**

బొబ్బిలి మండలంలో సజావుగా నీటి సంఘాలు ఎన్నికలు నిర్వహన జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుధీర్ కుమార్ తెలియజేసారు. మండలంలో 18 సంఘాలకు ఎన్నికలు నిర్వహించగా 17 సంఘాలు ఎన్నికలు జరిగాయని, 5 చానల్, 13 చెరువులకు ఎన్నికలు నిర్వహించారు. 1 చింతాడ నరసప్ప చెరువు వారిలో సయోధ్యకుదరక ఎన్నిక సాగలేదని అన్నారు. 17 సంఘాలు ఎన్నికలు నిర్వహించామని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ, తాహాశీల్థార్ ఎం శ్రీను, డిటిలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పించుకునే తిరిగే అవసరం నాకు లేదు : తహాశీల్దార్ ఇబ్రహీం

**మక్కువ, డిసెంబర్ 14 ప్రభాతవార్త**




శనివారం జరిగిన ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై ఆయా పోలింగ్ బూత్‌లను పరిశీలించేందుకు శుక్రవారం మద్యాహ్నం వెళ్లం జరిగిందని అంతేగాని ఎక్కడికి పారిపోలేదని, ఒకవేళ కనబడకపోతే నా భార్య పిల్లలు పోలీసులు ఫిర్యాదు చేస్తారు గానీ రాజకీయ పార్టీలుకి ఏం సంబందమని ఆయన అన్నారు. పోటీ చేసేవారు వారి హక్కులు ప్రకారం ఆందోళన చేయడం పరిపాటి అని అలాగని వారు చేసే ఆరోపణలలో వాస్తవం లేదన్నారు. టీడీపీ తరపున పోటీ చేసే వారికి శుక్రవారం రాత్రి నో డ్యూయల్ ఇచ్చానని ఆరోపించడం సరికాదని పనసభద్రబూత్ పరిశీలన రాత్రం ఆరు గంటల పైబడిందని అనంతరం సమయంలో కలెక్టర్ మీడియా కాన్ఫరెన్స్‌లో పాల్గొనడం కూడా జరిగిందని తెలిపారు. పోటీలో పాల్గొనే వ్యక్తులు తప్పకుండా రశీదులు చూపించాలని ఎన్నికల జీవోలో ఉందన్నారు. తహాశీల్దార్ ఇరిగేషన్ డిఈ సురేష్‌ను అడిగి వివరాలు సేకరించారు.

## వైఎస్సార్‌సిపి నాయకుల మాటలు విడ్డూరం

**చీపురుపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త**




జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన దర్నా కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు మాటలు విడ్డూరంగా ఉన్నాయని జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి విసిరిగిరి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సా ఆర్‌సిపి నాయకులు ప్రభుత్వం రైతుల దాన్యం కొనలేదని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతుల దాన్యం కొనలేదని రైతు పక్షాన నిలబడతామని ప్రగ్బాలు పలికిన వైసిపి నాయకులు మాటలు వింటుంటే విడ్డూరంగా ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి రైతుల భూమి ఖ్కులను కాపాడాలని ఉద్దేశ్యంతో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని, మ్యుటేషన్ లేనివి, కబ్జాలు గుర్రైనటువంటి భూములన్నింటిని ఈ రెవెన్యూ సదస్సులో భాగంగా రైతులకు న్యాయం చేసి దిశలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రైతులు ధాన్యాన్ని నియోజకవర్గంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం కొనుగోలు జరిగిందనిఈ జిల్లాలో లక్ష మూడు వేల మెట్రిక్ టన్నులను ప్రభుత్వం సేకరించి 230 కోట్లు రూపాయలు రైతులు ఖాతాలో జమ చేయడం జరిగిందని విష్ణగిరి తెలిపారు. ఓటమి ప్రభుత్వంలో రైతులు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. పార్టీ మనుగడ కాపాడుకోవడం కోసం వైఎస్సార్‌సిపి నాయకులు లేనిపోని నిందలను ఈ కూటమి ప్రభుత్వం మీద వేయడం సరికాదని నిజ నిజాలు తెలుసుకుని మాటాల్దఆలని, ప్రభుత్వం వచ్చినా ఆరు నెలల్లోనే సంక్షేమం అభివృద్ధిని చూపించామని విసినిగిరి అన్నారు. ఈ సందర్భంలో జనసేన రాష్ట్ర ప్రచార కమిటీ ఉమ్మడి విజయనగరం జిల్లా కో ఆర్డినేటర్ కోట్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులకు అన్యాయం జరిగిందని 2014లో వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఆదరణ1, ఆదరణ2 పథకాలను ప్రవేశ పటెట్టి రైతులకి పనిముట్లను అందించడం జరిగింది కానీ 2019లో వచ్చిన జగన్ ప్రభుత్వం దానిని రద్దు చేయడం జరిగిందని రైతులకి అన్యాయాన్ని కలిగించిందని పావలావడ్డీ రునాఇ్న కూడా అందించ లేదని ధరల స్థిరీకరణ నిధగా కూడా ప్రవేశ పెట్టలేదని, తోటపల్లిని మద్యలోనే వదిలేసి పంట పొలాలకు సకాలంలో నీరు రాకపోవడం వల్ల రైతులు అవస్థ పడ్డారని, కూటమి ప్రభుత్వం చాలా లక్ష్యాలను పట్టుకుని రైతులకు న్యాయం చేసి దిశలో పరిపాలన చేస్తుందని సంక్షేమ అభివృద్ధి వైపు బాటలు వేస్తుందని వైసిపి నాయకులు దుష్ప్రచారాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తునానరని మీడియా ముఖంగా మాట్లాడారు.

## సాగునీటి ఎన్నికలు ప్రశాంతం

**బలిజిపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**



మండలంలో వివిధ గ్రామాల్లో నీటి సంఘాలు ఎన్నికలు శనివారం ఆయా గ్రామాల్లో నిర్వహించడం జరిగింది. 120 స్థానాలకు గూడును 12 స్థానాలు 102 స్థానాలు ఎన్నికగా ఏకగ్రీవం కాగా ఐదు సంఘాలకు ఎన్నికలను మాత్రమే నిర్వహించారు. మిగతా సంఘాలన్నీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలియజేశారు. మూడు స్థానాల్లో పూర్తిగా ఎన్నిక జరగలేదన్నారు.

## 11 చెరువులకు ప్రశాంతంగా ఎన్నికలు

### తిరుమల గెడ్డ కమిటి అధ్యక్షుడుగా సత్యనారాయణరాజు



**నెల్లిమర్ల, డిసెంబరు 14 ప్రభాతవార్త**

మండలంలోని 11 చెరువులకు సంబంధించి సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం 14 చెరువుల ఉండగా, వాటిలో సారిపల్లి పంచాయితీ పరిధిలోని కుదిపి చెరువు ఆయకట్టు తారక రామ రిజర్వాయర్ గర్భంలో కలిసిపోవడంతో ఆ ఎన్నికను అధికారులు నిలిపివేశారు. అలాగే మిగిలిన 13 చెరువుల ఎన్నికల్లో సీతారామునిపేట, తంగుడుబిల్లి ఎన్నికల నిర్వహణకు సభ్యులు హాజరుకాక పోవడంతో కోరం లేక ఎన్నికలను నిలిపివేశారు. మిగిలిన 11 చెరువులకు సంబంధించి సాగునీటి సంఘ ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిశాయి. కాగా కొత్తపేట సాగునీటి సంఘ అధ్యక్షుడుగా సువ్వాడ ఆదినారాయణ, ఉపాధ్యక్షురాలిగా పిన్నింటి రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి, డిప్యూటీ తహసీల్దార్ వివిఆర్ జగన్నాధరావు తెలిపారు. సభ్యులుగా గురాన సూర్య నారాయణ, అట్టాడ సూర్యుడు, కెల్ల తాత, సువ్వాడ పార్వతి ఎన్నికయ్యారని ఆయన తెలిపారు. విజేతలకు తహసీల్దార్ బి.సుదర్శనరావు, ఎన్నికల అధికారి జగన్నాధరావు ధృవీకరణ పత్రాలను అందజేశారు. నెల్లిమర్ల, పూసపాటిరేగ మండలాల సరిహద్దుల్లో ఉన్న తిరుమల గెడ్డ రిజర్వాయర్ సాగు నీటి సంఘ అధ్యక్షుడుగా దంతులూరి సత్యనారాయణ రాజు, వైస్ చైర్మన్‌గా రెడ్డి అప్పలనాయుడు ఎన్నికయ్యారు. టిసి మెంబర్లుగా నడిపేన అప్పలస్వామినాయుడు, వాల్లి అప్పలనాయుడు, మామిడి శంకరరావు, పెద్దింటి సత్యం తదితరులు ఎన్నికయ్యారు. వీరికి ఎన్నికల అధికారి ధృవీకరణ పత్రాలను అందజేశారు. విజేతలను టిడిపి నాయకుడు దంతులూరి సూర్యనారాయణరాజు,దురగాసి సూర్యారావు,నడిపేన రమేష్, కోండ్రు సురేష్ తదితరులు అభినందించారు. కొండగుంపాం చెరువు సాగునీటి సంఘం అద్యక్షుడుగా పతివాడ ఆదినారాయణ,ఉపాధ్యక్షుడుగా, మైపాడ అప్పలస్వామి ఎన్నికయ్యారు. వీరిని పతివాడ గోవిందరావు, పతివాడ అప్పారావు, మొయిద లక్ష్మణరావు అభినందించారు.

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను కలిసిన వీరేష్‌దేవ్

**కురుపాం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



రాష్ట్ర విద్యా, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌ని ఉండవల్లిలోని వారి నివాసంలో కలిసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్‌చంద్రదేవ్ మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. కురుపాం నియోజకవర్గం పార్వతీపురం జిల్లా విశేషాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అరుకు పార్లమెంటు పరిధిలోని గిరిజన సంక్షేమం, అభివృద్ధి చర్చించారు. ముఖ్యంగా కురుపాం నియోజకవర్గంలో గల సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు గుమ్మిగెడ్డపై అసంతృప్తిగా మిగలిపోయిన వంతెన పనులు పూర్తి చేయమని కోరారు.

## పేరిపి సంఘ అధ్యక్షుడిగా ఎలకల

**చీపురుపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



మండలంలోని పేరిపి నీటి సంఘం అధ్యక్షుడిగా తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు రిటైర్డ్ ఆడిటర్, ఎలకల అప్పారావు నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం పేరిపి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల ఈవోపిఆర్‌డి ఇప్పలవలస సురేష్ ఆధ్వర్యంలో నీటి సంఘ అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పేరుకు నీటి సంఘానికి సంబందించిన అన్ని డైరెక్టర్లు ఏకగ్రీవం అయ్యాయి. నీటి సంఘం అధ్యక్షుడిగా తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు ఎలకల అప్పారావు నాయుడు ఏకగ్రీవగా ఎన్నికైనట్లు ఈవోపిఆర్‌డి చెప్పలవలస సురేష్ తెలిపారు. ఎలకల అప్పారావు నాయుడు 1982 నుంచి తెలుగుదేశంపార్టీకి ఎన్నో సేవలు అందించారు. తన సతీమణి ఎలకల శాంతమ్మ గ్రామ సర్పంచ్‌గా సేవలు అందించారు. గతంలో కూడా అప్పారావు నాయుడు నీటి సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా బాధ్యతలు నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడైన అప్పారావు నాయుడుకు పదం వరించడం పట్ల పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మోపాడ తేజేశ్వరరావు, కోరాడ కోటి, ఎలకల అప్పలనాయుడు, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## ప్రశాంతంగా నీటి సంఘాల ఎన్నికలు

**రామభద్రపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఏడొంపుల గెడ్డ అనకట్ట, పెద్దగెడ్డ ప్రాజెక్టు రామభద్రపురం, కొట్టక్కి నీటి యాజమాన్య సంఘాల కమిటీలకు ఎన్నికలు జరగగా ఏడొంపుల గెడ్డ కోటశిర్లాం కమిటీ, పెద్దగెడ్డ ప్రాజెక్టు రామభద్రపురం కమిటీ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా తెలుగుదేశంపార్టీ సానుభూతి పరులు కైవసం చేసుకున్నారు. కొట్టక్కి కమిటీ 12 టిసిలకు ఎన్నిక జరుగుగా తారాపురం పరిధిలో మూడు, మోసూరు పరిధిలో మూడు జన్నివలస పరిధిలో రెండు టిసిలు టీడీపీ, కొట్టక్కి పరిధిలో నాలుగు వైకాపా కైవసం చేసుకున్నారు. స్థానికంగా చిన్న చిన్న అపోహాలతో గొడవలు జరిగిన ఇరు పార్టీల నాయకులు సమన్వయంగా ప్రశాంతంగా ఎన్నికలు ఏకగ్రీవగా ఎంపిక చేసుకున్నారు. రామభద్రపురం సంఘానికి పూడి రామినాయుడు అధ్యక్షునిగా మజ్జి రాము ఉపాదయక్షునిగా కోట శిర్లాంసంఘానికి తాడ్డి శ్రీనివాసరావు అధ్యక్షునిగా తాడుతూరి శ్రీను ఉపాధ్య క్షునిగా కొట్టక్కి సంఘానికి మలిచర్ల జగదీశ్వరరావులు తెలుగుదేశంపార్టీ చెందిన వారు కొట్టక్కి సంఘ ఉపాధ్యక్షునిగా వైకాపాకు చెందిన ముల్లు లక్ష్మనాయుడు ఎన్నికయ్యారు. మండల తహాశీల్దార్ ఆకుల సులోచనరాణి, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎం.రత్నం, ఇరిగేషన్ పెద్దగెడ్డ ప్రాజెక్టు ఏఈ జి.వెంకటరావు, ఆర్.డబ్ల్యు.ఎస్ ఏఈ కె.పవన్‌కుమార్, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం సీనియర్ నాయకుడు చొక్కాపు శ్రీరాములునాయుడు, ఐసిడిఎస్ సూజర్‌వైజర్ సూర్యకుమారి, దుప్పలపూడి పంచాయతీ కార్యదర్శి కె.సతీష్ గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈఎన్నికలను స్థానిక ఎమ్మెల్యే బేబినాయన నాయకత్వంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి ముచ్చర్లవలస సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ఐటి మంత్రిని కలిసిన టీడీపీ నేత గొంప



**శృంగవరపుకోట, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యాఐటిశ్యాఖ మంత్రి నారా లోకేష్ బాబును ఉండవల్లిలోని తన స్వగృహంలో రాష్ట్ర టీడీపీ పార్టీ అధికార ప్రతినిధి గొంప కృష్ణ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్.కోట నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని లోకేష్‌బాబును గొంప విజ్ఞప్తి చేశారని సమాచారం. ఈ కార్యక్రమంలో గొంప వెంట పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా నీటి సంఘాలు ఎన్నికలు



**కురుపాం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

కురుపాం మండలంలో పలు నీటి సంఘాలు ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. శనివారం జరిగిన ఎన్నికల్లో లంకెలు చెరువు ఆయకట్టు దారు కమిటీ చైర్మన్‌గా గాడు తిరుపతి, నూలుగెడ్డ ఆయకట్టు కమటీ చైర్మన్‌గా బరాటం పార్థసారధి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## సెలవు దినాల్లోనూ ప్రత్యేక తరగతుల బోధన

**నెల్లిమర్ల, డిసెంబరు 14 ప్రభాతవార్త**



మండలంలోని తంగుడుబిల్లి ఉన్నత పాఠశాలలో శత శాతం ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ప్రధానంగా శలవు దినాల్లో కూడా పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. శనివారం రెండో శనివారం శలవు దినం అయినప్పటికి ఆ పాఠశాల గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్య ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ప్రశంసలు అందుకున్నారు.ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్.ఎం కోల వెంకటలక్ష్మి పర్యవేక్షణలో ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయి.జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యాలనాయుడు ఆదేశాల మేరకు పదో తరగతి పరీక్షల్లో శత శాతం ఫలితాల సాధనకు వంద రోజులకార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్య తెలిపారు. అలాగే ఇటీవల విద్యార్థులకు ఎంఇఓ చేతుల మీదుగా గణిత దీప్తి స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆయనతెలిపారు.

## మైనర్లు వాహనాలు నడుపరాదు : ఎస్.ఐ



**రామభద్రపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

18 సంవత్సరాల లోపు మైనర్లు వాహనాలు నడపరాదని అలా నడిపితే చట్టపరంగా వారి తల్లిదండ్రులు శిక్షార్హులవుతారని స్థానిక పోలీస్ ఎస్.ఐ వెలమల ప్రసాద్ హెచ్చరించారు. శనివారం సాయంత్రం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో యువత, విద్యార్థులకు ఆయన రహదారి భద్రతపై, మత్తు పదార్థాల నివారణపై సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయస్సులోనే మత్తు పదార్థాలకు బానిలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఏదైతే సాధించాలని అనుకుంటామో దానిపై గురిపెట్టి లక్ష్యాన్ని చేరుకోవడానికి కృషి చేయాలని అన్నారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, దాని వల్ల ప్రమాదాలు జరిగేటప్పుడు ప్రాణహాని ఉండదన్నారు. అనంతరం మద్యం ముట్టమని, మత్తు పదార్థాల జోలికి పోనని, రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేయించారు.

## నీటి సంఘాల ఎన్నికల అధికార పార్టీ కనుసన్నల్లో జరిగాయి..

**లక్కవరపుకోట, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



మండలంలో ఆదివారం జరిగిన సాగునీటి సంఘాల అద్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు అధికార టీడీపీ పార్టీకి అనుకూలంగా జరిగాయని ఎక్కడ చూసినా ఓటర్లను భయ భ్రాంతులకి గురి చేసి నామినేషన్స్ వేయకుండానే ఏకగ్రీవాలు అని ప్రకటించుకున్నారని కొట్యాడ గ్రామ మాజీ సర్పంచ్ వైసిపి నాయకులు జగన్నాథం ప్రస్తుతం గ్రామ సర్పంచ్ భర్త వైసిపి నాయకులు కొట్యాడ మహేష్‌లు ఆరోపించారు. కల్లెంపూడి కొట్యాడలో ఎవరూ నామినేషన్స్ వేయక పోయినా ఎన్నికలు ముగిశాయని అధికారులు ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. ఈ ఎన్నికలు స్కమంగా నిర్వహించలేదని వారు ఆరోపించారు. అయితే అధికారులు మాత్రం వీరి మాటలని కొట్టిపారేశారు. అంతా సజావుగా జరిగిందని కేవలం కల్లెంపూడి, కొట్యాడలో డైరెక్టర ఎన్నికకు నామినేషన్స్ రాలేదని అధ్యక్ష, ఉపాధ్యక్షుడు నామనేషన్స్ వచ్చాయని కేవలం రెండు డైరెక్టర్‌లకు తప్పితే అన్నింటా ఎన్నికలు సక్రమంగా నిర్వహించామని తెలిపారు.

## వల్లరిగొడబ గ్రామంలో నీటి సంఘం ఎన్నికలు



**గరుగుబిల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

వల్లరిగొడబ గ్రామంలో జరిగిన నీటి సంఘం ఎన్నికల్లో రౌతు గోవింద నాయుడు సర్పంచ్ ఆధ్వర్యంలో నీటి సంఘం అధ్యక్షుడిగా ఉడుగు గోవింద నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రౌతు పోలినాయుడు ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. భూసాల సింహాచలం రౌతు సాంబమూర్తి, మదాపు కృష్ణంనాయుడు, వావెలపల్లి సింహాచలం నీటి సంఘం సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది.

## రాష్ట్రంలో ఒడియా విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి



కంచిలి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

కంచిలి రాధాకృష్ణ దేవాలయం ప్రాంగణంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (అపోటా) ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాస్కర్ పాడి, బృందావన్ దొళాయి మాట్లాడుతూ రాష్ట్రంలో ఒడియా విద్యకు ప్రాధాన్యత ఇచ్చి ఒడియా మాధ్యమం కొనసాగించాలని, రాష్ట్రంలో ఉన్న ఏకైక ఒడియా మైనార్టీ ఒడియా టీచర్స్ అసోసియేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న సమావేశానికి ఆహ్వానించి మా సమస్యలు తెలిపేందుకు అవకాశం కల్పించాలని, విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ఒడియా ప్రాథమికోన్నత పాఠశాలలు కొనసాగించి అవసరమైన ఉపాధ్యాయులను కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఒడియా ఉపాధ్యాయులను నియమించాలని పిపి-1, పిపి-2 పాఠశాలలో ఒడియా ఉపాధ్యాయులను నియమించాలని, ఒడియా అంగనబడి విద్యార్థులకు తెలుగు పుస్తకాలను ఒడియాలో అనువాదించి ఒడియా భాషాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (అపోటా) రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ పాడీ, ప్రధాన కార్యదర్శి బృందావన్ దొళాయి, కంచిలి మండల శాఖ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ పాడి, కార్యదర్శి భగీరధి నాయక్, ఉపాధ్యక్షుడు త్రినాధ్ సాహు, గోపబంధు గౌడ, శరత్‌చంద్ర బెహరా, సురేష్ పండా, నయన పండా, జనార్ధన పాణిగ్రాహి, ప్రదీప్ మండల్, ప్రశాంత్ పాడి, సుదామ్ నాయక్, మురళీనాయక్, ప్రసన్న ప్రధాన్, కంచిలి మండలం ఒడియా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పోస్టులపై జాగ్రత్త : డిఎస్పీ వెంకట అప్పారావు



శ్రీకాకుళం, డిసెంబర్ 14 ప్రభాతవార్త

సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేటప్పుడు వ్యక్తిగత విమర్శలకు పోకుండా జాగ్రత్త పాటించాలని కాశీబుగ్గ డిఎస్పీ వెంకట అప్పారావు అన్నారు. శనివారం కంచిలి పోలీస్‌స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ముందుగా స్థానిక పత్రిక విలేకర్లు కడప సాక్షి విలేకరిపై జరిగిన దాడి సంఘటనను వినతిపత్రం ద్వారా డిఎస్పీకు అందజేశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్ట చర్యలు చేపట్టామని ఇటీవల వరుసగా గంజాయి కేసులు నమోదు అవుతున్నాయని యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి అమ్మకాలు జరిపినా, తీసుకున్నా చర్యలు తప్పవని, నాటుసారాపై కూడా ప్రత్యేక టీములు ద్వారా దాడులు జరుపుతున్నామని అన్నారు. దాబా హోటళ్లలో తనిఖీలు చేపడుతున్నామని, మద్యం దొరికిన కేసులు నమోదు చేస్తామని అన్నారు. మీడియా ప్రతినిధులు వాస్తవాలు తెలుసుకుని పోస్టులు పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో సోంపేట సీఐ మంగరాజు, పోలీస్ సిబ్బంది, విలేకర్లు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు సరికావు

### కడప సంఘటనపై ఖండించిన జర్నలిస్ట్ సంఘం



కంచిలి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రంలో ఇటీవల జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు సరికాదని కంచిలి, కవిటి, సోంపేట జర్నలిస్ట్ సంఘాలు ముక్తకంఠంగా ఖండించింది. శనివారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎన్.రమేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తూ కడప జిల్లాలో సాక్షి విలేకరిపై అధికారపార్టీ నాయకులు దాడి చేయడం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు ప్రత్యేక చట్టం అమలు పర్చాలని కోరారు. దీనిపై తహశీల్దార్ స్పందిస్తూ పత్రిక విలేకర్లు వినతిపత్రాన్ని ఉన్నతాధికారులకు పంపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాక్షి, ఇతర విలేకర్లు కె.నవీన్‌కుమార్, మద్దిల కేశవరావు, పూడి శ్రీహరి, భావన శ్రీకాంత్, తిరుపతి, బాబూరావు,పడాల నరేష్, మాదిన ప్రసాద్, సంతోష్, త్రినాధ్, రాంబాబు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రరావు కుటుంబాన్ని పరామర్శించిన తిలక్



కోటబొమ్మాళి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

మండలం శ్రీజగన్నాధపురం పంచాయతీ రామకృష్ణాపురం గ్రామ వార్డు మెంబర్ మెట్ట చంద్రరావు తండ్రి మెట్ట మల్లేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పేరాడ తిలక్ శనివారం పరామర్శించారు. మల్లేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రరావుకు తండ్రి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూక సత్యరాజు, వార్డు సభ్యులు కృష్ణమూర్తి, వైకాపా నేతలు మూల చంద్రరావు, మెట్ట అప్పలనాయుడు, దుంపల వెంకన్న, అవల పోలినాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## నీటి సంఘాల ఎన్నిక ఏకగ్రీవం



కోటబొమ్మాళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాల్లో శనివారం జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపర్చిన వ్యక్తులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు కిష్టుపురం నీటి సంఘానికి అధ్యక్షుడుగా బాడాన రమణమూర్తి, ఉపాధ్యక్షులుగా చల్ల ముసలినాయుడుల తో పాటు పలువురు టీసీలు ఎంపికయ్యారు. హరిశ్చంద్రపురం నీటి సంఘానికి అధ్యక్షుడుగా తిర్లంగి విశ్వనాథం, ఉపాధ్యక్షుడుగా పూతి వెంకటేశ్వరరావు, దంత సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా బోర ఆనందరావు, దండుపాటి రాము, నిమ్మాడ సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కింజరాపు హైమావతి, కింజరాపు మల్లేశ్వరరావు, గంగారం సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కర్రి అప్పారావు, నేతింటి నీలకంఠేశ్వరరావు, పట్టుపురం సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కొత్తకోట కృష్ణారావు, పల్లి పాపయ్య, సౌడాం సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా పల్లి రాంబాబు, పట్ట సింహాచలం, తిలారు సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా బొజ్జ లక్ష్మణరావు, తర్ర శిమ్మన్న, కొత్తపల్లి సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా శిమ్మ సింహాచలం, రొక్కం శివాజీరావు, యలమంచిలి సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కవిటి రామయ్య, కూన కళావతి, తాటిపర్తి సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా మెండ పాపారావు, పల్లి ముఖలింగంలు ఎన్నికయ్యారు. వీరందరికీ ఎలక్షన్ అధికారులు, పోలింగ్ అధికారులు నియామకపత్రాలు అందజేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై వి.సత్యనారాయణ, పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## శ్రీకాకుళంలో గోద్రేజ్ ఇంటీరియో కిచెన్ స్టోర్ ప్రారంభం

అరసవిల్లి డిసెంబర్ 1 ప్రభాతవార్త

గోద్రెజ్ ఎంటర్‌ప్రైజెస్ గ్రూప్‌లో భాగమైన గోద్రెజ్ అండ్ బోయ్స్‌కు చెందిన ప్రముఖ హోమ్, ఆఫీస్ ఫర్నిచర్ బిజినెస్ యూనిట్ గోద్రెజ్ ఇంటీరియో తన మొదటి కిచెన్ స్టోర్‌ను శ్రీకాకుళంలో ప్రారంభించింది. ఈ సందర్భంగా గోద్రెజ్ ఇంటీరియో కన్స్యూమర్ విభాగ ప్రాంతీయ ప్రతినిధి డా.దేవ్ నారాయణ్ సర్కార్ మాట్లాడుతూ ఇది 750 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉందన్నారు. శ్రీకాకుళంలో తమ మొదటి స్టోర్ ప్రారంభోత్సవం ద్వారా ప్రీమియం నాణ్యత, కార్యాచరణ, వంటగదిని ఉన్నతీకరించడంలో గోద్రెజ్ ఇంటీరియోకు ఉన్న నిబద్ధతను చాటి చెబుతుందన్నారు. నాణ్యత, విలక్షణమైన డిజైన్, ప్రత్యేకతలతో షోరూమ్‌లో ఏర్పాటు చేసిన ఆధునిక భారతీయ వంటశాలలు వినియోగదారులకు లీనమయ్యే షాపింగ్ అనుభవాన్ని అందిస్తాయన్నారు. స్ఫూర్తిదాయకమైన వాతావరణాన్ని పెంపొందిస్తూ, విస్తృత శ్రేణిలో ఎంపిక చేసుకునేందుకు వినియోగదారునికి సాధికారత కల్పించడమే తమ లక్ష్యం అన్నారు. మార్కెట్‌లో వచ్చే ఆర్థిక సంవత్సరం (ఎఫ్ వై 25) నాటికి స్టోర్ ఆదాయం ఏడాదికి రూ.60 లక్షలకు చేరుతుందని తాము భావిస్తున్నామన్నారు.

## నవజాత శిశు అంబులెన్స్‌లో మెరుగైన వైద్యం



సీతంపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

నవజాత శిశువుల అంబులెన్స్‌లో అప్పుడే పుట్టిన పసి బిడ్డకు మెరుగైన వైద్యం అదించి ప్రాణాలను కాపాడారు. శనివారం సీతంపేట మండలం తోటగూడ గ్రామానికి చెందిన సవర శారద రెండో కాన్పు నిమిత్తం సీతంపేట ఏరియా ఆసుపత్రిలో చేరింది. తెల్లవారుజాము నుంచి నొప్పులు ఆగి వస్తుండడంతో ఉదయం 10 గంటల సమయంలో పండంటి బాబుకు జన్మనిచ్చింది. అయితే నవజాత శిశువు ఉమ్మనీరు త్రాగడం వలన పుట్టిన వెంటనే ఏడవలేదు. ఎటువంటి కదలికలు లేకపోవడంతో చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ సుభాష్, డాక్టర్ మనోజ్‌కుమార్ బేబీకు ఇన్క్యూబేట్ చేసి శ్రీకాకుళం రిమ్స్‌కు రిఫర్ చేశారు. ఆ సమయంలో నవజాత శిశు అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి జి.గణపతి, పైలట్ మురళి స్పందించి బేబీను అత్యవసర చికిత్స అందించారు. పసిబిడ్డ ప్రాణాలు కాపాడడంతో బిడ్డ తల్లిదండ్రులు అంబులెన్స్ సిబ్బందికి అభినందించారు.

## పీవీ ఈతమానుగూడలో విద్యుత్ బిల్లు దగ్ధం



సీతంపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో 200 యూనిట్లుకు తక్కువగానే విద్యుత్ వాడుతున్నప్పటికీ అధికంగా విద్యుత్ బిల్లులు వస్తున్నాయని దీనికి వ్యతిరేకిస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పీవీ ఈతమానుగూడలో విద్యుత్ బిల్లు దగ్ధం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సీపీఎం పార్టీకి చెందిన పలువురు పాల్గొన్నారు. గిరిజనులకు 200యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అధిక విద్యుత్ బిల్లులు వస్తున్నాయని గిరిజనులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పి.వీరన్న, పి.తోటన్న, సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 16 సాగునీటి సంఘాల ఎన్నిక ఏకగ్రీవం



ఇచ్ఛాపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

మండలంలో జరిగిన సాగునీటిసంఘాల ఎన్నికల్లో అన్ని సంఘాలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 16 సాగునీటి సంఘాలకు గాను ఒక్కో సంఘానికి ఆరుగురు డైరెక్టర్లుగా 96 మందిని ఎన్నుకోవల్సి ఉండగా లొద్దపుట్టినకు 1వ నెంబర్ టీసీనకు ఎవరూ నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో 95 మంది డైరెక్టర్లును ఎన్నుకున్నారు. హరిపురం రాజుఘాయి ఛానల్ నీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా దక్కత రామారావు, లండ రామారావు, శాసనాం ఛానెల్‌కు దూపాన మురళి, ఇసురు ఫకీర్, భిర్లంగి ఛానెల్‌కు మేరుగు హరికృష్ణ, లోకనాధ్ మహంతి, రత్తకన్న ఛానెల్‌కు బుగత జగన్నాయకులు, ఆశి శ్యాం, లొద్దపుట్టి ఛానెల్‌కు పరపటి పరశురాం, పైల పితాంబర్, బెల్లుపడ ఛానెల్‌కు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కొచ్చెర్ల ధనుంజయరెడ్డి, దుక్క రామారావురెడ్డి, ఈదుపురం ఛానెల్‌కు అంబటి ఈశ్వరరావు, అంబటి పూర్ణచంద్రరెడ్డి, కేశుపురం ఛానెల్‌కు దక్కత కామేశ్వరరావు, పిట్ట పురుషోత్తం, బూర్జపాడు ఛానెల్‌కు శివంగి జగ్గయ్య, ఈరోతు బాలరాజు, డొంకూరు ఛానెల్‌కు దున్న లోకనాథం, ఈరోతు లక్ష్మయ్య, తేలుకుంచి దొన్నాయి చెరువుకు పాల పురుషోత్తం, బచ్చు కుమారి, మండపల్లి భీంసముద్రం గెడ్డనకు జామి జోగమ్మ, హరంబో బెహరా, ముచ్చింద్ర దేవాలయం చెరువుకు సాడి బాలయ్య, రౌతురెడ్డిల మహాలక్ష్మి, ధర్మపురం పద్మపురం గెడ్డనకు పైల సోమయ్య, ఈసురు సారధి, పురుషోత్తపురం పిన్నాఘాయి చెరువుకు గాలి పాపారావు, కప్పల దేవరాజు, కేదారిపురం కొండగెడ్డ బట్టికి పొన్నగంటి దుదిష్టి, కూన నారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలన్నీ ప్రశాంతంగా ముగిసాయి. దాదాపు అన్ని నీటి సంఘాల్లో కూటమి అభ్యర్థులే స్థానాలన్నీ కైవసం చేసుకోగా ప్రతిపక్ష వైసీపీ పార్టీ ఎన్నికలను బహిష్కరిస్తూ పోటీకి దూరంగా ఉంది.

## డిఆర్‌యుసిసి సభ్యునిగా కట్టా సూర్యప్రకాష్



ఇచ్ఛాపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త

ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఖుర్దా డివిజన్ డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ (డిఆర్‌యుసిసి) సభ్యునిగా కట్టా సూర్యప్రకాశరావు నియమితులయ్యారు. ఈయన పదవీకాలం రెండేళ్లు ఉంటుంది. ఇప్పటి వరకు ఆయన జెడ్ఆర్‌యుసిసి సభ్యునిగా పని చేయగా మరోసారి డిఆర్‌యుసిసి సభ్యునిగా నియమించారు. 2008 నుంచి 2019 వరకు 5సార్లు డిఆర్‌యుసిసి సభ్యునిగా పని చేశారు. 6వ సారి నియమితులై డబల్ హ్యాట్రిక్ సాధించారు. రైల్వే సమస్యలపై పోరాడి ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## నాలుగు సంఘాలు టీడీపీకే



ఆముదాలవలస, డిసెంబర్ 14 ప్రభాతవార్త

నారాయణపురం ఆయకట్టు ఎడమ కాలువ పరిధిలో శనివారం జరిగిన ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. నారాయణపురం ప్రాజెక్ట్ పరిధిలో కొర్లకోట హైలెవల్ కెనాల్‌లో లెవల్ కెనాల్‌కు సంబంధించి రెండు సంఘాలు, తొగరాం, దూసి సంఘాలకు సంబంధించి ఎన్నికలను అధికారులు నిర్వహించారు. కొర్లకోట హైలెవల్ కెనాల్‌కు సంబంధించి అధ్యక్షునిగా సనపల ఢిల్లీశ్వరరావు, ఉపాధ్యక్షునిగా పిల్లా లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొర్లకోట నీటి సంఘం-2 సంబంధించి అధ్యక్షునిగా గురుగుబెల్లి అప్పలనాయుడు, ఉపాధ్యక్షునిగా బొడ్డేపల్లి దశరధ ఎంపికయ్యారు. తొగరాం నీటి సంఘానికి అధ్యక్షునిగా దేశలంక వెంకటరమణ, ఉపాధ్యక్షునిగా బుడుమూరు శ్రీరామమూర్తి, దూసి నీటి సంఘానికి అధ్యక్షునిగా హనుమంతు బాలకృష్ణ, ఉపాధ్యక్షునిగా గురుగుపల్లి రాజశేఖర్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారులు సంఘ సభ్యులకు, అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వారికి ధృవీకరణపత్రాలను అందజేశారు. ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పాండ్రంకి సత్యనారాయణ, ఎస్సై కె.వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. తహశీల్దార్ ఎస్.రాంబాబు ఎన్నికలు జరుగుతున్న తీరును పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, టీడీపీ సీనియర్ నాయకుడు తమ్మినేని అమర్నాధ్, తమ్మినేని నాని, సనపల ఢిల్లీశ్వరరావు, అన్నెపు భాస్కరరావు, సనపల అప్పలనాయుడు, సనపల నరసింహారావు, సనపల చెల్లమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



సీతంపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

మండలంలో కొత్తవలస, మర్రిపాడు గ్రామంలో శనివారం జరిగిన నీటి సంఘ ఎన్నికలు ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. కొత్తవలస నీటి సంఘం ఎనినకలకు సంబంధించి చిలకలబచ్చయ్ అధ్యక్షులుగా తౌరిక శ్రీరాములు, ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. మర్రిపాడు నీటి సంఘంకు సంబంధించి అనసూయ అధ్యక్షులుగా, ఎద్దు కృష్ణప్రసాద్ ఉపాధ్యక్షులుగా ఎంపికయ్యారు. వీరి ఏకగ్రీవ ఎంపిక పట్ల ఐటీడీపీ ఇన్‌చార్జ్ ఇ.మరక పవన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రంగనాధ, ఎస్సీ సెల్ గంట సుధ, సర్పంచ్ నీలయ్య, చంద్రశేఖర్, మురళీమోహన్, భారత్‌రాజు, సంధ్య, సర్వేశ్, ఉమ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నీటి సంఘం ఎన్నికలు

వీరఘట్టం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:



మండలంలోని శనివారం జరిగిన నీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. కంబర నీటి సంఘం అధ్యక్షులుగా పొదిలాపు విజయరమణి, నడిమికెల్ల నీటి సంఘం అధ్యక్షులుగా గుంట్రెడ్డి రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా యండ్రాపు కృష్ణ తెట్టంగికి అధ్యక్షులుగా పొట్నూరు సూర్యనారాయణ, ఉపాధ్యక్షులుగా బొత్స రామారావు, సంత నర్సిపురంనకు అధ్యక్షులుగా అల్లు సత్యంనాయుడు, ఉపాధ్యక్షులుగా చింత శంకరరావు, వీరఘట్టంకు అధ్యక్షునిగా చింత ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా యామల వెంకటరావు, కుంబిడి ఇచ్ఛాపురంనకు అధ్యక్షులుగా శంకరరావు, పాండురంగలు ఎన్నికయ్యారు. అలాగే విక్రంపురంనకు అధ్యక్షునిగా మాచర్ల నందీశ్వరరావు, వండవకు అధ్యక్షులుగా కడగల గణపతిరావు, ఉపాధ్యక్షులుగా దాసరి తిరుపతిరావు, చిదిమికి అధ్యక్షునిగా బౌరోతు సుజాత, నీలానగరంనకు అధ్యక్షునిగా బోర హరనాధ్, ఉపాధ్యక్షులుగా కనకల లక్ష్మీనారాయణ, నడుకూరుకు అధ్యక్షునిగా వెలగాడ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా బత్తుల అప్పలనాయుడు, కొట్టుగుమ్మడకు అధ్యక్షుడిగా కొంచాడ రామకృష్ణనాయుడు, ఉపాధ్యక్షులుగా రఘు మండల గౌరీశంకరరావు, తూడి నీటి సంఘం అధ్యక్షులుగా ఖండాపు హరిబాబులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలు పాలకొండ సబ్ కలెక్టర్ యశ్వంత్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో ప్రశాంతంగా జరిగాయి.

## సంతబొమ్మాళిలో పది నీటి సంఘాలు ఏకగ్రీవం



సంతబొమ్మాళి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

మండలంలోని తొమ్మిది మేజర్ సాగునీటి సంఘాలకు ఒక మైనర్ సాగునీటి సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. మండలంలోని మేఘవరంనకు బుడ్డెపు ఢిల్లేశ్వరరావు, ఉదయపురంనకు పట్నాన అప్పలరాజు, ఆర్.హెచ్.పురంనకు పోలాకి కృష్ణమూర్తి, ఉమ్మిలాడకు మూగు రామారావు, గోవిందపురంనకు రెడ్డి అప్పన్న, సంతబొమ్మాళికి అల్లు రమేష్‌కుమార్, దండుగోపాలపురంనకు లమ్మత చక్రవర్తి, తాళ్లవలసకు పంగ తవిటయ్య, మర్రిపాడుకు అట్టాడ జగన్నాధం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాకరాపల్లి మైనర్ సాగునీటి సంఘానికి అధ్యక్షునిగా పల్లి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పోతునాయుడుపేట మేజర్‌సాగునీటి ఏకాభిప్రాయం కుదరక వాయిదా పడింది.

శ్రీకాకుళం వార్త



## లింగాలవలసలో ఏకగ్రీవంగా నీటిసంఘం ఎన్నికలు



రేగిడి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

మండలం లింగాలవలస గ్రామంలో నీటి సంఘం ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో నీటి సంఘం అధ్యక్షురాలిగా కోడి శశికళ వెంకటప్పలనాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శశికళ వెంకటప్పలనాయుడు, సీనియర్ టీడీపీ నాయకులు సునీల్‌కుమార్‌లు మాట్లాడుతూ గత ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికలు రద్దు చేయడంతో సాగునీటి వనరుల నిర్వహణ ముందుకు సాగక రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ఎన్నికలు నిర్వహించడం శుభపరిణామం అని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో మున్ముందు అన్ని మంచి రోజులే అని అన్నారు. ఈ విజయానికి కృషి చేసిన జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు శశికళ వెంకట అప్పలనాయుడులు ధన్యవాదాలు తెలిపారు. నీటి సంఘం నూతన అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన శశికళ వెంకటప్పలనాయడు మాట్లాడుతూ ఏ నమ్మకంతో అయితే పదవి అప్పగించారో అదే నమ్మకంతో నమ్మకాన్ని వమ్ము చేయకుండా సేవలంది స్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు. వీరితో పాటు టీడీపీ సీనియర్ నాయకులు సునీల్‌కుమార్, వాసుదేవరావు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎస్సీ మాల ఆత్మీయుల వనభోజనాలు

రాజాం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

ఎస్సీ మాల ఆత్మీయుల వనభోజనాలు (పిక్నిక్)ను ఆదివారం పాలకొండ రోడ్డులో ఉన్న అయ్యప్పస్వామి గుడి ఎదురుగా తోటలో ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పిక్నిక్‌లో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, ఆడవాళ్ల ముచ్చట్లు, ఆటపాటలతో అందరినీ అలరించే విధంగా ప్రారంభమవుతుందని తెలిపారు. కావున ముందుగా ఆహ్వానం పంపిన ఎస్సీ మాల కులస్తులు అందరూ కూడా కుటుంబ సభ్యులతో పాల్గొనవల్సిందిగా నిర్వాహకులు కోరారు.

## కొత్తూరు సాగునీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా 'గోగుల', 'లోతుగెడ్డ'



కొత్తూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

కొత్తూరు గ్రామ సాగునీటి సంఘ ఎన్నికలు ఏకగ్రీవం కావడంతో ఉదారత, విధేయతలు మధ్య జరిగిన డ్రామాకు తెర పడింది. ఎన్నో ఏళ్లుగా ప్రజాసేవలో ఉంటూ తమ ఆస్తులను సైతం త్యజించిన గోగుల కుటుంబానికే రైతులు మొగ్గు చూపారు. అందరూ ఊహించినట్లే అధ్యక్షులుగా గోగుల చిట్టిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా 10 టీవీ మీడియా ప్రతినిధి లోతుగెడ్డ ఆనందరావు ఎన్నికయ్యారు. శనివారం స్థానిక కొత్తూరు హైస్కూల్‌లో కొత్తూరు నీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ఏకగ్రీవంగా ముగిసాయి. మొత్తం ఆరుగురు సభ్యులు ఉన్న కొత్తూరు నీటి సంఘంలో ఐదుగురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికవ్వగా ఒక సభ్యుని విషయంలో కాస్తా హైడ్రామా నెలకొంది. టీడీపీ పార్టీ కురువృద్ధులు పెద్దిన కులశేఖర్ ఆళ్వార్ అధ్యక్ష పదవిని ఆశించి పోటీలో నిలవగా ఆయనకు పోటీగా సారిపిల్లి నాగభూషణం బరిలో నిలిచారు. అయితే అనూహ్యంగా పెద్దిన కులశేఖర్ ఎన్నికలను బాయ్‌కట్ చేస్తున్నానని చెప్పి అక్కడ నుంచి వెళ్లిపోవడంతో ఎన్నికల అధికారి కాసేపు చూసి ఎన్నికల సమయం ముగియడంతో సారిపిల్లి నాగభూషణం ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. సాగునీటి సంఘం సభ్యులుగా లోతుగెడ్డ కృష్ణారావు, పెద్దకోట వైకుంఠరావు, లంకవలస సూర్యనారాయణ, సారిపిల్లి నాగభూషణం ఎన్నికయ్యారు.

## బూర్జలో ప్రశాంతంగా నీటి సంఘం ఎన్నికలు



బూర్జ, డిసెంబర్ 15 ప్రభాతవార్త

బూర్జ మండలంలో సాగునీటి సంఘం ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం 12 సాగునీటి సంఘాలకు టీడీపీ కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.12 ప్రాదేశిక నీటి సంఘం చైర్మన్లు వివరాలిలా ఉన్నాయి. డొంకలపర్త టీసీ పరిధిలో బెజ్జిపురం స్వామినాయుడు, బూర్జ గ్రామ పరిధిలో వేపార తవిటమ్మ, నీలదేవపురం పిసిని నీలకంతం, లంకం టీసీకి అచ్చంనాయుడు, లాభం గ్రామ పరిధిలో గుండు విష్ణు, ఏపీ పేట కడగల కృష్ణ, తోటవాడ గ్రామపరిధిలో గేదెల రమణమూర్తి, సింగన్నపాలెం గ్రామ పరిధిలో టెంకల శ్రీనివాసరావు, ఓ.వి.పేట గ్రామ పరిధిలో బి.వి.ఎస్.ఎన్.రాజు, కొండపేట గ్రామపరిధిలో దూబ బాలకృష్ణ, గుత్తావెల్లి గ్రామ పరిధిలో కొండయ్య, మామిడివలస గ్రామ పరిధిలో గోవింద సాహు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. మాజీ ఎమ్మెల్సీ విశ్వప్రసాద్, రాష్ట్ర మార్కెట్ ఫెడ్ డైరెక్టర్ అనేపు రామకృష్ణనాయుడు, మండల అధ్యక్షులు రాంజీ మరియు కూటమి నాయకులు అభినందనలు తెలిపారు. సీఐ సత్యనారాయణ, ఎస్సై ప్రవల్లిక గ్రామాల్లో పర్యటించి ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించారు.

## జలుమూరులో ఏకగ్రీవంగా నీటి సంఘ ఎన్నికలు



జలుమూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

మండలంలోని ఆరు నీటి సంఘాల్లో మేజర్, మైనర్ సంఘాల్లో 108 బీసీలకు శనివారం నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. నీటి సంఘాల్లో మేజర్‌కు చెందిన ఆరింటిలో కొమనాపల్లి నుంచి సాదు ఉమారావు, జలుమూరు జుత్తు అప్పలనాయుడు, గోటివాడ నుంచి మొయ్య శ్రీను, నగిరికటకం నుంచి మేరుగు అసిరినాయుడు, గుండువలస నుంచి పి.వెంకటరావు, తిమడాం నుంచి కింజరాపు సత్యనారాయణ, నీటి సంఘాలకు అధ్యక్షులుగా ఏకగ్రీవం అయ్యింది. అదే విధంగా ఉపాధ్యక్షులుగా కె.జనార్ధనరావు, దత్తు బాబు, బొమ్మాలి కృష్ణారావు ఏకగ్రీవమైంది. అదే విధంగా మైనర్ నీటి సంఘాలకు అధ్యక్షులు, ఉపాధ్యక్షులును ఆరింటికి ఏకగ్రీవం అయ్యింది. నీటి సంఘాల ఎన్నికలకు పక్కాగా ఏర్పాట్లును ఎమ్మార్వో జె.రామారావు ఆధ్వర్యంలో జరిపినట్లు పలువురు పేర్కొన్నారు. ముందు జాగ్రత్తగా పోలీస్‌శాఖ, ఇతర సిబ్బందితో సమన్వయంతో జరిపారు. నీటి సంఘాల ఎలక్షన్ జరుగుతున్నప్పుడు 144 సెక్షన్ కూడా సాయంత్రం వరకు విధించినట్లు ఎస్సై అశోక్‌బాబు తెలిపారు.

## క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్‌ను ఆవిష్కరించి నటొయోటా

శ్రీకాకుళం, డిసెంబర్ 14 ప్రభాతవార్త

కిర్లోస్కర్ మోటర్ గార టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకేఎం) "సెడాన్ టు ది కోర్"గా రూపొందించబడిన పూర్తి సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనాన్ని శుక్రవారం ఆవిష్కరించింది. ఈ సందర్భంగా టొయోటా కిర్లోస్కర్ మోటర్ ప్రాంతీయ ప్రతినిధి శబరి మనోహర్ మాట్లాడుతూ కార్బన్ న్యూట్రల్ లక్ష్యాలను సాధించడంలో తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, పూర్తి సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనం అధునాతన 5వ తరం హైబ్రిడ్ టెక్నాలజీని కలిగి ఉందన్నారు. ఈ కొత్త మోడల్ అత్యాధునికమైన సేఫ్టీ ఫీచర్లు, మెరుగైన ఎక్స్‌టీరియర్స్ ఇంటీరియర్‌లు, సౌకర్యవంతమైన సాంకేతికత అనుసంధానితతో సాటిలేని అధునాతనతను తెస్తుందన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

కావలెను

★ గంట్యాడ టోల్ ప్లాజా నందు పని చేయుటకు మాజీ సైనికుల నుండీ దరఖాస్తులను కోరుచున్నాము. వివరముల కొరకు మొబైల్ నెంబర్ 918318993915 తో సంప్రదించండి.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

15 -12pg 9 cheli.qxd:15 -12pg 9 cheli.qxd 1/1/02 6:21 AM Page 1



# ఆత్మవిశ్వాసం ఆమె అందం..

మోడలింగ్ రంగంలో అడుగు పెట్టే ప్రతి ఒక్కరి కల వేదిక ఖిమిస్ యూనివర్స్ఖి పోటీల్లో భాగంగా అందరినీ పరిచయం చేస్తున్నారు. అలా ఆమె పేరు వినబడగానే ఒయ్యారంగా వేదికపైకి వచ్చింది. బొల్లివ్యాధితో ఉన్న తనను చూసి అవాక్కయ్యారంగా, అంతలోనే ఆమె కళ్లనిండా కనిపించిన ఆత్మవిశ్వాసాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ప్రపంచ అందాల పోటీలో బొల్లి వ్యాధితో తొలి పోటీదారురాలిగా చరిత్ర సృష్టించింది. 34 ఏళ్ల లొజీనా సలా.

సంకల్పం, సానుకూల దృక్పథంతో ఏదైనా సాధ్యమే అనే లొజీనా ఈజిప్ట్ తరపున మిస్ యూనివర్స్ పోటీలో ఉంటుంది. ఖిఇది ప్రారంభం మాత్రమే... భవిష్యత్తులో మరిన్ని విజయాలు. సాధిస్తాఖినని గర్వంగా చెబుతున్న బొజీనాకు బాల్యం మాత్రం ఓ పీడకల. ఈజిప్టులోని అలెగ్జాండ్రియాలో పుట్టిన ఈమె తన ఎనిమిదేళ్ల వయసులో బొల్లి వ్యాధికి గురైంది. ఈమె ముఖం చేతులు, కాళ్లపై పెరిగిన తెల్లమచ్చలు చూసి అంటరాని వ్యాధి అంటూ భయంతో తోటిపిల్లలు స్నేహం చేసేవారు కాదు. మైదానంలోనూ అవే అవమానాలు, ఆత్మన్యూనతతో స్కూల్ నుంచి రాగానే తన గదికే పరిమితమయ్యేది.

**అంగీకరించా....** 15 ఏళ్ల వయసులో నన్ను నేను అంగీకరించడం మొదలు పెట్టా. ఇది శారీరకంగా వచ్చే వ్యాధి అని అర్థమైంది. ఏ అందమైతే వాడు లేదని విమర్శించారో.. వారెదుటే ఏదైనా సాధించి చూపించాలనిపించేది. న్యూయార్క్ ఇంటర్నేషనల్ బ్యూటీ స్కూల్లో గ్రాడ్యుయేషన్ చేసి ప్రొఫెషనల్ మేకప్ ఆర్టిస్ట్గా మోడలింగ్ రంగంలోనూ కెరియర్ ప్రారంభించడంతో పాటు మహిళలు, పిల్లల సంక్షేమం కోసం సేవలను





అందించడానికి దుబాయిలో బియాండ్ ద సర్ఫేస్ మూవ్మెంట్ ప్రారంభించబడింది. మహిళాసాధికారత, సమగ్రతను ప్రోత్సహించడానికి దీన్ని వేదికగా చేశా. బెదిరింపులు, వేధింపుల నుంచి బయటపడొచ్చంటూ పిల్లలకు అవగాహన కలిగించడానికి దుబాయ్. విద్యాశాఖ సహకారంతో పాఠశాలలన్నీ సందర్శిస్తున్నా. యూనిసెఫ్, ఫోర్బ్స్ కలిసి పనిచేస్తున్నానని చెబుతున్న లొజీనా కృషికి ద మోస్ట్ ఇన్స్పైరేషనల్ ఉమన్ వంటి అవార్డులు వచ్చాయి.

**అందాల పోటీ..** మోడల్ కావాలనుకుంటున్నానని చెప్పినప్పుడు లొజీనాను అంతా హేళన చేశారు. అదే ఈమెకు భవిష్యత్తులో ప్రపంచవేదికపై అందాల పోటీల్లో పాల్గొనాలనే లక్ష్యాన్నిచ్చింది మనసు చెప్పింది. వినండి. ఆత్మవిశ్వాసంతో అడుగేస్తే విజయం దక్కుతుందంటుంది. మోడలింగ్లో తొలిసారి వేదికపైకెక్కినప్పుడు అంతా అవమానించినా వెనకడుగు వేయలేదు. తానేంటో నిరూపించి అందరిలో స్ఫూర్తినింపింది. ఖిఅందమంటే శరీరానికి సంబంధించినది మాత్రమే కాదు, సేవందించే మనసు కూడా అందమైనదే. టాప్10లో నిలవడం గర్వంగా ఉంది అంటోంది. ✶

# కూరగాయల పొడులతో భారీ వ్యాపారం..



రెండెకరాల్లో వేసిన ఎండుమిర్చి పంటను చూసి ఆ రైతు సంబరపడిపోయాడు. తీరా పంట కోయించడానికి కూలీలకిచ్చే డబ్బు కూడా రాదని పొలంలోనే వదిలేశాడు. అప్పుడా తండ్రి పడిన ఆవేదనను దగ్గర నుంచి చూసి ఆలోచనల్లో పడింది ఒడపల్లి కీర్తిప్రియ. అప్పట్నుంచి సేద్యాన్ని బరువుగా కాకుండా ఆదాయ వనరుగా సాగు చేసే మార్గాలను అన్వేషించింది. చివరికి కూరగాయలు, ఆకుకూరల పొడులు, డ్రై వెజిటబుల్స్ తయారుచేసి దేశవిదేశాలకు విక్రయిస్తోంది. తన ప్రయాణాన్ని తెలుసుకుందాం..

